ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM , VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 302, పేజీలు : 12 వెల : 6.50

మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న 2లో

ఒడిశాలో ఘోర ప్రమాదం: 8 మంది దుర్మరణం 5లో

# 'సాగర్' వద్ద సిఆర్‌పి దళాల మొహరింపు



## జలవివాదంపై నేడు చర్చలు

## తెలంగాణ, ఎపి సిఎస్‌తో కేంద్ర కేబినెట్ సెక్రటరీ భేటీ

**హైదరాబాద్,డిసెంబర్ 1,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల విషయంలో యథాతస్థితి కొనసాగించాలని కేంద్ర హోంశాఖ కార్యదరి అజయ్‌కుమార్ భల్లా ఆదేశించారు. నాగార్జున సాగర్ జలాల విడుదలపై ఏపి, తెలంగాణ మధ్యనెలకొన్న వివాదం కేంద్ర హోంశాఖ స్పందించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వ కార్యదర్శులు, డిజిపిలతో శుక్రవారం కేంద్రహోంశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సాగర్ జలాల విడుదల విషయంలో నవంబర్ 29కి ముందు ఉన్న పరిస్థితి కొనసాగిస్తూ డ్యామ్ నిర్వహణన బాధ్యత కృష్ణానదియాజమాన్య బోర్డుకు, రక్షణబాధ్యతలు సిఆర్‌పిఎఫ్‌కు అప్పగించస్తున్నట్లు కేంద్ర హోంశాఖ కార్యదర్శి ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు అంగీకరించాయి. తెలంగాణ ముఖ్యకార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ నవంబర్ 29వ తేదీ రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 500 సాయుధ పోలీసులు ఎస్‌ఎస్‌పి డ్యామ్‌పైకి వచ్చి సిసి కెమెరాలు ధ్వంసం చేయడంతోపాటు 5,7నంబర్‌గేట్లు తెరిచి దాదాపు ఐదువేల క్యూసెక్కుల నీటిని విడుదలచేశారని ఆరోపించారు. తెలంగాణశాసన సభ ఎన్నికల నిర్వహణలో ఉండగా ఏపి ప్రభుత్వం చేసిన చర్య రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టించింది. ఏపి ప్రభుత్వం ఈ విధమైన అతక్రమణలకు పాల్పడటం ఇది రెండోసారి. ఏపి చర్యలతో హైదరాబాద్‌నగరంతోపాటు పరిసరప్రాంతాలకు చెందిన రెండు కోట్ల మంది ప్రజలతాగునీటి అసరాలపై తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆమె వివరించారు. 2014 నుంచి కొనసాగుతున్న మాదిరిగానే స్టేటస్‌కోని కొనసాగించాలని శాంతికుమారి కోరారు. సిఎస్‌తో శాంతికుమారితో పాటు డిజిపి అంజనీకుమార్, నీటిపారుదల కార్యదర్శి స్మితా సబర్వాల్,సాధారణ పరిపాలన అధికారి శేషాద్రి, హోంశాఖ కార్యదర్శి ముఖ్య జితేందర్,అదనపు డిజి ఎస్కే జైన్ ఐజి షానవాజ్‌కాశీం, ఈఎన్‌సి మురళీధర్ ఓఎస్‌డీ శ్రీధర్‌పాండే హాజరయ్యారు.

**నేడు ఉదయం హైబ్రీడ్ మోడ్‌లో ఏపి,తెలంగాణ సిఎస్‌లతో కేంద్ర కేబినెట్ సమావేశం:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కృష్ణానదీజలాల వివాదంపై కేంద్రం ప్రత్యేక దృష్టిసారించింది. శనివారం ఉదయం 11గంటలకు హైబ్రీడ్‌మోడ్‌లో ఏపి తెలంగాణ ముఖ్య కార్యదర్శులతో కేంద్ర కేబినెట్ సమావేశం అవుతున్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు రాష్ట్రాల సిఎస్‌లకు సమాచారం అందింది. శ్రీశైలం,నాగార్జునసాగర్ నీటివిడుదల విషయంలో ఈ సమావేశం ఉంటుంది. నాగార్జున సాగర్ వద్ద గురువారం తెల్లవారు జామున ఆంధ్రప్రదేశ్ పోలీసులతో నీటిపారుదల శాఖ అధికారులు దౌర్జన్యం సృష్టించారని తెలంగాణ సిఎస్ శాంతికుమారి ఫిర్యాదు చేయడంతో ఈ సమావేశం ఏర్పాటుచేస్తున్నారు.ఏపిమాత్రం తాము శాంతియుతంగా గేట్లు తీయాలని కోరామని కానీ వారు గేట్లు తెరవక పోవ దంతో మేము తెరుచుకోవాల్సి వచ్చిందని వివరణ ఇస్తున్నారు.

# విద్యలో వినూత్న సంస్కరణలు

## అన్ని స్థాయిల్లో ప్రయోగాత్మక మార్పులు

## కృత్రిమ మేధలో మరిన్ని అంశాలు

## సాంకేతిక విద్యలో కొత్త కోర్సులు

## విద్యాపరిస్థితిపై సమీక్షించిన సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు1 ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా వ్యవస్థలో నిర్మాణాత్మకంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.విద్యార్థుల సృజనాత్మక శక్తిని గుర్తింపులో తీసుకుని వచ్చే దిశలో మనం విద్యను అందిస్తున్నామన్నారు.మన విద్యార్థులు ఈ మార్పులను అవగతం చేసుకుని విజ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటున్నారన్నారు.మనం అను సరిస్తున్న బోధనా విధానాలు అత్యంత సరళంగా మారుతున్న వ్యవస్థీకృత పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తున్నాయన్నారు.స్రీఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యావిధానం, సంస్కరణలు తదితరంశాలపై సమీక్షలో ప్రస్తావించి పలు సూచనలు చేసారు.పభుత్వరంగంలో పూర్వ ప్రాథమిక విద్యా దశనుంచి ఉన్నత విద్యాస్థాయి వరకు అనువ్యా మార్పులు మనం తీసుకుని వస్తున్నామన్నారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ)లో మరిన్ని అంశాలను చేర్చుకు నేందుకు చర్యలు చేపట్టామన్నారు. అకడమిక్ కమ్యూనిటీలో ప్రసిద్ధసంస్థలను భాగస్వామ్యం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మన రాష్ట్ర విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉం దన్నారు.పాఠశాలలస్థాయి నుంచే ప్రపంచ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానంలోనే అనుహ్యంగా మార్పులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యా వ్యవస్థలో తీసుకుని రావాలన్నారు.ఇప్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాలన్నారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు తమ యూనివర్శిటీకే పరిమితం కాకుండా ఇతర వర్శిటీలతో తరచు అనుసంధానం కావాలన్నారు. సాంకేతిక విద్యలో వస్తున్న మార్పులు ఎప్ప టికప్పుడు గమనించాలన్నారు. కొత్త కోర్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్సుల విషయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ద్వారా వర్చువల్‌గా విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. విద్యాసంస్థల్లో మెరుగైన ప్రమాణాలను పాటించడంతోపాటు అద్భుతమైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని సీఎంజగన్ అధికారులకు ఆదేశించారు. కృతిమ మేధస్సు(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ)ని విస్తృత స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. కృతిమ మేధోవిధానంపై మనం తీసుకుంటున్న విధానాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు.మనం పరీక్షా విధానంలో తీసుకునే మార్పుల్లో కచ్చితంగా ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.జాతీయ విద్యావిధానంలో కావాల్సిన కోర్సుల, లెర్నింగ్ ఆప్షన్లపై చర్చిం చాలన్నారు. పిల్లలకు ఎక్కడా కూడా ఉపాధ్యాయులు సరిపో లేదనే భావన ఉండకూద న్నారు. ఇంటరాక్టివ్ ప్లాట్ ఫ్యానెల్స్(ఐఎఫ్‌పీ) ఏర్పాట్లుపైన సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావిం చారు.స్కూల్ పిల్లలకు టోఫెల్ సర్టిఫికెట్ పరీక్షలపై సీఎం జగన్ అధికారులకు కీలకా దేశాలు జారీ చేసారు.3 నుంచి 5 గ్రేడ్లు ప్రైమరీ విద్యార్థులకు టోఫెల్ పరీక్షలు,ఉత్తీర్ణులైన వారికి టోఫెల్ ప్రైమరీ సర్టిఫికేట్ ఇస్తామన్నారు,6 నుంచి 10 గ్రేడ్లు వారికి జూనియర్ టోఫెల్ పరీక్షలు ఉంటాయన్నారు.వీరికి జూనియర్ స్టాండర్ట్ టోఫెల్ పరీక్షలు ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం మూడుదశల్లో వీరికి టోఫెల్ పరీక్ష, ≫2



తిరుమలలో అభిమానులనుద్దేశించి చేయి ఊపుతున్న చంద్రబాబు

# త్వరలో కార్యాచరణ

## ప్రజలకు సేవచేసే శక్తిసామర్థ్యాలివ్వాలని తిరుమలేశుని కోరుకున్నా: బాబు

**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు జాతి ప్రపంచంలో నంబర్ ఒన్‌గా ఉండాలనేది నా ఆకాంక్ష అని, అదే సంకల్పంతో పనిచేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలుగుజాతిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్ళాలనే నా సంకల్పానికి శక్తిని ప్రసాదించమని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత నాగరికత భారతదేశం సొంతమని, అందులో తెలుగుజాతి ప్రత్యేకమన్నారు. తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలని స్వామి వారిని వేడుకున్నానని ≫2

# కరవు నుంచి కాపాడండి

## గవర్నర్ నజీర్‌కు విన్నవించిన కాంగ్రెస్ నేతలు



శుక్రవారం గవర్నర్ నజీర్‌కు వినతిపత్రి అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఏపి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితిపై ఏపిసిసి శుక్రవారం మెమొరాండం సమర్పించింది. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కరువు కాటకాలనుండి తలెత్తుతున్న అత్యంత దుర్భరమైన పరిస్థితులను చక్కదిద్దడంలో గవర్నర్ వెంటనే జోక్య చేసుకోవాలని కోరారు. 12 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం వుందని, ఇతర జిల్లాల్లో కరువు ప్రభావితం చేస్తుందన్నారు. అలాగే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున ఈ సంక్షోభం నెలకొన్నదన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రకటించిన ప్రాజెక్టులను ఇప్పటివరకు పూర్తి చేయలేదని, పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే రైతులు ఆత్మహత్యలు పరిస్థితి తీవ్రతను తెలుపుతోందన్నారు. ఈ సీజన్ లోనే ఇలా వుంటే వేసవి వస్తే మరింత నీటి కరువు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం 7 జిల్లాల్లోని 103 మండలాలు మాత్రమే కరవు బారిన పడినట్లు ప్రకటించిందన్నారు. కానీ దాదాపు 450 మండలాలు దెబ్బతిన్నాయని, పల్నాడు, మాచర్ల, వెల్దుర్తి మండలాల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి దాపురించిందన్నారు. శ్రీకాంత్ అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే తాను రు.50వేల ఆర్థిక సాయం చేశానన్నారు. నివారణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అలాగే రైతు రుణమాఫీ ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 6 డిమాండ్లతో కూడిన మెమొరాండాన్ని గవర్నర్‌కు అందించారు. 450 మండలాలను కరువు పీడిత మండలాలుగా గుర్తించాలని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు రు.25 లక్షల ఆర్థిక సాయం చేయాలని, కరవు వల్ల పంట నష్టపోయిన రైతుకు రూ.50 వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని, కూలీలు వలస వెళ్లకుండా 100 ≫2

# జనసేనకు పటిష్ఠమైన యువసేన

## జెఎస్పీ నేత పవన్ కల్యాణ్

## ఆరు లక్షలమంది యువ కార్యకర్తలున్నారు

## అవమానమైనా, దెబ్బపడినా మరువలేను: పవన్



**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు ఉన్న యువశక్తిని చేసి భారతీయ జనతా పార్టీ నేతలు ఆశ్చర్యపోయారని జెఎస్పీ వ్యవస్థాపకుడు,చలనచిత్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ కొణిదల వ్యాఖ్యానించారు. మన పార్టీ కార్యకర్తల చిత్తశుద్ధి వల్లే జనసేనకు ఢిల్లీలో గుర్తింపు వచ్చింది.ఆరు లక్షలమంది యువ కార్యకర్తలున్న పార్టీ మనదేనన్నారు.మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాయలయంలో జరిగిన పార్టీవిస్తృత స్థాయి సమావేశంలో పవన్ కల్యాణ్ అత్యంత ఉద్వేగంతో మాట్లాడుతూ తనను,తన భావజాలాన్ని నమ్మే యువత వెంట వస్తున్నారన్నారు.ఇంత మంది అభిమానుల బలం మనకు ఉందన్న గర్వం రాకూడదన్నారు. పొరుగు రాష్ట్రాల యువత కూడా మనకు మద్దతిస్తున్నారన్నారు.యువత ఆదరణ చూస్తే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8చోట్ల పోటీ చేసామన్నారు. ఖమ్మం, మధిర, కూకట్‌పల్లి, దుబ్బాక ఎక్కడికి వెళ్లినా యువత పెద్దఎత్తున తరలివచ్చారన్నారు.వైకాంగ్రెస్‌కు భావజాలం అంటూలేదు, ఎందుకోసం వారు పనిచేస్తున్నారో వారికే తెలి యదన్నానరు.అన్న ముఖ్యమంత్రి కావాలని, అందుకోసం పని చేస్తున్నామని చెబుతున్నామన్నారు.తాను ఏం చేసినా దేశ సమగ్రత గురించే ఆలోచిస్తానన్నారు. సమాజాన్ని ఎలా చూస్తున్నామనే దానిపై జనసేనలో స్పష్టమైన అవగాహన ఉందన్నారు.హైదరాబాద్‌లో యువత ఓటింగ్‌కు దూరంగా ఉండటం చాలా బాధ అన్పించిందన్నారు. తన సినిమాల ఆపేసినా, తాను బసచేసిన హోటల్‌కు వచ్చి బెదిరించి ఇబ్బంది పెట్టినా, మన పోరాటం మనమే చేసుకున్నామన్నారు.తమపై జరిగిన దాడులు, ఇతర అరాచకాల గురించి ఏనాడు జాతీయ స్థాయి నాయకుల వద్దకు వెళ్లి మీ సహాయం కావాలని చేయిచాచి ఆడగలేదన్నారు. ఎందుకంటే ఇది మన నేల, మన పోరాటం కుదిరితే మనం వారికి బలం అవ్వాలన్నారు.మనం బలం చూపించకపోతే గుర్తింపు ఇవ్వరు, పోరాటం చేసేయవాళ్ళనే వారు గుర్తిస్తారు,.స్వార్థం వదిలేయాలని నాయకులను కోరుతున్నా, చేసే పని,పోరాటమే మనకు గుర్తింపు ఇస్తుందన్నారు.వైకాంగ్రెస్ పార్టీ నేతలు వేసే కులాల ఉచ్చులో చిక్కుకోవద్దని పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ సూచించారు. ఏపీ సుస్థిరత,సమైక్యత,అభివృద్ధికోసమే తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్నామన్నారు. ≫2

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిన

# భూమి రిజిస్ట్రేషన్లు

## సర్వర్ ఇబ్బందులే కారణం!

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్లు నేడు నిలిచిపోయాయి,దాదాపు రాష్ట్రమంతటా భూలావాదేవిల నిమిత్తం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చిన వారు పెద్ద సంఖ్యలో ఇబ్బంది పడ్డారు.ఆధార్ కేవైసీ రిజిస్ట్రేషన్ సమయంలో సర్వర్ ఓపెన్ అవకపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయినట్లు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాల అధికారులు చెబు తున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద ఇదిగో ,అదిగో సర్వర్ ఓపెన్ అవుతుందంటూ భూ క్రయ, విక్రయదారులు గంటల తరబడి ఎదురు చేసారు.ఈ రోజు ఉదయం సర్వేర్లు ఓపెన్ అవుతున్న సమ యంలో సాంకేతికసమస్యంటూ ఒక్క సారిగా నిలిచిపోయాయి.ఆ తరువాత అదే సమస్య కొనసాగింది. ఎప్పుడో ఉదయమే రిజి స్ట్రేషన్ల కోసం రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చిన వారు చేసేది లేక ఊసు రోమంటూ తిరిగి వెళ్ళారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక సమస్య కారణంగా ఈ పరిస్థితి ఏర్ప డినట్లు సమాచారం. రాత్రికి సమస్య పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేసారు. ఏపీలో తరచు సర్వర్లు తెరుచుకోలేదనే కారణంతో రిజిస్ట్రేషన్లు తరచు నిలిచిపోతున్న పరిస్థితులు న్నాయి. అవి తెరుచుకునే సమయానికి సాయంత్రం దాటిపోవడంతో ఏపీలో రాత్రుళ్లు కుడా రిజిస్ట్రేషన్లు చేస్తున్న పరిస్థితులున్నాయి.

## ఐఆర్ఆర్ కేసు

# జనవరి 5కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఆర్ఆర్ కేసులో విపక్షనేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌సై ఏపీ హైకోర్టు శుక్రవారం విచారణ జరిపింది.అమరావతిలో ఐఐఆర్ రోడ్డు అనలైన్‌మెంటు వ్యవహారంలో అప్పటి పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వ్యక్తిగత ప్రయోజనాల కోసం,తమ బంధువులకు,మిత్రులకు మేలు చేసుకున్నారన్న సీఐడీ ఆరోపణ. చంద్రబాబు విజయవాడ సమీపంలో ఉండవల్లి కరకట్టపై నివాసముండే ఇళ్లను ఆయన ద్వారా లబ్ధిపొందిన లింగమనే రమేష్ ఇచ్చారన్నది సీఐడి ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే చంద్రబాబు విషయంలో తొందరపాటు పడవద్దని ఆదేశించింది. మరో వైపు విజయవాడ ఎసీబి కోర్టులో సీఐడీ చంద్ర బాబుపై వేసిన పిటివారెంట్‌లపై ≫2

# తాడిపత్రిలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయం


## సవాళ్లు, ప్రతిసవాళ్లతో జెసి, పెద్దారెడ్డి వర్గాలు

## జెసి ఇల్లును ముట్టడిస్తామన్న పెద్దారెడ్డి వర్గీయులు

## చేతనైతే మా ఇంటి ముట్టడికి రావాలని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రతి సవాల్



**అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే పెదారెడ్డి-మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వర్గాల మధ్య మళ్లీ సవాళ్లు, ప్రతి సవాళ్లు మొదలయ్యాయి. రెండు వర్గాల సవాళ్లు, ప్రతి సవాళ్లతో తాడిపత్రిలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వాతావరణం మళ్లీ చోటు చేసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో జగనన్న లేఔట్ల పథకం కింద గృహ నిర్మాణం పనులను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలించారు. జగనన్న లేఔట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. ఇదిలా ఉండగా టిడ్కో ఇళ్ల ముట్టడికి డిసెంబర్ 4న తరలి రండి అంటూ టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సోషియల్ మీడియాలో పోస్టర్ విడుదల చేసినట్లు తెలుస్తోంది. టీడీపీ వారు విడుదలచేసిన ఈ పోస్టర్‌పై వైసీపీ నాయకుడు కందిగోకుల మురళీ ప్రసాద్‌రెడ్డి స్పందిస్తూ తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంచి పనులు చేస్తుంటే జెసి ప్రభాకర్‌రెడ్డి అడ్డుకుంటున్నారని, ఇటీవల తాడిపత్రిలో సామాజిక సాధికర బస్సు యాత్ర విజయవంతం కావడంతో జెసి సోదరులకు నిద్ర పట్టడం లేదని ధ్వజమెత్తారు. డిసెంబర్ నెలాఖరులోపు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించేందుకు ఎమ్మెల్యే నిర్మాణం పనులను వేగవంతం చేస్తుంటే ఆయనకు మంచి పేరు వస్తుందని టిడ్కో ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారని కందిగోకుల మురళీ వివరించారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి టిడ్కో ఇళ్ల ముట్టడి చేపడితే, తాము జెసి ప్రభాకర్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సవాల్ చేశారు. దీనిపై మళ్లీ శుక్రవారం రాత్రి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ≫2



ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ శుక్రవారం దుబాయిలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

# మిచౌంగ్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో వానలు!

## అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాల సిఎస్‌లకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సూచన

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం తుఫానుగా మారొచ్చని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేసారు.ఈ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి.అల్పపీడనం అది శనివారానికి తీవ్రవాయుగుండంగా మారుతుందని తెలిపారు.ఈ విషయంలో ఒక స్పష్టత ఉందని వివరించారు.క్రమంగా తుఫానుగా మారుతుంది. రాగల నాలుగైదు రోజుల పాటు రాష్ట్రం సాధారణ వాన జల్లుల నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. మంగు(ముసురు)'వాతావరణ ఏర్పడే అవకాశం ఉంది.పశ్చిమ- వాయవ్య దిశగా కదులుతూ ఆదివారానికి ఈ వాయుగుండం తుఫాను మారే అవకాశాలు అధికంగా ఉన్నాయని చెబుతున్నారు.మిచౌంగ్ తుఫానుకు అధికారు పేరుని పెట్టారు.మిచౌంగ్ తుఫాను సోమవారం సాయంత్రానికి చెన్నయ్- మచిలీపట్నం మధ్య తీరం తాకే అవకాశం ఉండవచ్చున్నారు.తుఫాను ప్రభావంతో ఆదివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫానుప్రభావంతో సముద్రంలో అలల్లకల్లోల పరిస్థితులు.తీర ప్రాంతంలో ఈదురుగాలులు భారీ వేగంతో వీచేఅవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్ళోద్దని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. తుఫాను ప్రభావంతో కోస్తా ,ఉత్తర కోస్తా,రాయలసీమ ప్రాంతాల్లో పాటు రాష్ట్రంలోని అతర్గత్రాంతాల్లోను వానలు కురుస్తాయి.ఈ పరిణామాల నడుమ మన రాష్ట్రంతో పాటుగా తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలపై తుఫాన్ ప్రభావం అధికంగా ఉండే అవకాశాలు ఉంటుంటంతో ఆయా రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారు.వీడియో కాన్ఫరెన్స్‌లో కచ్చితంగా ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా ప్రత్యామ్నాయ,పునరావాస చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో సమావేశంలో మన రాష్ట్రం పక్షాన ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ కె. రాజేంద్రనాథ్‌రెడ్డి, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి, సీసీఎల్ఏ జి.సాయిప్రసాద్, అదనపు డీజీ ఎస్.బాగ్చి, ఎస్‌డీ డైరెక్టర్ రవి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5కు వాయిదా

≫విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనరి 5వ తేదీకి వాయిదా వేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-71

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్ 1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 71 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,015కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,365మంది కోలుకోగా 352 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# విద్యలో వినూత్న సంస్కరణలు

≫ ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరుగుతుందన్నారు.ప్రైమరీ స్థాయిలో లిజనింగ్, రీడింగ్ నైపుణ్యాల పరీక్ష జరిగిందన్నారు. జూనియర్ స్టాండర్డ్ స్థాయిలో లిజనింగ్,రీడింగ్, స్పీకింగ్ నైపుణ్యాల పరీక్ష ఉంటుందన్నారు.ఈ పరీక్షల కోసం విద్యార్థులను,టీచర్లను సన్నద్ధం చేసేలా ఇ- కంటెంట్ రూపొందించాలని సీఎం జగన్ ఆదేశించారు. విద్యార్థులకు ట్యాబులు పంపిణీ, వారు వినియోగిస్తున్న తీరుపై సీఎం జగన్ అధికారులు వివరించారు.ట్యాబులు ఎక్కడ మరమ్మత్తు వచ్చినా వెంటనే దానికి రిపేరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనికి సంబంధించి ఇప్పటికే ఎస్ఓపీ తయారు చేసామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ట్యాబులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చినా, వెంటనే ఫిర్యాదు చేయడానికి వీలుగా ఒక ఫిర్యాదు నంబరును స్కూళ్లో ఉంచాలన్నారు. ఏ సమస్య వచ్చినా, రెండు మూడు రోజుల్లో పరిష్కరించి తిరిగి విద్యార్దులకు అప్పగిస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి టెన్త్ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందిగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.ఎక్కడా ప్రశ్నపత్రాల లీకేజీలకు ఆస్కారం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.నో మెబైల్ జోన్స్‌గా పరీక్షా కేంద్రాలను మార్చామన్నారు. ఎవ్వరికి కుడా మొబైల్ అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ చర్యలు కారణంగా టెన్త్ పరీక్షలు సమస్యలు లేకుండా జరుగుతున్నా యన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లోను ఇలాంటి చర్యలే తీసుకున్నామన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొన సాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ పూర్తి స్థాయిలోచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.ఇప్పటికే 1000 ప్రభుత్వ పాఠశాలలు సీబీఎస్ఈఅఫిలియేట్ అయ్యాయన్నారు.మిగిలిన స్కూళ్లలో కూడా చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు,నేడు కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతాక్రమంలో పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.విద్యావ్యవస్థలో మనం తీసుకుని వస్తున్న మార్పులు మంచి ఫలితాలను తీసుకుని వస్తున్నాయని సీఎం జగన్ అన్నారు.పేద విద్యార్థులకు ఈ మార్పులు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు.ప్రతి విద్యార్థి ఇంగ్లీషు మాధ్యమంలో చదువుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం లేదనే దిశలో విమర్శలు అనుకూల మాధ్యమాలు కట్టుకథలు అల్లుతున్నాయ న్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఎంతో మార్పు వస్తుందన్నారగ్లోబల్‌గా ఎడ్యుకేషన్ మాప్‌లో ఏపీ ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చిం చాలన్నారు.వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగాలని,అందుకు విధానంలో మార్పులు కావాలన్నారు.ఉన్నత విద్యలో విజా ్ఞన సృష్టి,సృజనాత్మకత అధికంగా ఉండాలని సీఎం సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు(విద్యాశాఖ) ఆలూరి సాం బశివారెడ్డి, ఏపీఈడబ్ల్యుఐడీసీ చైర్మన్ నాగార్జున యాదవ్. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్య దర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమి షనర్ ఎస్.సురేష్‌కుమార్,ఆర్ి కశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ,పాఠశాల విద్యాశాఖ(మౌలి కసదుపాయాలు) కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హే మచంద్రారెడ్డి, ఎస్ఎస్ఏ ఎస్పీడీ బి.శ్రీనివాస రావు, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ మధుసూదనరెడ్డి, గవర్నమెంట్ ఎగ్జామ్స్ డైరెక్టర్ డి.దేవానందరెడ్డి, నాడు,నేడు టెక్నికల్ డైరెక్టర్ మనోహారరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరవు నుంచి కాపాడండి

≫ రోజుల కంటే ఎక్కు వగా ఉపాధి చర్యలు చేపట్టాలని, వేసవిలో రాబోయే నీటిఎద్దడిని కట్టడి చేసే చర్యలు వెం టనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి సిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథం, సిటి కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.



తిరుమల శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

# త్వరలో కార్యాచరణ

≫ అన్నారు. భారతదేశం ప్రపంచంలో అగ్ర స్థానంలో ఉండాలనేది నా ఆకాంక్ష అన్నారు. కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత పుట్టి,అంచెలంచెలుగా ఎదిగి ప్రజాసేవకు అంకితమయ్యానన్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ప్రజలకు సేవచేసే శక్తి,సామర్థ్యాలు ఇవ్వాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నానన్నారు. ధర్మాన్ని కాపాడాలని ప్రార్థించానన్నారు.

**మా ఇంటిదైవం వేంకటేశ్వరస్వామి:** వేంకటేశ్వరస్వామి మా ఇంటిదైవమని, ధర్మం ప్రకారం ఆయన చెంత పెరిగానని,ఏ పనైనా ఆయన్ను తలచుకునే ప్రారంభిస్తానన్నారు. 2003లో శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో అలిపిరిలో తనపై దాడి జరిగినపుడు 24క్లైమోర్‌మైన్స్ నుండి తనను రక్షించి ప్రాణ బిక్షపెట్టాడని గుర్తుచేశారు. మొన్ననాకు కష్టం వచ్చినపుడు కూడా వేంకటేశ్వరస్వామికి మొక్కుకున్నానని, మొదటగా ఆయన దర్శనం చేసుకున్న తరువాతే మిగతా కార్యక్రమాలు చేపట్టాలని అనుకున్నానన్నారు. నా కష్టసయంలో తెలుగురాష్ట్రాల ప్రజలతో బాటు ప్రపంచంలోని వివిధ దేశాలలోని తెలుగుప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మనంచేసే పనులకు దైవసంకల్పం, సహకారం ఉండాలని, అప్పుడే అవి విజయవం తం అవుతాయని బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

**సాంప్రదాయాలు పాటిస్తూ:** అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆయన సాంప్రదాయాలు పాటిస్తూ ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అదే తరహాలో శుక్రవారం ఉదయం సతీమణి నారాభువనేశ్వరి, మాజీమంత్రులు గంటా శ్రీనివాసరావు, ఎన్,అమరనాథరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, గాలి భానుప్రకాశ్, బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లాకు చెందిన రాష్ట్రపార్టీ నాయకులతో కలసి చంద్రబాబు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన చంద్రబాబు దంపతులు ఆనందనియంలోనికి చేరుకుని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనసేనకు పటిష్టమైన యువసేన

≫పొత్తు గురించి వ్యతిరేకంగా మాట్లాడే వారు వైకాంగ్రెస్ కోవర్టులేనన్నారు. తాను మొదటి నుంచి పదవులు కోరుకోలేదన్నారు.నిస్స హాయ స్థితిలో ఉన్న ప్రజలకు సేవ చేయాలనుకున్నా అన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కలిసి పనిచేసాయన్నారు.వైకాంగ్రెస్‌ను తట్టుకునేందుకు టీడీపీ జనసేన కలిసి పనిచేస్తున్నాయన్నారు. వీళ్ళు మన జనబలం చూసి జడుసుకుంటు న్నారన్నారు. అందుకే అక్రమమార్గాల్లో మన కార్యకర్తలను బెదిరించాలని చూస్తున్నారన్నారు. మెగాస్టార్, సూపర్‌స్టార్‌ను కుడా వీళ్ళు బెదిరిస్తారన్నారు,అవమానం జరిగినా, దెబ్బపడినా ఎప్పటికి మరిచిపోను అన్నారు.ఒక కులం మీద రాజకీయాలు నడపలేం అన్నారు.అది సాధ్యం కాదన్నారు.ఓడిపోయినప్పుడు మనకు అండగా ఎవ్వరుంటారో అన్నదే ముఖ్యం అన్నారు.పార్టీ నుంచి వెళ్ళిపోతామని అనేక మంది బెదిరించారు.ఇష్టం లేకుంటే వెళ్ళి పోవాలన్నారు.ఆ నాయకులకు చెప్పా,మాకు ప్రజలు ముఖ్యం నాయకులు కాదని స్పష్టం చేసానన్నారు.మనం టీడీపీతో కలిసి నడుస్తున్నామన్నారు.వెనుక నడవడం లేదన్నారు. షణ్ముక వ్యూహంతో చెప్పినవన్ని అమలు చేస్తామన్నారు. జగన్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడాలని ప్రయత్నించిన,దొంగ ఓట్లు చేర్పించినా ప్రజాబలం తలదించుకోక తప్పదన్నారు.పార్టీ నాయకులు నాగేంద్రబాబు కొణిదేల ,మనోహర్ నాదెండ్ల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాడిపత్రిలో మళ్లీ వేడెక్కుతున్న రాజకీయం

≫ వైసీపీ వారికి సవాల్ విసరడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ వారికి దమ్ముంటే మా ఇంటి ముట్టడికి రావాలంటూ కందిగోకుల మురళీ ప్రకటనపై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో కలిసి తన ఇంటిని ముట్టడిస్తామని వైఎస్ ఆర్‌సిపి నాయకులు చెబుతున్నారని తన ఇంటి వద్దకు వస్తే లబ్దిదారులకు ఇవ్వాల్సిన మొత్తాలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన వారికి ఎర్రగుంటపల్లి స్థలాలు ఇస్తామని అధికారులు చెబుతున్నారని, ఇక్కడ బబ్బులు కట్టిన వారికి అక్కడ ఎలా ఇస్తారో చెప్పా లని ఆయన సవాల్ విసిరారు. టిడ్కో ఇళ్ల లబ్దిదారుల సొమ్మును ప్రభుత్వం వాడుకుందని నోటీసులు ఇవ్వకుండా 670 లబ్దిదారుల ప్లాట్లను రద్దు చేశారని జెసి ప్రభాకర్‌రెడ్డి వివరించారు.

# మిజోరంలో ఓట్ల లెక్కింపు 4న

**ఐజ్వాల్,డిసెంబరు 1:** ఈశాన్యరాష్ట్రం మిజోరమ్‌లో ఓట్లలెక్కింపు తేదీని ఎన్నికల సంఘం మార్చింది. మొత్తం ఐదు అసెంబ్లీలకు జరిగిన పోలింగ్ తర్వాత ఓట్లలెక్కింపు మూడో తేదీ జరుగుతుందని ముందుగానే ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం మిజోరమ్ రాష్ట్రంలో మాత్రం నాలుగో తేదీనే ఓట్లలెక్కింపు జరుగుతుందని ప్రకటించింది.

మిజోరమ్ ఎన్‌జిఒ కోఆర్డినేషన్ కమిటీ నిరసనన ప్రదర్శనలు అధికంగా ఉన్నం దున శాంతిభద్రతలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని, అందువల్లనే ఓట్లలెక్కింపును ఒకరోజు వాయిదా వేయకతప్పలేదని వెల్లడించింది. ఓట్లలెక్కింపు ఆదివారం రోజు వచ్చిందని, ఆరోజు క్రైస్తవులకు పర్వదినం అని ఓట్ల లెక్కింపును మార్చాలని ఎన్‌జిఒసిసిడిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి వివిధ గ్రూపుల నుంచి అనేక విజ్ఞప్తులు, ఫిర్యాదులు వచ్చాయని, తేదీని మార్చాలని ఒక్కటే డిమాండ్‌గా వచ్చి నందున నాలుగోతేదీ ఎన్నికల ఓట్లలెక్కింపు నిర్వ హించేందుకు నిర్ణయించామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

# తెలంగాణలో రీపోలింగ్ లేదు

## 49 కేంద్రాల్లో కౌంటింగ్

## ఈసారి 13వేల కేసులు నమోదు

## తొలుత పోస్టల్ బ్యాలట్‌ల లెక్కింపు

## మీడియాతో సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్1:** తెలంగాణలో 2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ దాదాపు 3శాతం తగ్గిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు అందిన వివరాల ప్రకారం 71.34శాతం పోలింగ్ నమోదైందని చెప్పారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, థర్డ్ జెండర్ వాళ్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారని వివరించారు. శుక్రవారం ఆయన బిఆర్‌కెఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయిందని, పరిశీలకుల సమక్షంలో పోలైన ఓట్ల వివరాల పరిశీలన కొనసాగుతోంది, ఇది పూర్తవగానే పోలింగ్ శాతం పూర్తి స్పష్టత వస్తుందని తెలిపారు.79 నియోజకవర్గాలలో 75శాతానికి పైగా పోలింగ్ జరిగిందని, డిసెంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని, మొత్తం 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. రాష్ట్రంలో రీపోలింగ్‌కు అవకాశం లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇప్పటి వరకు అందిన వివరాల మేరకు రాష్ట్రంలో అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.03 శాతం, అత్యల్పంగా 46.56శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,005 మంది వృద్దులు, 9,459 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 1,80,000 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని, థర్డ్ జెండర్ కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేశారు. 27,094 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 7591 కేంద్రాల వెలుపల సీసీ టీవీ సదుపాయం కల్పించామన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని, 40 కంపెనీల బలగాలతో భద్రత కల్పిస్తున్నామని,స్ట్రాంగ్ రూంల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. లెక్కింపు కేంద్రాల్లో 1766 లెక్కింపు టేబుళ్లు, 131 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఉంటాయని తెలిపారు. ఆరు నియోజకవర్గాలలో 500కి పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ 28 టేబుళ్లు ఉంటాయని తెలిపారు. కౌంటింగ్ రోజు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుందని, 8-30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు మొదలవుతుందని స్పష్టం చేశారు. మొదటి ఆధిక్యం 10.30 ప్రాంతంలో తెలిసే అవకాశం ఉందని తెలిపారు. చిన్న నియోజకవర్గాల్లో ఉదయం 10.30కు తొలిరౌండ్ ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రతి టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంటు ఉంటారు. ప్రలోభాలు, ఉల్లంఘనలకు సంబంధించి గతం కంటే ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయి. 2018లో 2,400 కేసులు ఉంటే, ఇప్పుడు 13,000 కేసులు నమోదయ్యాయి. కొందరు మంత్రులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారని ఆయన వివరించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 368859
2nd Prize Rs.7000/- 36710
3rd Prize Rs.3500/-
03464 06165 07228 08357 09045
35076 52733 57565 63038 96123
4th Prize Rs.200/-
1057 1253 3583 3688 4189 5393 5941
6193 6273 8694
5th Prize Rs.100/-
1063 3752 4637 5253 5460 5512 5716
7017 8134 9218
6th Prize Rs.50/-
0032 1455 2515 3990 6013 7714 9250
0162 1517 2654 4162 6022 7771 9254
0166 1599 2727 4380 6156 7927 9276
0187 1683 2809 4593 6280 7965 9359
0222 1712 2856 4738 6345 8015 9372
0469 1754 3015 5125 6599 8239 9457
0528 1783 3028 5394 6667 8334 9546
0850 1804 3061 5560 6934 8504 9847
1005 1814 3108 5606 6946 8508 9896
1033 1986 3329 5693 7066 8522 9998
1047 2221 3373 5737 7122 8549
1145 2255 3406 5818 7263 8700
1335 2308 3534 5823 7321 8759
1416 2432 3953 5850 7591 8942
1454 2460 3956 5976 7606 9184

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 415193
2nd Prize Rs.7000/- 21430
3rd Prize Rs.3500/-
00193 05072 16977 19376 40478
55279 63295 84676 94526 98230
4th Prize Rs.200/-
0789 1169 2654 3048 4624 5038 5712
6744 7635 9998
5th Prize Rs.100/-
0958 2927 4058 4255 4286 4496 5978
6762 6934 8409
6th Prize Rs.50/-
0259 1987 3072 4459 5865 7592 8805
0282 2002 3368 4633 5925 7639 8814
0549 2108 3379 4649 6046 7658 8869
0592 2165 3457 4756 6081 7662 8894
0722 2252 3462 4826 6119 7665 9083
0795 2277 3510 4847 6270 8000 9242
0834 2293 3788 5223 6838 8169 9384
0961 2297 3930 5291 6873 8194 9583
0972 2406 3966 5384 6932 8338 9654
1009 2526 4046 5388 6945 8349 9842
1062 2567 4158 5393 6978 8364
1382 2793 4167 5467 7053 8498
1450 2797 4196 5689 7140 8570
1568 2851 4328 5702 7158 8778
1837 3014 4429 5818 7206 8804

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 682964
2nd Prize Rs.7000/- 91051
3rd Prize Rs.3500/-
00625 19029 46925 47877 53064
60501 65951 73854 84229 93284
4th Prize Rs.200/-
0929 1254 2163 3039 3714 4488 6736
7111 7233 9443
5th Prize Rs.100/-
0035 2818 5012 6778 7248 7418 8246
8386 8460 9517
6th Prize Rs.50/-
0168 2255 3423 4155 5676 7047 8335
0386 2329 3555 4408 5722 7070 8438
0947 2339 3641 4728 5780 7451 8511
0957 2489 3666 4763 5820 7464 8769
0971 2538 3667 4809 5953 7733 8890
1354 2597 3676 4892 6008 7781 9008
1379 2713 3814 5033 6017 7783 9138
1596 2962 3828 5103 6278 7835 9338
1709 2976 3831 5195 6545 7858 9626
1745 3098 3845 5334 6611 7875 9793
1774 3112 3862 5347 6617 7925
1929 3116 3867 5405 6650 8123
2039 3210 3934 5497 6675 8133
2207 3313 4085 5547 6847 8145
2237 3330 4107 5589 7007 8225

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 574351
2nd Prize Rs.7000/- 53560
3rd Prize Rs.3500/-
24588 34829 56489 56499 66522
66940 69555 70709 83623 96550
4th Prize Rs.200/-
0160 2366 2443 2909 5804 6683 6841
7740 7932 8905
5th Prize Rs.100/-
0093 1039 2811 3891 4494 5822 6845
6962 8995 9559
6th Prize Rs.50/-
0106 0801 2521 4273 6559 7738 9363
0185 0808 2941 4704 6574 7775 9415
0203 1283 3059 5063 6603 8160 9494
0260 1290 3248 5173 6718 8166 9560
0293 1397 3301 5184 6792 8185 9742
0346 1458 3354 5211 6799 8379 9776
0363 1459 3418 5240 6910 8413 9786
0418 1670 3427 5242 7093 8516 9891
0428 1735 3440 5372 7199 8662 9991
0449 1918 3541 5522 7244 8684 9998
0616 1927 3565 5606 7273 8688
0661 2051 3854 5619 7431 8779
0685 2138 3914 5826 7524 8933
0698 2452 4034 6170 7544 9270
0774 2512 4036 6283 7547 9349

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 316435
2nd Prize Rs.7000/- 70027
3rd Prize Rs.3500/-
19601 24230 31871 32835 34514
44601 51857 53242 58802 92662
4th Prize Rs.200/-
0332 0950 2060 2972 3443 5901 6171
6324 7369 8935
5th Prize Rs.100/-
0396 1701 1950 2155 2345 3587 5484
6097 8237 9722
6th Prize Rs.50/-
0057 1576 2725 4035 5601 7301 9375
0310 1581 2814 4093 5623 7426 9488
0347 1705 2938 4137 5777 7545 9571
0359 1830 2974 4152 5903 7731 9580
0478 1892 3060 4247 6414 8124 9674
0579 2041 3142 4355 6501 8598 9678
0685 2192 3237 4389 6579 8648 9681
0697 2208 3293 4475 6600 8679 9887
0734 2212 3322 4476 6897 8725 9902
0869 2237 3400 4651 6957 8858 9938
0908 2273 3577 4819 6985 8991
1077 2413 3620 4932 7182 9046
1244 2487 3657 5275 7202 9053
1286 2643 3663 5324 7234 9282
1306 2701 4024 5419 7281 9302

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 952673
2nd Prize Rs.7000/- 87111
3rd Prize Rs.3500/-
18942 27063 40019 41995 43947
46390 55025 61232 62232 95804
4th Prize Rs.200/-
0323 1369 1505 1647 1851 4530 5255
6245 8349 9657
5th Prize Rs.100/-
0187 1445 1565 2076 5339 6858 7262
7452 8982 9767
6th Prize Rs.50/-
0225 1550 3007 4392 5606 7335 9052
0245 1592 3119 4413 5838 7421 9069
0314 1604 3285 4444 5861 7591 9139
0340 1681 3291 4646 5952 7754 9215
0444 1886 3318 4704 6345 7903 9328
0463 1917 3372 4778 6381 7920 9535
0481 1958 3378 4919 6505 8054 9777
0639 2070 3579 4983 6541 8067 9780
0783 2267 3609 5050 6549 8178 9840
1165 2315 3759 5226 6680 8193 9904
1310 2591 3774 5264 6975 8405
1374 2628 3806 5300 7097 8445
1386 2847 3948 5375 7099 8575
1404 2856 4329 5393 7160 8888
1531 2903 4356 5527 7254 9012

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 771882
2nd Prize Rs.7000/- 18625
3rd Prize Rs.3500/-
06534 20033 33385 72209 72987
83543 90746 94275 94524 99893
4th Prize Rs.200/-
0245 3565 4183 4350 6828 7003 9074
9146 9589 9805
5th Prize Rs.100/-
0373 0902 1144 1264 1611 1847 3025
8291 8304 9104
6th Prize Rs.50/-
0047 1511 2484 4473 5679 7747 8883
0077 1630 2556 4554 5700 7754 8922
0276 1638 2734 4680 5730 8186 8948
0363 1650 2735 4792 5882 8242 9056
0452 1869 2764 4807 6026 8362 9068
0485 1879 2986 4821 6443 8364 9115
0643 1905 2993 4887 6549 8537 9183
0656 1943 3261 4976 6584 8562 9255
0757 1951 3331 5142 6773 8586 9710
0851 2281 3507 5152 6928 8609 9945
0876 2297 3561 5187 7116 8631
1166 2374 3648 5306 7239 8745
1174 2404 4252 5382 7477 8765
1440 2406 4351 5606 7546 8784
1485 2468 4375 5622 7580 8835

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 863475
2nd Prize Rs.7000/- 62410
3rd Prize Rs.3500/-
13583 28456 41859 53072 53801
58463 63207 84939 92873 99640
4th Prize Rs.200/-
0022 0201 0480 1326 2295 3408 5357
7425 7460 8114
5th Prize Rs.100/-
3397 4216 4416 4879 6842 7349 7484
8099 8403 8758
6th Prize Rs.50/-
0020 2004 3090 4103 5428 7663 9206
0241 2017 3108 4143 5537 7856 9222
0255 2072 3140 4461 5581 7865 9253
0497 2137 3144 4580 5805 7967 9384
0531 2180 3405 4680 6121 8075 9423
0548 2322 3424 4747 6181 8266 9511
0672 2400 3447 4762 6295 8282 9571
0732 2589 3467 4769 6472 8395 9579
0889 2918 3476 4831 6523 8520 9677
0971 2949 3477 4860 6526 8590 9739
1136 2950 3485 5040 6614 8657
1672 2951 3497 5086 6782 8803
1687 2991 3523 5090 7358 9019
1754 3003 3920 5381 7404 9033
1811 3009 4089 5385 7473 9175

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 724210
2nd Prize Rs.7000/- 38871
3rd Prize Rs.3500/-
23483 25598 34677 44034 63227
74004 74969 75439 92273 95259
4th Prize Rs.200/-
1015 1959 2192 2386 2516 4179 6014
8222 8766 9056
5th Prize Rs.100/-
1551 2950 4050 4415 4749 6032 6440
6632 7500 7669
6th Prize Rs.50/-
0002 2180 3400 4704 5956 7348 8892
0101 2223 3422 4719 5990 7404 8899
0563 2257 3429 4759 6009 7432 8919
0688 2309 3562 4767 6042 7468 8961
0738 2670 3575 4774 6070 7480 9009
1033 2770 3622 4920 6218 7769 9143
1079 2777 3695 5048 6290 8027 9257
1334 3027 3846 5249 6303 8071 9743
1370 3064 3918 5273 6382 8228 9845
1378 3083 4120 5310 6657 8329 9859
1647 3174 4187 5316 6882 8389
1730 3184 4207 5367 6977 8432
1764 3225 4213 5497 6994 8454
1859 3263 4540 5581 7034 8465
1918 3304 4661 5872 7224 8672

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 132727
2nd Prize Rs.7000/- 53780
3rd Prize Rs.3500/-
01569 12365 16860 49074 63128
75354 84589 84932 85696 88852
4th Prize Rs.200/-
0543 0976 0985 1757 1940 2515 7116
7920 8904 9171
5th Prize Rs.100/-
0195 1066 1346 1875 2144 2187 2251
2585 3426 5269
6th Prize Rs.50/-
0063 1367 2773 4950 5842 6782 8700
0333 1439 3097 4970 5974 7117 8777
0397 1494 3148 5169 6025 7287 8813
0570 1552 3197 5196 6089 7606 8834
0600 1905 3269 5207 6263 7610 8907
0883 2216 3559 5236 6310 7628 9033
1005 2247 3631 5345 6396 7632 9104
1089 2287 3655 5381 6490 7646 9557
1099 2380 3779 5411 6532 7699 9635
1188 2517 3782 5416 6598 7749 9878
1254 2608 3787 5610 6629 7801
1279 2656 4163 5614 6683 7951
1290 2658 4279 5789 6694 7953
1295 2676 4466 5815 6721 8042
1356 2741 4654 5820 6748 8560

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 929746
2nd Prize Rs.7000/- 86243
3rd Prize Rs.3500/-
18701 29420 31330 42430 53505
64303 75204 75613 86925 97262
4th Prize Rs.200/-
0768 2087 2395 3588 3698 4916 6021
6823 7273 8714
5th Prize Rs.100/-
0881 0886 2056 5804 6140 6211 6795
6854 7945 8357
6th Prize Rs.50/-
0188 2202 3609 5316 6614 7899 8864
0249 2307 3644 5511 6627 7953 8871
0369 2428 3706 5572 6654 8010 8905
0453 2548 3793 5616 6679 8062 8919
0493 2635 3969 5628 7008 8089 9002
0778 2725 4369 5636 7263 8166 9238
0829 2821 4487 5700 7270 8201 9250
0970 2887 4505 5857 7321 8354 9340
0975 2976 4540 5905 7391 8401 9811
1018 3016 4592 6132 7394 8404 9816
1434 3052 4623 6330 7499 8459
1505 3257 4673 6391 7522 8506
1848 3284 4855 6419 7738 8570
1927 3389 5073 6463 7763 8736
1933 3433 5177 6543 7855 8859

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 241848
2nd Prize Rs.7000/- 63745
3rd Prize Rs.3500/-
17480 28501 39549 41217 52456
63544 74264 85792 96359 96894
4th Prize Rs.200/-
0210 0501 1714 2634 3843 4346 4696
5884 6949 7115
5th Prize Rs.100/-
1188 1702 3812 4030 5784 6635 8119
8127 8794 9347
6th Prize Rs.50/-
0032 1861 2957 4040 5319 6614 8458
0051 1950 2967 4053 5349 6697 8520
0096 1960 2979 4267 5361 6836 8541
0540 1982 2983 4271 5427 6901 8587
0587 2062 3006 4287 5434 6952 8686
0783 2227 3070 4359 5644 7127 9058
0916 2235 3384 4550 5698 7133 9310
0917 2263 3553 4564 5922 7139 9430
0939 2367 3639 4723 5982 7378 9670
1043 2416 3724 4871 5999 7626 9675
1503 2504 3729 5049 6003 7659
1517 2574 3737 5109 6135 7684
1649 2578 3844 5153 6256 7842
1689 2892 3924 5244 6362 7885
1774 2928 3991 5309 6466 7988

## వారం - వర్జ్యం

తేది : 02-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
పంచమి సా.5.14,
పుష్యమి సా.6.54, వర్జ్యం లేదు,
దు.ఉ.6.21-7.05
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఉన్నతాధికారులతో సంబంధాలను బలపరచుకుంటారు. ఆర్థికంగా అదనపు భారం ఉండవచ్చు.

**వృషభం:** కుటుంబ పురోభివృద్ధికి విశేషంగా కృషి చేస్తారు. ఋణాలు సద్వినియోగం అవుతాయి.

**మిథునం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు మీకు అనుకూలంగానే ఉంటాయి. వాహన యోగం.

**కర్కాటకం:** జీవితభాగస్వామికి విలువైన బహుమతులు కానుకగా ఇస్తారు. ఋణాలు చేస్తారు.

**సింహం:** పొదుపు పై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య:** విద్యా విషయాలకు సంబంధించిన కృషి ఫలిస్తుంది. సంతాన పురోగతి బాగుంటుంది.

**తుల:** మీపై వైరివర్గం చేసే ప్రచారాలు మీ మీద ఏమాత్రం ప్రభావం చూపవు. ధనలాభం.

**వృశ్చికం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అదనంగా బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. దూరప్రాంత వ్యవహారాలు అనుకూలం.

**మకరం:** వ్యాపారంలో రొటేషన్ బాగుంటుంది. ప్రతి రోజూ హనుమాన్ చాలీసా పఠించండి.

**కుంభం:** నామినేటెడ్ పదవులు లభించే సూచనలు ఉన్నాయి. శాశ్వత విరోధం కొందరితో తప్పదు.

**మీనం:** ఆత్మీయ వర్గం, మీరు ఆశ పెట్టుకున్న వాళ్ళు మీ ఊహలను తలక్రిందులు చేస్తారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

02-12Pg3exHMNWJQEC:Layout 1 1/1/02 6:50 AM Page 1



# భావోద్వేగాలు రెచ్చగొడితే భవిష్యత్ పరిణామాలకు జగన్‌దే బాధ్యత



**సాగునీటి నిర్వహణలో వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా విఫలం**

**చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇరిగేషన్ మంత్రి యత్నం**

**సాగునీటి కేటాయింపులు, ఖర్చు, పూర్తయిన ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**మీడియా సమావేశంలో మాజీమంత్రి దేవినేని**

**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** సాగునీటి నిర్వహణలో పూర్తిగా విఫలమైన జగన్‌రెడ్డి తన అసమర్థత, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవటానికి కొత్తనాటకాలు మొదలుపెట్టి, చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు.. శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా జలాలతో ఏ జిల్లాలో ఎంత ఆయకట్టు సాగులోకి వస్తుందో కూడ తెలియని, కెఆర్ఎంబి కార్యాలయాన్ని సముద్రం పక్కన విశాఖలో పెడతానన్న తెలివితక్కువ సిఎం పాలనలో తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం రాష్ట్ర రైతాంగానికి ఏకోశానా లేదని దేవినేని అన్నారు.. ఒక నేరస్తుడు సిఎం అయితే పోలీసు యంత్రాంగం ముద్దాయిగా మారుతుందనటానికి నాగార్జునసాగర్ వివాదమే నిదర్శనమని అన్నారు.చేసిన తప్పుని కప్పిపుచ్చుకుంటూ స్వామి మాలలో ఉన్నామనే ఇంగితం మరిచి మంత్రి రాంబాబు అబద్ధాలు చెబుతూ, మీసాలు తిప్పుతున్నారన్నారు.. చంద్రబాబు తన హయాంలో కెఆర్ఎంబితో ఎలాంటి వివాదాలు లేకుండా రాష్ట్రానికి రావాల్సి న నీటిని సాధించారనే వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. టిడిపి హయాంలో ఏ సంవత్సరం ఏ ప్రాజెక్టు నుంచి ఎంతెంత నీరు ఇచ్చామనే వివరాలను తాము ఆధారాలతో ప్రజల ముందు ఉంచుతామన్నారు. జగన్‌రెడ్డికి, మంత్రి అంబటికి దమ్ము ధైర్యం ఉంటే సాగునీటి కేటాయింపులు, ఇరిగేషన్ రంగానికి నాలుగున్నరేళ్లలోచేసిన బడ్జెట్ కేటాయింపులు, పెట్టిన ఖర్చు, పూర్తయిన ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి సమాచారంతో శ్వేతపత్రం విడుదల చేయగలరా? అని ప్రశ్నించారు.. కృష్ణాజలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటానికి బ్రిజేష్‌కుమార్ ట్రిబునల్ ముందు వాదనలు విన్పించలేని ఈ చేతగాని సిఎం ఎక్కడుంటే ఏంటి? అని అన్నారు. భావోద్వేగాలు రెచ్చగొట్టిపబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తే. జరగబోయే పరిణామాలకు జగన్‌రెడ్డి బాధ్యులవుతారని అన్నారు. స్వప్రయోజనాల కోసం ఏకంగా రాష్ట్ర రైతాంగానే బలిపెట్టారు: జగన్‌రెడ్డి తెలివితక్కువతనం అసమర్థత ఇప్పటిఏ ఎపి రైతులకు పూర్తిగా అర్థమైందన్నారు. ఇలాంటి వ్యక్తిని ఉన్నపళంగా ఒక్కసారిగా , పక్క రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో రాష్ట్ర రైతులు నీటి అవసరాలు గుర్తుకురావటం విచిత్రంగా ఉందన్నారు. పక్క రాష్ట్ర సిఎం 2019 ఎన్నికల సమయంలో తనకు అందించిన సహాయ సహకారానికి ప్రతిఫలంగా ఏకంగా రాష్ట్ర జీవనాడి అయిన పోలవరాన్నే గోదాట్లో ముంచేసిన ఘనుడు జగన్ స్వయంగా పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రే ... జగన్‌రెడ్డి జగన్నాటకాన్ని తెలంగాణ అసెంబ్లీలో బయటపెడితే ఈ సిఎం, మంత్రి అంబటి పట్టనట్టు కూర్చున్నారన్నారు.. 54 నెలలుగా చోద్యంచూసి, రాష్ట్రానికి రావాల్సి న కృష్ణాజలాలను పొరుగువారికి ధారాదత్తం చేసి స్వప్రయోజనాల కోసం ఏకంగా రాష్ట్ర రైతాంగాన్ని బలిపెట్టారని దేవినేని ధ్వజమెత్తారు.. సిఎం జగన్ అసమర్థత వల్లే కేంద్రం ఇరు రాష్ట్రాలకు గతంలో కేటాయించిన కృష్ణాజలాల కేటాయింపుపై పున: సమీక్షకు ఆదేశించిందన్నారు. తమ నాయకుడు చంద్రబాబు ఐదేళ్లలో సాగునీటి రంగానికి రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టారని, 23 ప్రాజెక్టులను పూర్తిచేసి 32 లక్షల ఎకరాలు స్థిరీకరించి, 7లక్షల ఎకరాలకు టిడిపి ప్రభుత్వంలోనీళ్లందించామని అన్నారు. నాలుగున్నరేళ్లలోజగన్‌రెడ్డి ఏం చేశారోచెప్పాలన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడికి రెండు బస్సులు విరాళం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతి దేవస్థానమ్ అవసరాలకు ,కొండపై భక్తులను ఒకచోటనుండి మరోచోటుకు తరలించేందుకు వీలుగా అవసరమైన మరో రెండు బస్సులు దాత విరాళంగా అందించారు. తమిళనాడు చెన్నైకి చెందిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపకులపతి ఆచార్య నారాయణరావు కలసి 80లక్షల రూపాయలు విలువైన రెండు బస్సుల తాళాలను టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డికి అందజేశారు. ఆలయం ముందు శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, రవాణా జిఎం శేషారెడ్డి, డిఐ జానకిరామిరెడ్డి పాల్గోన్నారు.

# 17నుండి తిరుమల ఆలయంలో తిరుప్పావై

## - 23నుండి వైకుంఠద్వార దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

## -12 నుండి అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర ధనుర్మాసంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజామున మేల్కొలిపే సుప్రభాతం స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు పఠిస్తారు. డిసెంబర్ 17వతేదీ నుండి 2024 జనవరి 14వతేదీ వరకు ఉదయం సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నెలరోజులు తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు. 23వతేదీ నుండి మొదలయ్యే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. జనవరి 1వతేదీ వరకు పదిరోజులు పాటు ఆలయంలోపల వైకుంఠ ద్వారాలు తెరచి టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను అనుమతిస్తామన్నారు. ఇప్పటికే ఈ దర్శనాలకు సంబంధించి 2.25లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శనాలటిక్కెట్లు, రోజుకు 2వేల టిక్కెట్లు శ్రీవాణి కోటాను విడుదల చేయడంతో భక్తులు అందుకున్నారన్నారు. ఈనెల 12వతేదీ నుండి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం పరిపాటి. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమానికి ముందు టిటిడి జెఇఒ సదాభార్గవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర అధికారులతో కలసి భక్తుల నుద్దేశించి ఇఒ మాట్లాడారు. 23వతేదీ నుండి జనవరి 1వతేదీ వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు క్యూలైన్లలో చలికి ఇబ్బందులు పడుతూ ,ఎక్కువ సమయం వేచివుండటాన్ని నివారించేందుకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామన్నారు. 22వతేదీ నుండి ఈ టోకెన్లు తిరుపతి,తిరుమలలో 94కౌంటర్ల ద్వారా 4.23లక్షల టోకెన్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వనున్నామన్నారు. దర్శన టిక్కెట్లు లేని భక్తులు తిరుమల రావచ్చని, దర్శనానికి అనుమతించలేమని తెలిపారు. డిసెంబర్ 22వతేదీ నుండి 24వరకు, తిరిగి డిసెంబర్ 31వతేదీ నుండి జనవరి 1వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలను రద్దుచేశామన్నారు. 25వతేదీ నుండి 30వరకు ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. అలాగే ఈనెల 23వతేదీ నుండి 1వరకు సహస్రదీపాలంకార సేవను ఏకాంతంగా నిర్వహిస్తా మన్నారు.

23వతేదీ వైకుంఠ ఏకాదశిన మలయప్పస్వామి స్వర్ణరథంపై విహరిస్తారు. 24వతేదీ ద్వాదశిన చక్రస్నానం ఉంటుంది. నవంబర్‌నెలలో 19.73లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన మొక్కుబడుల ద్వారా 108.46కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. 97.47లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి.

# ఎపిలో ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పెంపు

**విజయవాడ,డిసెంబర్1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు శుభవార్త తెలిపింది.గత నెలలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు గడువును పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులు ద్వారా ఈ నెల 5వ తేది వరకు విద్యార్థులు ఎటువంటి పెనాల్టీ లేకుండా ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించింది.ఏపీలో ప్రస్తుం ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 2024 మార్చిలో జరుగబోయే వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు వాస్తవానికి నవంబరు30వ తేది గడువు ముగిసింది.అయితే విద్యార్థుల సౌకర్యార్ధం ఫీజు గడువు తేదిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.పెంచిన గడువు తేది లోపు కుడా ఫీజు చెల్లించని విద్యార్థులకు రూ.1000 జరిమానాతో చెల్లింపుకు అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# విశాఖపట్నం శ్రీవారి ఆలయంలో భక్తులకు ఆర్జితసేవల అవకాశమివ్వండి

## - వరంగల్‌లో రంగనాథస్వామి ఆలయం జీర్ణోద్ధారణకు సహకారం అందించండి

## డయల్ యువర్ ఇఒకు భక్తులు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తున్నారని, భక్తులు పాల్గోనే అవకాశం కల్పించాలని విశాఖ నుండి అప్పన్న కోరారు. అన్నప్రసాదాలు కూడా అందించాలని, తిరుమల ఆలయంలో ప్రసాదంతోబాటు అక్షింతలు కూడా ఇవ్వండని సూచించారు. ఈ ప్రశ్నకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా విశాఖపట్నంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే అన్ని ఆర్జితసేవల్లో భక్తులు పాల్గోనే అవకాశం త్వరలో కల్పిస్తామన్నారు. తిరుమల ఆలయంలో కల్యాణోత్సవంలో పాల్గోనే భక్తులకు అక్షింతలు అందిస్తున్నామన్నారు. దర్శనానంతరం భక్తులకు అక్షింతలు అందించే విషయమై ఆగమ సలహామండలితో చర్చిస్తామన్నారు. హైదరాబాద్ నుండి విజయలక్ష్మి మాట్లాడుతూ వరంగల్‌లో పురాతన రంగనాథస్వామి ఆలయం జీర్ణోద్ధరణకు సహకారం అందించాలని కోరారు. దీనిపై ఇఒ స్పందిస్తూ శ్రీవాణి ట్రస్ట్ నుండి సహాయసహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్టేట్ అధికారి మల్లికార్జున, డిప్యూటీ ఇఒలు శెల్వం, భాస్కర్, రాజేంద్ర, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమ తో కలసి భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానలిచ్చారు. హైదరాబాద్‌నుండి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశికి తిరుమల,తిరుపతిలో గదులు విడుదల చేయలేదని, లడ్డూలో కలకండ ఎక్కువగా ఉందని అన్నారు. దీనిపై ఇఒ స్పందిస్తూ 23,24తేదీల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ లేదని, తిరుమలలో వసతికోసం సిఆర్ఒ వద్ద పేర్లు రిజిష్టర్ చేసుకుని గదులు పొందవచ్చన్నారు. పోటు కార్మికులతో మాట్లాడి లడ్డూ నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చెన్నై నుండి ధనుంజయ్ మాట్లాడుతూ 25సంవత్సరాల ముందే దూర దృష్టితో ఆలయ నాలుగుమాఢవీధులను విస్తరించి అద్భుతంగా రూపొందించారని, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టుకు ప్రత్యేక అధికారిని నియమించండని కోరారు. దీనిపై స్పందించిన ఇఒ 2004-06 మధ్యకాలంలో తిరుమల మాఢవీధుల్లో ఉన్న దాదాపు600 ప్రైవేటు ఆస్తులను తీసుకుని నాలుగుమాఢవీధులను విస్తరించి గ్యాలరీలు ఏర్పాటు చేశామన్నారు.ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టుకు కాంట్రాక్టు పద్ధతిలో అధికారి ఉన్నాడు. రాజమండ్రినుండి కుమార్ మాట్లాడుతూ తిరుమలలో లగేజీ కౌంటర్ల వద్ద డబ్బులు అడుగుతున్నారని, ఇవ్వలేదని బ్యాగ్‌లు విసిరేస్తున్నారన్నారు. నా బ్యాగులోని కొన్ని దుస్తులు కనిపించలేదన్నారు. ఇఒ స్పందిస్తూ ఇలాంటి సంఘటలపై భక్తులు ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వివరాలు తీసుకుని సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటారన్నారు. హైదరాబాద్‌నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయం మహద్వారం వద్ద కాళ్ళు శుభ్రం చేసుకునేందుకు కొన్నిసార్లు నీళ్ళు రావడం లేదని, కల్యాణకట్టలో అపరిశుభ్రంగా, దుర్గంధ భరితంగా ఉంటుందన్నారు. ఇఒ ధర్మారెడ్డి సమా ధానంగా ఆలయ మహద్వారం వద్ద నిరంత రాయంగా నీళ్ళు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కల్యాణ కట్టలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు.

# తొలి రోజే 85శాతానికి పైగా వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ

## - సుమారు 65.33 లక్షల మందికి రూ.1800.96కోట్లు వరకు పెన్షనులు పంపిణీ

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ శుక్రవారం తెల్లవారు జాముకే పంపిణీ ఆరంభమైంది.ఉదయం 8గంటల కల్లా సుమారు 30శాతం పెన్షన్లు పంపిణీ చేసారు.19.53లక్షల మందికి 537.40కోట్లు అందజేసారు.సాయంత్రం నాలుగు గంటల ప్రాంతానికి సుమారు 50లక్షల మందికి రూ.1100కోట్లు అందజేసారు, సాయంత్రానికి 85శాతానికిపైగానే గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది పెన్షనులను పంపిణీ చేసింది.ప్రభుత్వం రాష్ట్రంలో అవ్వతాతలు, వితుంతు, దివ్యాంగులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీను పంపిణీ చేస్తుంది.65.33లక్షలకు పైగా పెన్షనరులకు ఈ నెల 1800.96 కోట్లు నిధులు విడుదల చేసింది.. గ్రామ,వార్డు సచివాలయాల వారిగా ఆ ప్రాంతంలోని లబ్దిదారురుల సంఖ్య ఆధారంగా పెన్షన్ డబ్బును ప్రభుత్వం ఆయా సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. ఎటువంటి సాంకేతిక కారణాలతో ఏ ఒక్క లబ్దిదారునికికి పెన్షన్ అందలేదనే మాట రాకూడదన్న సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి నేటి తెల్లవారు జాము నుంచే గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రంగంలోకి దిగారు. సాధ్యమైనంత వరకు నేడే 90శాతానికిపైగా పెన్షనులు అందించాలని ,మొదటి వారంలో అయిదురోజుల లోపు మొత్తం లబ్దిదారులు అందరికి పెన్షన్ అందజేసేందుకు వీలుగా వారు పంపిణీని ఆరంభించారు.

### రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే :చంద్రబాబు ట్వీట్

అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవారి అనుగ్రహం.. ప్రజల ఆశీర్వాదం..రాబోయే రోజుల్లో రాష్ట్రానికి అంతా మంచే జరుగుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం ఆయన ట్వీట్ చేశారు. తిరుమల శ్రీవారి దర్శనం, విజయవాడలో ప్రజల స్వాగతం ఫోటోలను కూడ చంద్రబాబు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

## - ఉప్పెనలా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ యువకులు

## - ఉద్యోగార్థులకు ఆశాకిరణంగా మారిన ఆడారి



**విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త** పశ్చిమ నియోజకవర్గం లో మహోన్నత కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త ఏపి ఎంఎస్ఎం ఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ శ్రీకారం చుట్టారు. పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సంక్షేమం అభివృద్ధి విద్య ఆరోగ్యంకు తన సొంత నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం తరపున సాంకేతిక కారణంగా పెన్షన్లు అందని వేల మందికి తన సొంత నిధులతో ప్రతినెల ఒకటో తారీఖున ఫెన్షన్ ఇస్తూ తమ కుటుంబానికి పెద్ద కొడుకుగా నిలుస్తూ నిరంతరం ఒక యోధుడిలా పనిచేస్తూన్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ అందులో భాగంగానే గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఆయన దృష్టికి వచ్చిన నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ని నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌ఫేర్ కు విశేష స్పందన లభించింది వివిధ రంగాలకు చెందిన 85కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాకు పశ్చిమ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు ఉప్పెనలా తరలివచ్చారు జాబ్ మేళాకు హాజరవుగా సుమారు 7వేల హాజరవ్వగా 1256మందికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు దీనికి ముందుగా డిసెంబర్ 1 అండ్ 2 తేదీల్లో రెండు రోజులపాటు ఎంవివిపి జూనియర్ కళాశాల (ఆండాలమ్మ కాలేజీ) ఆల్వార్ పాలిటెక్నిక్ జింక్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను శుక్రవారం ఉదయం 10.30గంటలకు వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆడారి ఆనంద్‌కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఎంతమంది కి ఉద్యోగులు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఇచ్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆడారి ఆనంద్‌కుమార్ ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయడం ఆనందాయకమన్నారు.తీసుకుంటుందని స్పష్టం చేశారు కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ కనెక్టివ్ కారిడార్ ప్రపోజల్ తీసుకురాగా 75శాతం స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తామని చెబితేనే కనెక్టివ్ కారిడార్ వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్య మంత్రి చెప్పిండన్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోర్టు త్వరలో అందుబాటులో కి రావడంతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలియజేశారు. విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ తరపున ఇలాంటి జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను ఆడారి ఆనంద్‌కుమార్ లెటర్లను ఆడారి ఆనంద్‌కుమార్ కలిసి ఆయన అందజేశారు. ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా రావడం వలన మనకు నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్లేస్మెంట్లు పొందని నిరుద్యోగులు ఎవరు నిరుత్సాహ పడకూడదు అటువంటి వారికి మరొక ప్రయత్నం చేసి ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత ఖర్చులతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటు కు కృషి చేస్తారని చెప్పారు. సీడాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27స్కిల్ కాలేజీల్లో 67 కోర్సులు నిర్వహించడం జరుగుతుంది దీనిలో ఈ ఏడాది 1162 మంది శిక్షణ పొందితే 1110 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఇంకా ఈకోర్సులో 1676మంది శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన లో దేశంలో తొలి ఐదు రాష్ట్రాల్లో ఏపీ 3వస్థానంలో ఉండగా ప్లేస్మెంట్లో రెండో స్థానం సాధించడం చాలా హర్షనీయం దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ24868 మందిశిక్షణ పొందితే 90221 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఇక ఏపిఎస్ఎస్‌డిసి ద్వారా ఏడాది 230జాబ్ మేళాలు నిర్వహిస్తే 17,692 మంది హాజరైతే 90శాతం మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. 82రంగాల్లో 25950మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వీటిలో 2529మందికి శిక్షణ ఇవ్వగా 255 మంది ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిల్ డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సాదించి రాష్ట్రంలోని 26జిల్లాల్లో ఆయా పార్లమెంట్ నియోజకవర్గం కేంద్రాలతో పాటు నియోజకవర్గాల వారీగా స్కిల్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇండస్ట్రీయల్‌కి అనుకూలంగా ప్రభుత్వ పరంగా ఆకాకుండా ప్రైవేట్ రంగాల్లో స్థిరపడేందుకు అన్నీ రకాల శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వివరించారు. 50కంపె నీలతో ఈజాబ్ మేళాను నిర్వహించాలని భావించా మని భావించనప్పటికీ వివిధ పరిశ్రమలు కూడా ఈజాబ్ వేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనపరచిగా సుమారు 90కంపెనీలతో ఈజాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు ఆన్లైన్లో ద్వారా సుమారు 7వేల మంది రిజిస్ట్రార్ అయ్యారని ఆయన సభ వేదికగా తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ సమస్యలను ఆరికట్టడానికి ఒక సంవత్సరం కాలంలోనే 230జాబ్ మేళాలు పెట్టడం జరి గిందని అన్నారు. కొనసాగే ఈ జాబ్ ఫేర్ కు సంబంధించి మరిన్ని వివరాలు

## రూ.5కోట్లతో విద్యుత్ గాలిమర విరాళం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పవనవిద్యుత్ ఉత్పత్తితయారు చేసేందుకు వీలుగా జిఎన్‌సి ప్రాంతంలో గాలిమర ఏర్పాటుకు ముంబైకి చెందిన దాత 5కోట్ల రూపాయలు విలువైన పరికరాలు విరాళంగా అందించారు. ముంబైకి చెందిన విష్‌విండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ 800కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే గాలిమరను శుక్రవారం ఉదయం అందజేశారు. దీన్ని అమర్చేందుకు, పనిసామర్థ్యం మొదలుపెట్టే ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించారు. ఈ విద్యుత్ గాలిమర సంవత్సరానికి 18లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల ప్రతి ఏడాది టిటిడికి కోటి రూపాయలు ఆదా అవుతుంది.

ఇప్పటికే టిటిడి అవసరాలకు 15సంవత్సరాల క్రితమే ఈ కంపెనీ 1.03మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు గాలిమరలను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ బాధ్యతను ఈ కంపెనీయే చూసుకుంటోంది. టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వరరావుతోకలసి ఆ సంస్థ ప్రతినిధులు పాల్గోన్నారు.

## తిరుమలలో చంద్రబాబును చూసి భావోద్వేగానికి గురైన మహిళ - ఓదార్చిన బాబు

**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం తిరుమల పర్యటనలో ఆలయం ముందుకు వచ్చిన ఆయనను చూసి ఓ మహిళ బావోద్వేగానికి గురయ్యారు. శ్రీవారి దర్శనానంతరం సతీమణి నారాభువనేశ్వరితో కలసి ఆలయం ముందుకు వచ్చిన బాబును భక్తులు చూసి గోవింద నామంతో పలకరించారు. ఆలయం ముందు పరిసరాల్లో గుమికూడిన భక్తులు, అభిమానులు చంద్రబాబుకు అభివాదం చేశారు. ఇదే సమయంలో నడచుకుంటూతన వాహనం వద్దకు వెళ్ళేటపుడు ఓ మహిళ (50)చంద్రబాబును చూసేందుకు చేయి చూపి దగ్గరకు వచ్చారు.



కన్నీటిపర్యంతమైన ఆమెను హత్తుకున్న బాబు ఆమెను ఓదార్చి మాట్లాడారు. దేవుడున్నాడని, అంతా మంచి జరుగుతుందని అన్నారు.

2-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:30 AM Page 1



# డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారం

**- టీమ్ వర్క్‌తో పనిచేసిన నాటక పరిషత్తులకు యేటా రూ.5లక్షల నగదు బహుమతి**

**- వైఎస్సార్ ప్రతిమ జ్ఞాపిక - నామినేషన్లకు ఆహ్వానం**

**- నాటకరంగంలో విశేష కృషి చేసిన నటులకు,కళాకారులకు ఎన్టీఆర్ రంగస్థల పురస్కారం**



తుమ్మా విజయకుమార్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం నాటకసమాజాలను ప్రోత్సహించేందుకు ఒక అవార్డును అందజేయనున్నది. ు డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారం" పేరుతో మా పురస్కారం కింద రూ.అయిదు లక్షలు నగదును అందిస్తారు. ఏపీ రాష్ట్ర చలనచిత్ర,టీవీ,.నాటకరంగ అభివృద్ధి సంస్థ, కార్యనిర్వాహక సంచాలకులు,సమాచార పౌం "సంబంధాల శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఈ విషయాన్ని శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నాటకరంగంపూ ఆసక్తిగల కళాప్రియులకు వేదిక కల్పించి,ఆ రంగం వృద్ధికి గణనీయమైన కృషి చేసిన సమాజాలు,పరిషత్తులకు రూ.అయిదు లక్షల నగదు,వైఎస్సార్ ప్రతిమను జ్ఞాపికగా అందజేస్తారు.ఇప్పటికే ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది.మొట్ట మొదటి సారిగా ఈ రంగంలో సమిష్టి కృషి(టీమ్‌వర్క్)తో పనిచేసిన సమాజాలకు, పరిషత్తులకు ఈ అవార్డుతో గుర్తింపు లభించనుందన్నారు.ఆదరణ తగ్గుతున్న ఈ రంగానికి ప్రభుత్వం నుంచి కొత్తగా లభిస్తున్న ఇటువంటి ప్రోత్సాహం వల్ల మళ్ళీ దీనికి పూర్వవైభవం లభించాలనే కళాభిలాషుల ఆకాంక్ష నేరవేరనుందన్నారు. ఇటువంటి ప్రోత్సహం వల్ల,మళ్ళీ దీనికి పూర వ్వైభవం లభించాలనే కళాభిలాషుల ఆకాంక్ష నేరవేరనుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చొరవ వల్ల నాటకరంగంలోకి కొత్తగా యువతరం ప్రవేశించే అవకాశం ఎంతైనా ఉందన్నారు.నంది నాటకోత్సవాలు సందర్భంగా అదే వేదికపై వ్యక్తిగత స్థాయిలో నాటకరంగంలో విశేష కృషి చేసిన నటులకు,కళాకారులకు ఏన్టీఆర్ రంగస్థల పురస్కారం" పేరుతో అవార్డును ప్రధానం చేస్తున్నట్లు ఏపీ రాష్ట్ర చలనచిత్ర,టీవీ,.నాటకరంగ అభివృద్ధి సంస్థ,కార్యనిర్వాహక సంచాలకులు తుమ్మా విజయకుమార్‌రెడ్డి వివరించారు. ఎన్టీఆర్ - డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు అర్హులైన వ్యక్తులు,

సమాజాలు, పరిషత్తులు ఆన్‌లైన్ ద్వారా డిసెంబరు 10వ తేదిలోపుగా పంపాలన్నారు., తగిన ధృవ పత్రాలు జతచేసిన దరఖాస్తులు డిసెంబర్18వ తేదిలోగా మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీస్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర,టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ,ఆర్టీసీ కాంప్లెక్స్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్,4వ పోర్లు,విజయవాడ -520013 చిరునామాకు చేరేవిధంగా పంపాలి,ఈ పురస్కారాల ప్రధానం, డిసెంబరు చివరి వారంలో జరిగే నంది నాటకోత్సవాలు-2022వేదికపై జరుగుతుంది.

# సమష్టిగా పనిచేసి విజయవంతం చేయండి

## భవానీ మాల దీక్ష విరమణల సమీక్షలో కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 1, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో జనవరి 3 నుండి జరగబోయే భవానీ దీక్షా విరమణలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భవానీ మాలల దీక్షా విరమణల కార్యక్రమంపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సుమారుగా రోజుకు 50 వేల నుండి లక్ష మంది భక్తులు వచ్చే అవకాశమున్నందున ఆ మేరకు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. భక్తులందరికి ప్రశాంత వాతావరణంలో దుర్గమ్మ దర్శనం, మాలా విరమణలు పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. నవంబర్ 23 నుండి 27 వరకు అమ్మవారి మండల దీక్షలు స్వీకరించారని, డిసెంబర్ 13 నుండి 17 వరకు ఈ అర్ధమండల దీక్షలు స్వీకరిస్తారని, జనవరి 3 నుండి 7 వరకు అయిదురోజులు జరిగే దీక్షా విరమణలలో రోజుకు 50 వేల మంది భక్తులు వస్తారని, చివరి రెండు రోజుల్లో లక్ష నుండి 1.50లక్షల మంది వచ్చే అవకాశముందన్నారు.

**- డిసెంబర్ 26న కలశజ్యోతులకు ఏర్పాట్లు:** డిసెంబర్ 26వ తేదీన సాయంత్రం 6.30 గంటలకు జరగబోయే కలశజ్యోతి ఉత్సవాలకు 10 వేల మంది కలశాలు తీసుకుని శ్రీ అమ్మవారి ఆలయానికి వచ్చే అవకాశముందని ఈ మేరకు వాటర్‌ప్రూఫ్ షామియానాలు, కోయిర్ మ్యాట్లు, తాత్కాలిక విద్యుత్అలంకరణ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం తగిన రీతిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంద్వారా భక్తులకు నిరంతర సూచనలివ్వాలన్నారు. ఆలయ ప్రాంగణంలోనే కాక నగరానికి వచ్చే అన్ని రహదారుల వెంబడి వైద్యశిబిరాలు, విశ్రాంతి ప్రాంగణాలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీ మేరకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఘాట్ల వద్ద స్నానానికి ఏర్పాట్లు, గిరిప్రదక్షిణ, అమ్మవారి దర్శనం, హోమగుండం ఏర్పాట్లు, ఇరుముడుల విరమణ, లడ్డూప్రసాదం పంపిణీ, అన్న ప్రసాద పంపిణీ భక్తులందరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో 255 సిసిటివిలు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ 800 వరకు షవర్లు స్నానానికి ఏర్పాటు చేస్తామని, మూడు హోమగుండాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా పి సంపత్ కుమార్, సబ్‌కలెక్టర్ అధితి సింగ్, ఆలయ ఈఈలు, ఎఇఒలు, దేవదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, నగర పాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్‌బి, మత్స్యశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమీక్షలో ఆదేశాలిస్తున్న కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు

**- సహస్ర లింగార్చన లో విశేష పూజలు:** దుర్గమ్మ ఆలయంలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చనను శుక్రవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

# ఎపిని ఆటల ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే సిఎం జగన్ లక్ష్యం:మంత్రి ఆర్కే రోజా



ఆడుదాం,ఆంధ్రా వీడియోను ఆవిష్కరిస్తు రోజా

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆడుదాం,ఆంధ్రా జాతీయ స్థాయిలో ఒక గొప్ప ప్రయోగాత్మక క్రీడా టోర్నమెంట్ అని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,యువజన క్రీడాశాఖల మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ క్రీడామైదానంలో "ఆడుదాం,ఆంధ్రా" పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడలపోటీ వీడియో,బ్రోచర్‌లను రోజా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో శారీరక దారుఢ్యం సరిగ్గా ఉండటం లేదన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో యువతలో ఫిజికల్ ఫిట్‌నెస్ పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆడుదాం.ఆంధ్రా కార్యక్రమం జరుగుతుందన్నారు.రికార్డు స్థాయిలో ఎక్కడిక్కడ క్రీడా విజేతలకు నగదు బహుమతులుంటాయన్నారు. మొత్తం టోర్నమెంట్‌లో రూ. 12కోట్లను ఆయా దశలో ప్రైజ్ మనిగా ఇస్తున్నామన్నారు. ఈ టోర్నమెంటు కోసం రూ.100కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు 72 గంటల్లో 5 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.ఇంత మంచి అవకాశం మళ్ళీ వస్తుందో లేదే,ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోటి మంది వరకు రిజిస్ట్రేషన్ చేసుకుంటారని భావిస్తున్నామన్నారు.ఏపీని ఆటల ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు.ఆడపిల్లలు కుడా ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు.వారు క్రికెట్,కబడ్డీ, షటిల్‌ల్లో మంచి ప్రతిభ కనపర్చాలన్నారు.ఋ ఆడుదాం ఆంధ్ర" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్,వాలీబాల్, బ్యాడ్మింటన్,కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తుందన్న విషయం గుర్తించాలన్నారు. .గ్రామ,మండల,నియోజకవర్గం.జిల్లా,రాష్ట్రస్థాయిల్లో ఇవి ఉంటాయి,యోగా,టెన్నికాయిట్,మారథాన్ వంటి వాటిని కుడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మా ్యచ్‌లు,175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312,చివరిగా రాష్ట్ర స్థాయిలో 250,మొత్తంగా అన్ని స్థాయిల్లో 2.99లక్షల మా ్యచ్‌లు నిర్వహించనుంది.ఈ రోజు సోమవారం నుంచి ఆటలకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభమవుతుంది.ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది.15 ఏళ్ళకుపైబడిన వారు సచివాలయాలతో పాటు,నిర్దేశిత వెబ ,1902 నంబరు ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. భవిష్యత్తులో ఆయా క్రీడల అకాడమీలతో పాటు, రాష్ట్రం తరపు నుంచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడా టీములు అందుబాటులోకి తీసుకుని రావాలని సీఎం జగన్ ఆలోచిస్తున్నారన్నారు.



## చీమకుర్తి ఎమ్మార్వో ఆఫీస్‌పై ఎసిబి దాడులు

**చీమకుర్తి, ప్రభాతవార్త** చంద్రపాడు గ్రామానికి చెందిన కోటు శ్రీనివాసరావు అతని తల్లి కోటు వరలక్ష్మి మూడెకరాల పొలానికి సంబంధించి పాస్‌బుక్‌లు కోసం ఎమ్మార్వో తహాశీల్దార్ ఆఫీస్ నందు ఉన్నటువంటి వీఆర్వోలని సంప్రదించగా పళ్ళామల్లి వీఆర్వో వీరనారాయణ రూ.35వేలు డిమాండ్ చేశారు. దీంతో కోటు శ్రీనివాసరావు ఏసీబీని ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదుతో శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయంలో వారి దగ్గర నుండి రూ.20వేలు లంచం తీసుకుంటూ ఉండగా సౌజన్య, వీర నారాయణ వీఆర్వోలను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# చంద్రబాబుకు కృష్ణాజిల్లాలో ఘనస్వాగతం

**- గన్నవరం - విజయవాడ జాతీయ రహదారి ఇరువైపులా బారులు తీరిన ప్రజలు**

**- తరలివచ్చిన పార్టీశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు**



**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు శుక్రవారం మధ్యాహ్నం కృష్ణాజిల్లాలో పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. తిరుమల స్వామివారిని దర్శించుకుని అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటలకు గన్నవరం చేరకున్న చంద్రబాబుకు పార్టీశ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికి శాలువాలను సత్కరించారు.. అనంతరం గన్నవరం-విజయవాడ జాతీయ రహదారిపై దారిపొడవునా రోడ్లపైకి వచ్చిన ప్రజలు చంద్రబాబుకు జేజేలుపలికారు. వేలాదిగా తరలివచ్చిన అభిమానులతో జాతీయరహదారి కిక్కిరిసిపోయింది.. గన్నవరంలో ల్యాండ్ అయ్యి 5 గంటలలైనా ఆయన కాన్వాయ్ విజయవాడకు చేరుకోవటానికి చాలా గంటల వ్యవధి పట్టింది.. చంద్రబాబునుచూసేందుకు సాధారణ ప్రజలు, మహిళలు దారిలోని వ్యాపారులు, వాహనదారులు, స్థానికు ఒకదశలోఎగబడ్డారు.. ఇళ్లనుంచి , కాలనీల నుంచి వచ్చి చంద్రబాబుకు ప్రజలు అభివాదం చేశారు.

# 8న సిఎం జగన్ భీమవరం పర్యటన

**భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు**

**ఎమ్మెల్సీరఘురాం, కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణ**



**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ** ఎన్నికలు దగ్గర పడడంతో నియోజక వర్గాల పర్యటనను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముమ్మరం చేసారు. పశ్చిమ జిల్లా కేంద్రం భీమవరంలో ముఖ్యమంత్రి డిశెంబర్ 8వ తేదిన పర్యటిస్తారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసారు. ఈ సభ నుండే ముఖ్యమంత్రి విద్యాదీవెన నిధులను బటన్ నొక్కి ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి సభకు అవసరమయ్యే ఏర్పాట్లు, భద్రత, హెలిపాడ్ నిర్మాణం బహిరంగ సభ ఏర్పాట్లు బారీకేడ్ల నిర్మాణం తదితర విషయాలను అధికారులు వారం రోజులుగా సమీక్షిస్తున్నారు. లూథరన్ హైస్కూల్ ప్రాంగణంలో హెలికాప్టర్ దిగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా వేదికను బైపాస్ రోడ్డులోని గ్రంధి వెంకటేశ్వరరావు జూనియర్ కాలేజ్ వెనుక గల గ్రౌండ్‌లో ఏర్పాటు చేయటానికి తలపెట్టారు. హెలిపాడ్ వరకు, సభాస్థలి వరకు రోడ్ల నిర్మాణం, గోతులు పూడ్చడం తదితర అంశాలుపై సమీక్ష చేసారు. ఇప్పటికే ఈమేరకు ట్రయిల్‌రన్ కూడా ప్రాక్టికల్‌గా చేసారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి మార్గమధ్యలో చెట్లు నరకడం, దుకాణాలు ముందుగానే మూసివేయించడం వంటి చర్యలకు పాల్పడవద్దని సభా కార్యక్రమాల కో-ఆర్డినేటర్ ఎమ్మెల్సీ. తలశిల రఘురాం సూచించారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ యు. రవిప్రకాష్ ఉన్నారు.

# మా హక్కులు కాపాడుకుంటే విమర్శలా?

**- రాష్ట్రంలో ప్రతిపక్షాల తీరు శోచనీయం**

**- నాగార్జున సాగర్ వివాదంపై ఎమ్మెల్యే అనంత**



**అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై తమ హక్కులు కాపాడుకుంటే రాష్ట్రంలో ప్రతిపక్షాలు, ఓ వర్గం మీడియా స్పందిస్తున్న తీరు శోచనీయమని అనంతపురం ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం అనంతపురంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ జరగని రీతిలో అభివృద్ధి, సంక్షేమ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. టిడిపి పాలనలో సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీల దయా దాక్షిణ్యాల మీద ఆదారపడే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాలెంటీర్, సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చి అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను గడప వద్దకే అందిస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత ంలోనే ఉన్న బడ్జెట్ నేడు కూడా ఉందని, నేడు ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నేరుగా నగదు చేరుతుంటే నాడు టీడీపీ పాలనలో బడ్జెట్ ఎక్కడకు వెళ్లిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగుతుంటే ఓ ర్వలేని ప్రతి పక్షాలు కుట్రలకు తెరలేపుతున్నారన్నారు. అందులో భాగంగా రాష్ట్ర విభజన చట్టాల మేరకు కృష్ణ జలాలను ఏపికి 66 శాతం, తెలంగాణకు 34 శాతం నీటి వాటా కేటాయించారన్నారు. ఏపి పరిధిలో 13 గేట్లు ఉన్నాయని, వాటి ద్వారా రాష్ట్రానికి అందాల్సిన నీరు కూడా తెలంగాణ నేతల స్వార్థం వల్ల అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితి వల్ల రాయలసీమలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నీటిని వాడుకునేందుకై నాగార్జున సాగర్ ప్రాజెక్టులో మన రాష్ట్ర పరిధిలో 13 గేట్లను స్వాధీనం చేసుకుని నీటి విడుదల చేపడితే దానిని సమర్థించాల్సిన ప్రతిపక్షాలు విమర్శలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ఓటుకు నోటు కేసులో చిక్కుకుని రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి తెలంగాణ నుంచి తోక ముడిచి పారిపోయి వచ్చారని విమర్శించారు. నీటి సమస్య విషయంలో కేంద్రం కూడా స్పందించక పోవడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని వాడుకున్నారన్నారు. ఈ విషయంలో టిడిపి, బిజెపి జనసేన, సిపిఐ పార్టీలు ప్రభుత్వానికి మద్దతు గా నిలవాల్సింది పోయి ప్రభుత్వాన్ని తప్పుబట్టేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాద న్నారు. నాగార్జున సాగర్‌ప్రాజెక్టుపై తమ హక్కులను ప్రజా స్వామ్య పద్ధతిలోనే కాపాడు కుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనతోపాటు రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని రానున్న రోజుల్లో మరో మారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కొనసాగాలే అండగా నిలవాలని సూచించారు.

## దస్తావేజుల లేఖర్ల సంఘాధ్యక్షునిగా మాడపాటి కిషోర్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట దస్తావేజుల లేఖర్ల (డాక్యుమెంట్స్ రైటర్స్) సంఘాధ్యక్షునిగా మాడపాటి కిషోర్ శుక్రవారం ఎన్నికయ్యారు. సీనియర్ లేఖరి చిల్లకంటి తాతయ్య అధ్యక్షతన గౌరవాధ్యక్షులు చామర్తి శ్రీనివాసరావు సమక్షంలోఎ జరిగిన సర్వసభ్య సమావేశంలో కిషోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంఘ కార్యదర్శిగా మరువాడ ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా గజ్జి రమేష్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## పాంచరాత్ర ఆగమం ద్వారా భగవంతుని లీలావిశేషాలు - ఆగమ విద్వత్ సదస్సులో శఠగోప రామానుజ జీయర్‌స్వామి

**తిరుమలతిరుచానూరు,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** పాంచరాత్ర ఆగమంద్వారా భగవంతుని లీలావిశేషాలను అవగతం చేసుకోవచ్చని, ఆలయ కైంకర్యాలకు ఇది మార్గదర్శనంగా నిలుస్తోందని మేల్కొటెకు చెందిన శఠగోప రామానుజ జీయర్‌స్వామి ఉద్ఘాటించారు. టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ సంయుక్త ఆధ్వర్యంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానమండపంలో శుక్రవారం అఃల భారత భగవత్‌శాస్త్ర పాంచరాత్ర ఆగమ విద్వత్ సదస్సు ప్రారంభమైంది. తొలిరోజు ముఖ్యఅతిథిగా హాజరైన శఠగోప రామానుజ జీయర్‌స్వామి మాట్లాడుతూ పాంచరాత్ర ఆగమంలో భగవదారాధన ఎంతో విశేషమైందని, ఆలయం నిర్వహణకు సంబంధించి సమస్త విషయాలు ఇందులో ఉన్నాయని తెలియజేశారు. ఆగమంలోని నిగూఢమైన విషయాలను వేద,ఆగమ విద్యార్థులు అవగతం చేసుకుని ,పాంచరాత్ర ఆగమాన్ని విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమల ధర్మగిరి వేదపాఠశాల పండితుడు అనంత వెంకటదీక్షితులు, శ్రీరంగం పాంచరాత్ర ఆగమ సంరక్షణ సభ నిర్వాహకుడు రామభట్టర్ ,కార్యదర్శి జయపాల్ దంపతులు, ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు,ఆగమ పండితుడు చిలకమర్తి తిరుమలాచార్యులు, బాలాజీభట్టర్, పరకాల స్వామి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లను పరిష్కరించడంలో ఇంజనీర్లపాత్ర కీలకం

**- ఐఐటి డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ**



వర్క్‌షాపు అనంతరం ఐఐటిప్రొపెసర్లుతో ఇంజనీర్లు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1 ప్రభాతవార** దేశంలోని సవాళ్ళను పరిష్కరించడంలో ఇంజనీర్లపాత్ర కీలకం అని తిరుపతి ఐఐటి డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. తిరుపతిలోని ఐఐటి సివిల్ మరియు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం, ప్లాస్టిక్ ఫైబర్ కార్పొరేషన్(పిఎఫ్‌సి) మరియు స్వాన్ సైంటిఫిక్ ఎల్‌ఎల్‌పి సహకారంతో(డాక్టర్ నిప్పట్లపల్లిసరమ్మచే) ' సుస్థిర వ్యవస్థజలాల నిర్వహణ-అధునాతన చికిత్స యొక్క పాత్ర' అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాపు నిర్వహించబడింది. అవగాహన కల్పించడానికి మరియు ప్రేరేపించడానికి వివిధ కళాశాలల నుంచి సుమారు 100 విద్యార్థులు మరియు ప్రభుత్వ అధికారుల నుంచి నిపుణులు మరియు నిపుణులతో సంభాషించారు. ఈ కార్యక్రమం కెఎన్‌చే స్ఫూర్తిదయకమైన మార్గదర్శక ప్రసంగంతో ప్రారంభమైంది. మనదేశం ఎదుర్కొంటున్న వివిధ ప్రస్తుత సవాళ్ళను పరిష్కరించడానికి సివిల్ ఇంజనీర్లు ఎలా పనిచేయవచ్చు అనే విషయంపై విద్యార్థులకు వివరించారు. ఈ ఈవెంట్‌లో డిపార్టుమెంట్ నుంచి ప్రొపెసర్లు వేర్వేరు సెషన్‌లను కలిగ ఉన్నారు. ఐఐటి తిరుపతితో సహా ఐఐటి ఖరగ్‌పూర్, ఐఐటి రూర్కీ నుంచి సివిల్ ఇంజనీరింగ్, ఇది వాటర్ క్యారెక్టరైజేషన్, వాటర్ రీసోర్స్ రికవరీ మరియు నానోటెక్నాలజీలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం మరియు నిజజీవితంలో ఈపద్ధతులు మరియు సాంకేతికకలకు సంబందించిన ఆచరణాత్మక అంశాలతో పాల్గొనే వారిని ఆకర్షించింది. విద్యార్థులు మరియు అద్యాపకులు ఐఐటి తిరుపతిలోని వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు.

వేస్ట్ వాటర్ రీసైక్లింగ్ టెక్నాలజీస్ మరియు వివిధ ప్రయోజనాల కోసం శుద్ధి చేయబడిన వ్యర్థ జలాల పునర్వినియోగాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు తమ కలలు, ఆకాంక్షలను అభిరుచి, అంకితభావంతో కొనసాగించేలా ప్రోత్సహించిన ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొపెసర్ కెఎన్.సత్యనారాయణ ప్రసం కార్యక్రమంతో ముగిసింది. సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ విభాగం కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ నిప్పట్లపల్లి నరసమ్మ ఇలాంటి అర్థవంతమైన, ప్రతిభావంతమైన వర్క్‌షాపును నిర్వహించడం అభినందనీయం అన్నారు.

## గుంతకల్లు-తిరుపతి పాసింజర్ డిసెంబర్ ఆఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 1 ప్రభాతవార్త** ప్రస్తుతం తిరుపతి-గుంతకల్లు-తిరుపతిల మధ్య తిరుగుతున్న ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను డిసెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని సిద్దాపూర్-కారటగి-కదిరేపల్లి స్టేషన్లలో జరుగుతున్న యార్డు విస్తరణ, మరో రెండు అదనపు రైల్వే లైన్ల నిర్మాణపు పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి-తిరుపతి- కదిరిదేవరపల్లిల మధ్య తిరిగే నెంబర్07589/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లను గుంతకల్లు, కదిరిదేవరపల్లిల మధ్య పాక్షికంగా రద్దు చేసి ఈ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్లు-తిరుపతి- గుంతకల్లు మధ్య నడుపుతున్నారు. ఇదిలా ఉండగా, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07589 ప్రత్యేక పాసింజర్‌ను ఈ నెల (డిసెంబర్) 01 నుంచి 31 వరకు, తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల (డిసెంబర్)02 నుంచి 2024 జనవరి 01 వరకు పొడిగించామన్నారు.

## నైరుతి రైల్వేలో వంతెన పనుల నిలిపివేత - రైళ్ల నిర్వహణ యధాతథం

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 1 ప్రభాతవార్త** నైరుతి రైల్వేలోని పుట్టపర్తి-బాసంపల్లె రైల్వే స్టేషన్ల మధ్య జరుప తలపెట్టిన రైల్వే వంతెన పటిష్ఠ పరిచే పనులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే జోన్ పరిధిలోని బెంగుళూరు డివిజన్ యలహంక-ధర్మవరం సెక్షన్ సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లె రైల్వే స్టేషన్‌ల మధ్య కిలోమీటర్ నెంబర్ 21/552-786 వద్ద గల సొరంగంలోని వంతెన నెంబర్.65-ఎకు సంబంధించిన భద్రతా చర్యల్లో భాగంగా చేపట్టిన వంటెన పటిష్ఠ పరిచే పనులను చేపట్టనున్న కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్ల సర్వీసులనురద్దు చేయడంతోపాటు అనేక రైళ్లను వివిధ మార్గాల మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, సదరు రైలు వంతెనకు సంబంధించిన ముందస్తు పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో ఈ మార్గం మీదుగా తిరిగే రైళ్ల రాకపోకలను తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు యదావిధిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### అమెరికాలో ఘోరం: భారతీయ విద్యార్థిని బంధించి..

# పైపులతోకొట్టి హింసించిన దుండగులు



**వాషింగ్టన్, డిసెంబరు 1 :** అమెరికాలో కొన్ని నెలల పాటు కొందరు వ్యక్తుల చేతిలో తీవ్ర హింసలకు గురైన భారత విద్యార్థిని పోలీసులు రక్షించారు. ఏడు నెలలపాటు తీవ్ర వేదనకు గురైన ఒక భారతీయ విద్యార్థిని తాజాగా అమెరికా పోలీసులు రక్షించారు. అతడిని బంధించి మూడు ఇళ్లలో బలవంతంగా పని చేయించారని, కనీసం అతడికి బాత్రూమ్ సదుపాయం లేకుండా వేదనకు గురిచేశారని గుర్తించారు. పీవీసీ పైపులతో అతడిని శారీరకంగా హింసించినట్లు తెలుస్తోంది. మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ చార్లెస్ కౌంటీలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. వారిపై కిడ్నాప్, మానవ అక్రమ రవాణా, దాడి వంటి నేరాభియోగాలు మోపారు. ప్రస్తుతం బాధితుడిని రక్షించిన పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడు వెల్లడించిన వివరాలు, కోర్టు పత్రాల ప్రకారం బాధితుడి పేరును పోలీసులు బయటకు వెల్లడించలేదు. అతడు మిస్సోరి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చదువుకునేందుకు ఎన్నో ఆశలతో గతేడాది అమెరికా వచ్చాడు. ఈ ఏప్రిల్‌లో సదరు విద్యార్థిని నిందితుడు వెంకటేశ్ ఆర్ సత్తారు తన ఇంటికి తీసుకువచ్చాడు. వారిద్దరూ బంధువులు కూడా. ఆ తర్వాత నుంచి బలవంతంగా ఇంటి పనులు చేయించడం మొదలు పెట్టాడు. రోజంతా పనిచేయాల్సి వచ్చేదని బాధితుడు తెలిపాడు. సత్తారు తన ఐటీ సంస్థతోపాటు అతడికున్న మూడు ఇళ్లలో కూడా పనులు చేయించేవాడు. గత ఏడు నెలలుగా అతడిని ఒక బేస్‌మెంట్‌లో బంధించారు. అక్కడే కాంక్రీట్ ఫ్లోర్‌పైనే నిద్రించాల్సి వచ్చేది. అక్కడ కనీసం బాత్రూమ్ సదుపాయం లేదని ఆ అభియోగాలను బట్టి తెలుస్తోంది. కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోనిచ్చేవారని, సరిగా తిండి కూడా పెట్టలేదని బాధిత విద్యార్థి తెలిపాడు. బంధించి కూడా తనపై సిసికెమెరాల ద్వారా నిఘా పెట్టారన్నాడు. ఇచ్చిన పని సరిగా చేయకపోతే, ముగ్గురు నిందితులు అతడిని తీవ్రంగా కొట్టేవారు. కొన్నిసార్లు దుస్తులు తీయించి, ఒళ్లంతా కుళ్లబొడిచేవారు. ఎలక్ట్రిక్ వైర్లు, పివిసి పైపులతో దాడి చేసేవారు. అతడి ఒంటిపై గాయాలున్నాయని, పలుచోట్ల ఎముకలు చిట్లాయని, ఇదొక అమానవీయ ఘటన అని కోర్టు పత్రాల్లో అధికారులు పేర్కొన్నారు. 911 వచ్చిన ఫోన్ కాల్ ద్వారా పోలీసులు సత్తారు ఇంటికి వెళ్లారు. అయితే వారిని లోపలికి రానివ్వలేదు. అదే సమయంలో బేస్‌మెంట్ నుంచి బాధిత విద్యార్థి పరిగెత్తు కొచ్చాడని, అప్పుడు అతడు ఒంటినిండా గాయాలతో, వణుకుతూ కనిపించాడని వెల్లడించారు. సత్తారుతోపాటు మిగతా ఇద్దరు నిందితులు నిఖిల్‌వర్మ, శ్రావణ్ వర్మ తన స్టూడెంట్ వీసా కోసం సహకరిస్తున్నారని భావించానని, అయితే వారు తన పత్రాలను ధ్వంసం చేశారని ఆ విద్యార్థి ఆరోపించాడు.

సత్తారు ధనవంతుడని, భారత్‌లోని రాజకీయ నేతలతో సంబంధాలున్నట్లు చెప్పాడు. అతడు ఒక రింగ్‌లీడర్ అని పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడిపై మానవ అక్రమ రవాణాకు దోహదం చేసేలా పత్రాలను దుర్వినియోగం చేస్తున్నాడనే అభియోగాలను మోపారు.

# భారత్‌లోనే కర్బన ఉద్గారాలు తక్కువ

## కాప్28 సదస్సులో మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 1 :** ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు సమిష్టికృషితో ముందుకురావాల్సి ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రీన్‌క్రెడిట్ కార్యాచరణ అనేది సాధ్యం అవుతుందని, కర్బన ఉద్గారాల తగ్గింపులో ప్రజలభాగస్వామ్యం కూడా అనివార్యమన్నారు. దుబాయిలో జరిగిన కాప్28 వాతావరణ సదస్సులో ప్రధానిమోడీ ప్రసంగించారు. జనాభా తక్కువ ఉన్న ఇతర దేశాలతోపోలిస్తే భారత్‌లో కర్బన ఉద్గారాలు అత్యంత తక్కువ అని అన్నారు. ప్రపంచ జనాభాలో 17శాతంగా భారత్ జనాభా ఉందని, ప్రపంచస్థాయి కర్బన ఉద్గారాల విడుదలలో భారత్ వాటా కేవలం నాలుగుశాతం మాత్రమేనన్నారు. ఎన్డీసీ లక్ష్యాల సాధనలో భారత్ శరవేగంగా ముందుకు వెళుతోందన్నారు. శిలాజ ఇంధన లక్ష్యాలను గడువుకు తొమ్మిదేళ్ల ముందే సాధించామని ప్రధానిమోడీ అన్నారు. గతశతాబ్దంచేసిన తప్పులను సవరించుకునేందుకు మనకు ఎంతో సమయం లేదని, ప్రతి దేశం కూడా ఇందుకోసం ఎన్డీసీ లక్ష్యసాధనకోసం శరవేగంగా ముందుకు కదలాలని సూచించారు. కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(కాప్)అనేది ఐక్యరాజ్య సమితి పరానయవరణ పరిరక్షణ, వాతావరణలో మార్పులపై చేసే కార్యాచరణను రూపకల్పనలో నిర్ణయాత్మక మండలిగా పనిచేస్తోంది. పర్యావరణ మంత్రిత్వశాఖ ఇప్పటికే భారత్‌లో సానుకూలదృక్పథంతో ముందుకు పోతున్నట్లు మోడీ తెలిపారు. జీవనశైలి పర్యావరణ ఉద్యమాన్ని నడపించేందుకు మోడీ 2021లోనే స్వయంగాప్రకటన చేసారు. ఎన్డీసీ నిర్ణయించిన భూతాపం కట్టడికి భారత్ ముందుగానే కృషిని ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా భూతాపం 1.5 డిగ్రీలు సెల్సియస్‌గా ఉండేవిధంగా కృషిజరగాలని ఎన్డీసీ నిర్ణయించింది. ఈ సదస్సులో మోడీతోపాటు కాప్ 28 అధ్యక్షుడు సుల్తాన్ అల్‌జబేర్, సమితి వాతావరణ మార్పుల కమిటీ అధ్యక్షుడు సైమన్ స్టీల్‌కూడా పాల్గొన్నారు. సంపన్న దేశాలు తమ వద్ద ఉన్న సాంకేతికపరిజ్ఞానాన్ని ఇతర దేశాలకు అందించాలని, దీనివల్ల వాతావరణ మార్పులపై అన్ని దేశాలు సమిష్టికృషి చేసేందుకు వీలుకలుగుతుందనిమోడీ నొక్కిచెప్పారు.

# మహిళా శక్తిని తొక్కిపెడుతున్న ఆర్ఎస్ఎస్

## కేరళలో వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ



**వాయనాడు, డిసెంబరు 1:** బిజెపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ కూడా రాజకీయాల్లో మహిళలు ఎదగాలనికోరుకోలని, అధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని వ్యతిరేకించిందని రాహుల్ గాంధీ అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అయితే అధికారంలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ముందునుంచీ కోరుకుంటున్నదని పేరొనకన్నారు. వచ్చే పదేళ్లలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పదిశాతం మహిళలకు కేటాయిస్తుందని అన్నారు. కేరళ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించినసదస్సులో రాహుల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మొత్తం చరిత్రలో మహిళల భాగస్వామ్యం కోరుకున్న దాఖలాలులేవని అన్నారు. ఆర్ఎస్ఎస్ విభాగాల్లోని వివిధ పదవుల్లోకి మహిళలను ఇప్పటివరకూ అనుమతించలేదన్నారు. తాను ఇదే ప్రస్తావనకు తెస్తే ఆర్ఎస్ఎస్ నాయకత్వం తమకు మహిళా విభాగాలూ ఉన్నాయని చెప్పారని గుర్తుచేసారు. అయితే వారికి ఇలాంటి మహిళా సంఘాలు ఉన్నాయా అన్నది కాదని, ఆర్ఎస్ఎస్ అధికారపదవుల్లో మహిళల భాగస్వామ్యం ఉన్నదా అన్నదే ప్రశ్నిస్తున్నామని రాహుల్ అన్నారు. తమ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వచ్చే పదేళ్లలో కనీసం 50 శాతం మంది మహిళలు ముఖ్యమంత్రులు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి ఇదొక మంచి లక్ష్యమని లక్ష్యసాధనకు కృషిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నేటినుంచి పదేళ్లలోపే ఈ లక్ష్యం సాధనకు కార్యోన్ముఖం అవుతుందన్నారు. ప్రస్తుతం మనకు ఒక్కరు కూడా మహిళా ముఖ్యమంత్రి లేరని అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళా నేతల్లో మంచి లక్షణాలున్నవారున్నారని, వారికి ముఖ్యమంత్రి అయ్యే సాధన సంపత్తి కూడా మెండుగా ఉందన్నారు.

# గాజాపై ఇజ్రాయెల్ కృత్రిమమేధతో టార్గెట్ల ప్రయోగం



**గాజా(పాలస్తీనా), డిసెంబరు 1:** ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మధ్య జరుగుతున్న పోరాటంలో గాజా ప్రాంతం నలిగిపోతోంది. వారం రోజుల తర్వాత మళ్లీ ఇజ్రాయెల్ కాల్పులు, బాంబుదాడులు ముమ్మరం కావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. రెండు నెలలుగా జరుగుతున్న పోరాటంలో ఇప్పటివరకూ 14 వేలమంది వరకూ చనిపోయినట్లు తెలుస్తోంది ఇజ్రాయిల్ గాజాపై వైమానిక దాడులకు పూనుకోవడంతో అనేకమంది సమిధలుగా మారిపోతున్నారు. అటు భూమిపై నుంచి గగనతలం మీదునుంచి కూడా దాడులు నిర్వహించడంతో గాజా వాసులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. 11రోజుల పోరాటంలో కూడా ఫస్ట్ కృత్రిమ మేధ వార్'గా పిలుస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో ఇజ్రాయిల్ రక్షణశాఖ మొత్తం కృత్రిమ మేధను వినియోగిస్తోంది. టార్గెట్లను ఎంచుకునేందుకు ఎఐఎంతో ఉపకరిస్తోందని చెపుతోంది. గాస్పెల్, ఆల్కెమిస్ట్, డెప్త్ ఆఫ్ విజ్‌డమ్ వంటి వ్యవస్థలను ఇందుకోసం వినియోగించింది. గాస్పెల్ వనయవస్థలో ఆటోమేటిక్ ఆయుధాలు లక్ష్యం ఛేదించేందుకు శరవేగంగా కదులుతాయి. ఇజ్రాయిల్ డిఫెన్స్ పరంగా చూస్తే ఇప్పటికే 27 రోజుల్లో 12వేల టార్గెట్లు ఛేదించామని చెపుతోంది. సగటున రోజుకు 444 టార్గెల్లు ఛేదించామని వెల్లడించింది. హమాస్‌వేట కోసం, హమాస్ స్థావరాలకోసం కూడా ఈ గాస్పెల్ టార్గెట్లనే వినియోగిస్తోంది. 30వేలనుంచి 40వేలమందివరకూ సందేహాస్పద మిలిటెంట్లు ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ డేటా విభాగం అనుమానిస్తోంది. వీరందరినీ అంత మొందించడమే లక్ష్యంగా ఇపుడు ఇజ్రాయిల్ గాస్పెల్ ఎఐ వ్యవస్థను వినియోగిస్తోంది. గతంలో ఇజ్రాయిల్ ఏరో స్పేస్ ఇం డస్ట్రీస్‌కు మ్యాట్రిక్స్ డిఫెన్స్ భాగస్వా మ్యంతో కృత్రిమ మేధ టూల్స్ అభివృద్ధి చేసారు. టార్గె ట్లను అవే ఎంపిక చేసుకుని లక్ష్యాలను చేధి స్తుంటాయి. స్పైస్ బాంబుల్లోకి ఇప్పటికే రాఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ కృత్రిమ మేధనుచొప్పించింది. బాంబుల విభాగంతోపాటు నిఘాకోసం వినియోగించి అన్ని టెక్నాలజీల్లోను కృత్రిమమేధను అమలు చేస్తోంది.

## ఒడిశాలో ఘోరప్రమాదం, ఎనిమిది మంది మృతి



**భువనేశ్వర్,డిసెంబరు 1:** ఒడిశాలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. కియోంఝర్ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఆగి ఉన్న ట్రక్కును వేగంగా దూసుకొచ్చిన వ్యాన్ ఢీకొట్టడంతో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. 20వ జాతీయ రహదారి బలిజోడి గ్రామ సమీపంలో ఉదయం ఐదు గంటలకు ఈప్రమాదం జరిగింది. ఈఘటనలో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. వీరిలో ముగ్గురిపరిస్థితి విషమంగా ఉండటంతో కలకత్తా ఆసుపత్రికితరలించారు. ప్రమాదంధాటికిజీపు ముందుభాగం నుజునుజ్జుఅయింది. ప్రమాదానికి కారణమయిన వ్యాన్‌డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఆతని కోసం గాలిస్తున్నారు. ఘటగావ్‌లో ఉన్న మాతాతారిణి ఆలయానికి వెళుతుండగా ఈప్రమాదం జరిగిందన్నారు. మృతుల్లో ముగ్గురు మహిళలున్నారని వారంతాగంజాం జిల్లాలోని పోడమరి గ్రామానికి చెందినవారని అన్నారు. బాధితుల్లో పలువురు మాజీ రాజ్యసభ సభ్యుడురేణు బాలప్రధాన్ బంధువులు ఉన్నారని పోలీసులు చెప్పారు.

### కైలాస దేశంతో ఒప్పందం..

# పరాగ్వేలో కీలక అధికారి పదవికి గండం!



**బ్యూనస్ ఎయిర్స్, డిసెంబరు 1:** వివాదాస్పద స్వామిజీ నిత్యానంద మళ్లీ వార్తల్లో నిలిచారు. ఆయన స్థాపించిన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాసతో ఒప్పందం చేసుకున్నందుకు పరాగ్వే వ్యవసాయ శాఖమంత్రి పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఇదే తరహాలో నిత్యానంద దక్షిణ అమెరికాలోని పలువురు ప్రభుత్వాధికారులను తప్పుదోవ పట్టించినట్లు సమాచారం. ఈ యేడాది మొదట్లో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ప్రతినిధులు జెనీవాలో నిర్వహించిన ఐరాస సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కైలాసతో దౌత్యసంబంధాల ఏర్పాటుకు కృషి చేస్తానని అంతర్జాతీయ వేదికలపై కైలాసదేశ సార్వభౌమత్వానికి గుర్తింపు లభించేలా మద్దతు ఇస్తామని పరాగ్వే వ్యవసాయ మంత్రిత్వశాఖలోని ముఖ్యఅధికారి ఆర్నాల్డో చమర్రో ఓ ప్రకటనపై సంతకం చేశారు. అయితే దీనిపై పరాగ్వేలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఇదో కుంభకోణమని ఆరోపిస్తూ నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో తూర్పారబట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆర్నాల్డో తన పదవికి రాజీనామా చేశారు. అమెరికా, కెనడాకు చెందిన స్థానిక నాయకులతో కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో పలు ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్రకటన గురించి ఆర్నాల్డో చమర్రో స్థానిక వార్తాసంస్థతో మాట్లాడుతూ 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ఎక్కడుందో నాకు తెలియదు. మౌలిక సదుపాయాలు, నీటి పారుదలకు సంబంధించి పరాగ్వేకు సాయం చేస్తామని కైలాస ప్రతినిధులు ముందుకు రావడంతో నేను ప్రకటనా పత్రాలపై సంతకం చేశాను' అని తెలిపారు. మరోవైపు పరాగ్వేలోని స్థానిక మున్సిపాలిటీలతో చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన ప్రతులను కైలాస సామాజిక మాధ్యమ ఖాతాల్లో ఉంచడంతో దానిపై తీవ్ర దుమారం చెలరేగింది. గతంలో అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలోని నెవార్క్ నగర యంత్రాంగాన్ని కూడా కైలాస ప్రతినిధులు ఇదే తరహాలో మోసం చేశారు. ఈ మేరకు నెవార్క్ నగర యంత్రాంగం ఒక ప్రకటన విడుదల చేసింది.


నిత్యానంద భారత్‌లో అత్యాచారం సహా వివిధ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన 2019లో దేశం విడిచి పారిపోయారు. తర్వాత ఈక్వెడార్ సమీపంలోని ఓ ద్వీపంలో ఉన్నట్లు ఇంటర్‌పోల్ వర్గాలు తెలిపాయి. ఆ ద్వీపానికే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టి తనను తాను ప్రధానిగా ప్రకటించుకున్నారు. కైలాసకు సొంతంగా డాలర్, రిజర్వ్ బ్యాంకు, జెండా, పాస్‌పోర్టును తీసుకొచ్చారు. అనంతరం కైలాస ప్రతినిధిగా చెబుతూ విజయప్రియ నిత్యానంద అనే మహిళ ఈ యేడాది ఫిబ్రవరిలో జెనీవాలో జరిగిన ఐరాస సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ నిత్యానందను భారత్ వేధిస్తోందని ఆరోపించారు.

## మణిపూర్‌లో భారీ చోరీ రూ.18.85కోట్లు దోచుకెళ్లిన సాయుధ దుండగులు

**ఇంఫాల్,డిసెంబరు 1 :** గత కొన్ని నెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. గత కొన్నినెలలుగా రెండు జాతుల మధ్య నెలకొన్న ఘర్షణలతో అట్టుడు కుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో భారీ చోరీ జరిగింది. ఉఖ్రుల్ జిల్లాలలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో దుండగులు కోట్ల కొద్దీ నగదు దోచుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్యాంక్ మేనేజర్, సిబ్బంది రోజు లావాదేవీలు, డిపాజిట్ కార్యకలాపాలను ముగించారు. కస్టమర్లు లోపలికి రాకుండా బ్యాంకు బయట ఉన్న మెయిన్ డోర్‌ను మూసేసి లోపల పనిచేసుకుంటున్నారు. ఆ సమయంలో సుమారు 10 మంది గుర్తు తెలియని సాయుధ దుండగులు అకస్మాత్తుగా లోపలికి ప్రవేశించారు. స్ట్రాంగ్ రూమ్ దగ్గర విధుల్లో ఉన్న బ్యాంక్ మేనేజర్, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేశారు. అనంతరం బ్యాంకులో ఉన్న రూ.18.85కోట్ల నగదును దోచుకుని అక్కడి నుంచి ఉడాయించారు. ఈ దొంగతనానికి సంబంధించిన దృశ్యాలు బ్యాంకులోని సీసీటీవీ ఫుటేజ్‌లో నిక్షిప్తమయ్యాయి. దుండగులు ఏకే రైఫిల్స్ సహా పలు ఆయుధాలతో లోపలికి ప్రవేశించినట్లు సీసీటీవిలో రికార్డయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, మే3న జాతి ఘర్షణలు చెలరేగిన తర్వాత మణిపూర్ రాష్ట్రంలో ఇది మూడో భారీ బ్యాంకు దోపిడీ ఘటన కావడం గమనార్హం.

## బెంగళూరులో 44 స్కూళ్లకు బాంబు బెదరింపులు

**బెంగళూరు,డిసెంబరు 1:** బెంగళూరులో పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు విడతలుగా ఈ బెదిరింపులు రావడం సంచలనంగా మారింది. కర్ణాటక రాజధాని



బెంగళూరులోని పదుల సంఖ్యలో పాఠశాలలకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయని పోలీసులు తెలిపారు. పాఠశాలల్లోనే బాంబులు పెట్టామని సదరు ఈ మెయిళ్లలో పేర్కొనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వణికిపోయారు. నేటి ఉదయం తొలుత ఏడు ప్రైవేటు స్కూళ్లకు ఈ బెదిరింపు మెయిళ్లు రాగా ఆ తర్వాత కొద్దిసేపటికే మరికొన్ని విద్యాసంస్థలకు అదే తరహాలో బెదిరింపులు వచ్చాయి. తొలుత ఆ సంఖ్య15 అని ఉండగా తర్వాత 44కు చేరింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాలలను నుంచి బయటకు పంపించారు. తర్వాత వారు బాంబుస్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. వైట్‌ఫీల్డ్, కోరమంగళ, బసవేశ్వరనగర్, యెళహంక సదాశివకుమార్‌లోని పాఠశాలలకు ఈ బెదిరింపులు వచ్చాయి. ఒక స్కూల్ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి అతి సమీపంలోని పాఠశాలకు కూడా ఈ మెయిల్ రాగా .. ఆయన స్వయంగా అక్కడకు వెళ్లి దానిని పరిశీలించారు. ఈ క్రమంలో ఒక పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులకు అడ్వైజరీ జారీ చేసింది.ఈ రోజు మన పాఠశాల అనూహ్య పరిస్థితిని ఎదుర్కొంది. గుర్తు తెలియని వర్గాల నుంచి ఒక మెయిల్ వచ్చింది. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని.. తక్షణమే వారిని ఇళ్లకు పంపివేయాలని నిర్ణయించుకున్నా అని పేర్కొంది. గత ఏడాది కూడా బెంగళూరులోని ఏడు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, తర్వాత అవి నకిలీ బెదిరింపులే అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఈ మెయిళ్లు పంపిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు బెదిరింపులు వచ్చిన పాఠశాలల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

## ఎక్కువ మంది పిల్లల్ని కనండి..

# రష్యన్ మహిళలకు పుతిన్ విజ్ఞప్తి



**మాస్కో,డిసెంబరు 1 :** రాబోయే రోజుల్లో రష్యా జనాభా పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విజ్ఞప్తి చేశారు. రష్యా రాజధాని మాస్కోలో జరిగిన వరల్డ్ రష్యన్ పీపుల్ కౌన్సిల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ 1990 నుంచి రష్యాలో జననాల రేటు పడిపోయిందని, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి సుమారు మూడు లక్షలకు పైగా ప్రాణనష్టం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలని దేశ మహిళలను కోరారు. పాత తరంవారు నలుగురు, ఐదుగురు పిల్లల్ని కనడం వల్ల మన సమాజం బలంగా ఉంది. మన అమ్మమ్మలు, నానమ్మలకు ఏనిమిది మంది పిల్లలు ఉండేవారనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ సంప్రదాయాన్ని మనం కాపాడుకుందాం. పెద్ద కుటుంబాలుగా ఉండటం అనేది దేశంలో ప్రామాణికంగా మారాలి. కుటుంబం అనేది కేవలం సమాజానికి పునాది మాత్రమే కాదు. ఆధ్యాత్మికతకు, నైతికతకు నిదర్శనం. భవిష్యత్తు తరాలు రష్యా జనాభాను పెంచడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. ఇది ప్రపంచంలో రష్యాని బలోపేతం చేస్తుంది అని పుతిన్ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇరువైపులా సుమారు లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని బ్రిటన్ రక్షణ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల మంది సాధారణ పౌరులు దేశం వీడి ఉంటారని 'రష్యా పాలసీ గ్రూప్' తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా పలు పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల కారణంగా రష్యా తీవ్రమైన కార్మికుల కొరతను ఎదుర్కొంటోంది. ఇది ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనానికి కారణమవుతోందని అంతర్జాతీయ ఆర్థికరంగ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



## ఆహ్వానం అందక.. అరగంటపాటు విమానం డోర్ వద్దే నిల్చున్న అధ్యక్షుడు!

**దోహా,డిసెంబరు 1 :** జర్మనీకి ఖతార్ నుంచి దౌత్యపరమైన ఎదురు దెబ్బ తగిలింది. అయితే, అది ఉద్దేశపూర్వకంగా జరిగిందా? లేదా తెలియాల్సి ఉంది. విదేశీ నేతలకు వారి స్థాయి ప్రకారం ప్రొటోకాల్ స్వాగతం ఉంటుంది. ఇందుకోసం ముందస్తు ఏర్పాట్లు ఉంటాయి. అయితే ఇటీవల ఖతార్ పర్యటనకు వెళ్లిన జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్ మీర్‌కు ఇదే విషయంలో చేదు అనుభవం ఎదురైంది. అందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇటీవల జర్మనీ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ ఖతార్ రాజధాని దోహాకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో విమానం వద్ద ఆయన్ను ఆహ్వానించేందుకు ఖతార్ అధికారులు ఎవరూ లేరని మీడియా కథనాలు వెలువడ్డాయి. దాంతో వాల్టర్ విమానం డోర్ వద్దే ఆగిపోయారు. అర్థ గంట పాటు చేతులుకట్టుకొని అక్కడే నిల్చుండిపోయారు. అయితే అప్పటికే అక్కడ ఖతార్‌లోని జర్మనీ దౌత్యవేత్తతో పాటు గౌరవవందనం ఇవ్వడానికి సిబ్బంది సిద్ధంగానే ఉన్నప్పటికీ ఈ పరిస్థితి ఎదురైంది. ఖతార్ విదేశాంగ శాఖకు చెందిన మంత్రి ఒకరు వచ్చే వరకు జర్మనీ అధినేత ముందడుగు వేయలేదు. దీని తర్వాత కూడా ఆయన అనుకున్న సమయానికే వాల్టర్.. ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్‌థనీతో భేటీ అయ్యారు. కేవలం మూడుగంటలపాటు జరిగిన పర్యటనలో ఆయన హమాస్ చెరలో ఉన్న జర్మనీ పౌరుల గురించి ప్రధానంగా చర్చించారు. వారి విడుదలకు ఖతార్ తన వంతు కృషి చేస్తుందని అనుకుంటున్నాను. క్లిష్టమైన చర్చల సమయంలో.. ఎవరూ హామీలు ఇవ్వలేదరు అని భేటీ అనంతరం మీడియాతో అన్నారు. అక్టోబర్ 7వ తేదీన హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి జరిపి 240 మందిని బందీలుగా తీసుకెళ్లింది. వారిలో ఇజ్రాయెల్ వాసులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గాజాలో ఇజ్రాయెల్ కాల్పుల విరమణ, బందీల విడుదలకు ఖతార్ రెండు వర్గాల మధ్యవర్తిత్వం చేస్తోంది. ఈ క్రమంలో తమదేశీయులు విడిపించుకునేందుకు వాల్టర్ ఖతార్ వచ్చారు. అయితే, ప్రస్తుత పరిణామం షెడ్యూల్ లోపంవల్లా? లేక ఉద్దేశపూర్వకమా? అనేది స్పష్టత లేదు.



## సిబిఎస్ఇ 10,12వ తరగతి ఫలితాల్లో మార్కుల డివిజన్ ప్రకటించం: బోర్డు

**న్యూఢిల్లీ,డిసెంబరు 1 :** 10,12వ తరగతి పరీక్షల ఫలితాల్లో మార్కులకు సంబంధించి ఎటువంటి డివిజన్లు/డిస్టింక్షన్ తాము కేటాయించమని సెంట్రల్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్పష్టం చేసింది. మార్కుల శాతాన్ని కూడా పేర్కొనమని స్పష్టం చేసింది. ఒకవేళ ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్న విద్యార్థుల విషయం కూడా వారు తర్వాత చేరాలనుకున్న ఉన్నత విద్యాసంస్థలు/కంపెనీలే వాటిలో ఉత్తమ పరిగణనలోకి తీసుకొని నిర్ణయం వెలువరిస్తాయని పేర్కొంది. ప్రస్తుతం సీబీఎస్ఇ మార్కులు, పొజిషనల్ గ్రేడ్‌లు ఇస్తున్న విషయం తెలిసిందే. బోర్డు పరీక్షల్లో మార్కుల శాతాన్ని గణించే విధానం గురించి తెలియజేయాలంటూ కొందరు విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై సీబీఎస్ఈ పైవిధంగా స్పందించింది. ఫలితాల్లో భాగంగా ఎటువంటి డివిజన్, డిస్టింక్షన్ లేదా మార్కుల శాతాన్ని ప్రకటించం. ఒకవేళ విద్యార్థి ఐదుకంటే ఎక్కువ సబ్జెక్టులను ఎంచుకున్నట్లయితే వాటిలో ఐదు ఉత్తమ సబ్జెక్టులను గుర్తించడంపై సదరు ఇన్‌స్టిట్యూట్ లేదా నియామక సంస్థ నిర్ణయం తీసుకోవచ్చు అని సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోలర్ సన్యమ్ భరద్వాజ్ పేర్కొన్నారు. మార్కుల శాతాన్ని లెక్కించడం, ప్రకటించడం లేదా వెల్లడించడం వంటివి బోర్డు చేయదని భరద్వాజ్ స్పష్టం చేశారు. ఉన్నత విద్యా లేదా ఉద్యోగ సమయంలో ఒకవేళ మార్కుల శాతం అవసరమైతే సదు ఇన్‌స్టిట్యూట్/నియామక సంస్థ వాటిని గణించుకోవచ్చున్నారు. ఇక మెరిట్‌లిస్ట్ ప్రకటించే విధానానికి బోర్డు గతంలోనే స్వస్తి చెప్పిన విషయం తెలిసిందే.

## రెండు గ్రామ పంచాయతీ కేంద్రాల్లో వికసిత్ సంకల్పయాత్ర

**-కేంద్ర పథకాలను వివరించిన అధికారులు**



రాజవొమ్మంగి, డిసెంబరు 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం కొండపల్లి, శరభవరం పంచాయతీ కేంద్రాల్లో శుక్రవారం వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమాలు సర్పంచులు కుంజం జగన్నాథం, లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు పర్యవేక్షణ లో జరిగాయి. మండల వ్యవసాయాధికారి డా.రమేష్‌నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు అందించే రైతు బరోసా, క్రిసాన్ క్రెడిట్ కార్డులు, జీరో వడ్డీ రుణాలు వంటి అంశాలను వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడియస్ సిడిపిఓ దేవమణి మాట్లాడుతూ పోషణభియాన్, పోషణ్ పక్వాడా, అంగన్‌వాడీలకు ఇచ్చే జీతాల్లో 40శాతం కేంద్రం చెల్లిస్తుందని అన్నారు. జిసిసి మేనేజర్ విజయలక్ష్మి ఉజ్వల ఉచిత గ్యాస్ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. పిహెచ్‌సి డా.సుష్మ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో ప్రసవానికి జనని సురక్ష యోజనా పథకం ద్వారా ప్రసవ సమయానికి ముందు బోజన సౌకర్యం, నగదు ప్రోత్సాహం, సికెల్ సెల్ ఎనీమియా వ్యాధినివారణకు రూ.10 వేలు సహకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం సంకల్పయాత్ర వాహనంలో టివి ద్వారా కేంద్ర పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. డ్రోన్ల ద్వారా తక్కువ ఖర్చుతో విత్తనాలు పిచికారీ, మందులు పిచికారిపై శాకోస్ టెక్నాలజీ డా.పవన్ వివరించారు. అక్కడ వారందరినీ సమీప పొలం వద్దకు తీసుకుని వెళ్లి డ్రోన్‌లో నీటిని నింపి పిచికారీ చేసి చూపించారు. ఈడ్రోన్ రూ.6 లక్షలు ధర కాగా, రైతు ఉత్పాదక సంఘాలకు సబ్సిడీపై రూ.1.50లక్షలు వస్తుందన్నారు. ఈవిధానం వలన ఆరోగ్యం, సమయం, సకాలంలో పనులు పూర్తి అవుతాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రం వారు స్టాల్సు ఏర్పాటు చేసారు. రాజవొమ్మంగి పిహెచ్ సి ఇన్‌ఛార్జి డా.సుష్మ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కేంద్రప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో ప్రచారంకు నోచుకోవడం లేదని మండల బిజెపి అధ్యక్షులు తాము నూరిబాబు అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు కుంజం జగన్నాథం, లోతా రాజ్యలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, సిడిపిఓ యల్.దేవమణి, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, ఏఓ రమేష్‌నాయుడు, ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్, వెలుగు ఏపియం అనిలనారాయణ, డా.సుష్మ, ఐసిడియస్ సూపర్‌వైజర్ అమ్మాజీ, వెలుగు సిసి నానిబాబు, సూర్యనారాయణ, నిర్మల, హెల్త్‌అసిస్టెంట్లు లక్ష్మయ్య, నానిబాబు, వీఆర్వో రామదాసు, గ్యాస్ సిబ్బంది బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అంటువ్యాధి కాదు.. అంటించుకునే వ్యాధి అంటూ ర్యాలీ



రాజవొమ్మంగి, డిసెంబరు 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డి విజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో శుక్ర వా రం రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ డా. సు ష్మ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అంటూ రాజవొమ్మంగిలో గాంధీబొమ్మ సెంటర్, శివాలయం వీధి, బీడీపల్లివారివీధి ప్రాంతాలలో బాటు అన్ని వీధుల్లో కొనసాగిన ర్యాలీ అల్లూరి జంక్షన్‌కు చేరుకుంది. అక్కడ మానవహారాన్ని నిర్వహించారు.

## చింతూరు సిఐగా గజేంద్రకుమార్ బదిలిని నిలుపుదలచేయాలి

**కుమ్మూరు భాధిత కుటుంబం యస్.పి.కి ఫిర్యాదు**



చింతూరు డిశంబర్ 01 ప్రభాతవార్త

చింతూరు సిఐగా గజేంద్రకుమార్‌ను నియమించటాన్ని నిలుపుదలచేయాలని చింతూరు మండలం కుమ్మూరు గ్రామానికి చెందిన భాధిత కుటుంబం జిల్లా యస్.పి.కి వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేశారు. భాధితులు శుక్రవారం సాయంత్రం చింతూరు సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించటంతో పాటు ఫిర్యాదు నకలు కాపీని విలేఖరులకు అందజేశారు. చింతూరు మండలం కుమ్మూరు గ్రామమునకు చెందిన [illegible] తన కుమార్తె శ్యామల స్వప్న(15) ను 2019లో హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని [illegible] ప్రయత్నం చేశారని. ఈ ఘటనలో భాధిత కుటుంబం తమ న్యాయం చేయాలని, నిందితులను అరెస్టు చేయాలని చింతూరు పోలీసు స్టేషన్ చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవటంతో చివరకు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి దృష్టికి విషయం వెళ్లటంతో కేసునమోదు అయ్యింది. ఆ సమయంలో చింతూరు సిఐగా పనిచేస్తున్న గజేంద్ర కుమార్ నిందితులను కాపాడటానికి, సాక్షాలను తారుమారు చేయటానికి [illegible], కొన్ని రాజకీయ పార్టీలు ఆం దోళన చేశాయి. దాంతో స్పందించిన ఉన్నతాధికారులు అప్పటి యస్.ఐ., సిఐలను సస్పెండు చేయటం తో పాటు కేసు నమోదు చేసి నిందితులను జైలుకు పంపారు. తరువాత నిందితులు మృతురాలి తల్లిని హత్యచేయటానికి ప్రయత్నం చేసినట్టు ఫిర్యాదు రావటంతో వారిపై రెండవ కేసు నమోదు అయ్యిందని, కేసులు పెండింగ్‌లో ఉండగానే నిందితులకు సహకరించిన సిఐ గజేంద్రకుమార్‌ను మళ్ళీ చింతూరు సిఐగా నియవమించవద్దని, దాని వల్ల తనకు న్యాయం జరగకపోగా, అప్పటి ముద్దాయిల నుండి తనకు ప్రాణహాని కలిగే పరిస్థితి ఉందని, కావున చింతూరు సిఐగా గజేంద్రకుమార్‌ను నియమిం చవద్దని మృతురాలు తల్లి శ్యామల రాధ కోరింది.

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



చింతూరు డిశంబర్ 01 ప్రభాతవార్త

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్క రించుకోని తులసిపాక పిహెచ్‌సి ఆధ్వ ర్యం లో చింతూరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చిం తూరు ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మా ట్లాడుతూ అక్రమ లైంగిక సంబంధాలు, కలుషిత రక్తమార్పిడి వంటి కారణాలతో ఈ వ్యాధి ఒకరి నుంచి మరోకరికి సంక్రమిస్తుంది తప్ప ఇది అంటువ్యాధి కాదని, కలిసి జీవించటం వల, కలిసి తింటం వల్ల సంక్రమించదని, అనుమానాలు వీడి అవసరమైనవారు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోని వైద్యం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మములో వైద్యాధికారులు డా॥ ఉదయ్‌కుమార్, డా॥నిఖిల్, వైద్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు. చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ:ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పుర్కంరించుకోని చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కళాశాల నుండి చింతూరు ప్రధాన రహదారిపై ర్యాలలీ నిర్వహించారు. కార్యక్ర మములో ప్రధానాచార్యులు కె.రత్నమాణిక్యం, వారి సిబ్బంది, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గోపాలపట్నం, డిసెంబరు 1, ప్రభాతవార్తః

మహావిశాఖ 92 వార్డు పరిది బంటా కాలనీలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం జివిఎంసి కోఆప్షన్ సభ్యుదు బెహరా భాస్కరరావు శంకుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా ఆయన మా ట్లాడుతూ జివిఎంసికి చెందిన 45 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, సామాజిక భవనం, అంగన్వాడి కేంద్రం ప్రహరీ గోడల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గునిశెట్టి శ్రీనివా సరావు, జి.అప్పలస్వామినాయుడు, కంపర సత్తిబాబ, కె.జగదీష్‌కుమార్ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌ప్రమాదబీమా రూ.5లక్షలు మంజూరు

**బాధితునికి చెక్కుఅందజేసిన ఎంపిపి బడుగురమేష్**




కొయ్యూరు. డిసెంబర్1, ప్రభాతవార్త

రోడ్డుప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబానికి వైఎస్ఆర్‌ప్రమాద బీమా రూ.5లక్షలు మంజూరైన సంఘటనిది. మండలంలోని బూదరాళ్ల గ్రామానికి చెందిన ఆశవర్కరు కూనిశెట్టి నాగమణి ఇటీవల మర్రివాడ సమీపంలో జరిగిన ఒకరోడ్డుప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. దీనితో మృతురాలు కూనిశెట్టినాగమణికి నామినిగా ఉన్న భర్త కూనిశెట్టి చంద్రరావుకు శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి బడుగురమేష్ చేతులమీదుగా రూ.5లక్షల వైఎస్ఆర్‌ప్రమాదబీమా చెక్కును అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ లాలంసీతయ్య, పరిపాలనాదికారి బాలమురళీకృష్ణ, పంచాయితీకార్యదర్శి కె.శ్రీను, వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంటు జి.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## అటెన్షన్..ముంచుకొస్తున్న 'తుఫాన్'..!

**కొయ్యూరు ఎంపిడిఓ లాలంసీతయ్య హెచ్చరిక**




కొయ్యూరు, డిసెంబర్1, ప్రభాతవార్త

రానున్న రెండు, మూడురోజుల్లో తుఫాన్ ప్రభావంతో భారీవర్షాలు కురియనున్నందున ప్రజలు ముఖ్యం గా రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరించినట్టు కొయ్యూరు ఎంపిడిఓ లాలంసీతయ్య శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా తీవ్రవాయుగుండంగా మారి తుఫాన్‌గా మారే అవకాశం ఉన్నందున రానున్న రెండు, మూడురోజుల్లో భారీవర్షాలు కురవనున్నట్టు వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లాకలెక్టర్ ఈమేరకు రైతులను అప్రమత్తం చేస్తున్నట్టు ఎంపిడిఓ వివరించారు. మండలస్థాయి, స్థానిక అధికారులు స్థానికంగా ఉండి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించినట్టు ఎంపిడిఓ వివరించారు.

## 'పిఎల్‌జిఏ'వారోత్సవం..'పోలీసు'అప్రమత్తం!

కొయ్యూరు, డిసెంబర్1, ప్రభాతవార్త

ఈనెల2నుండి 8వరకు పిఎల్‌జిఎ వారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉనికి చాటుకునేందుకు మావోయిస్టులు ఈ వారోత్సవాలను వేదికగా విపియోగించుకోనున్నట్టు సమాచారం ఉన్నందున పోలీసుశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో మండలంలోని మంప పోలీసుస్టేషన్ పరిధిలోని అతిమారుమూల బూదరాళ్ల, ఎం.భీమ వరం, యు.చీడిపాలెం పంచాయితీల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా సిఐ ఎ.స్వామి నాయుడు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ నేతృత్వంలో పోలీసులుబలగాలు ముమ్మర కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా విస్తృంగా వాహనతనిఖీలు నిర్వహిస్తూ అపరిచిత వ్యక్తులను ఆరాతీ స్తున్నారు. అలాగే అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.









# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**-ఉప్పెనలా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ యువకులు**

**-నిరుద్యోగ యువతీ యువకులకు ఆశాకిరణంగా మారిన ఆదారి**

**-పశ్చిమ నియోజకవర్గం లో ఎంతమంది నిరుద్యోగులు ఉంటే అంతమందికి ఉద్యోగాల కల్పనే ఆనంద్ లక్ష్యం**

విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం లో ఎన్నడు ఎవరు.. ఏ నాయకుడు చేయని మహోన్నత కార్యక్రమానికి వైఎస్ ఆర్ సీపీ సమన్వయకర్త ఏపి ఎంఎస్ఎం ఈడిసి చైర్మన్ ఆదారి ఆనంద్‌కుమార్ శ్రీకారం చుట్టారు. పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సంక్షేమం అభివృద్ధి విద్య ఆరోగ్యంకు తన సొంత నిధులు వెచ్చిస్తూ ప్రభుత్వం తరపున సాంకేతిక కారణంగా పెన్షన్లు అందని వేల మందికి తన సోంత నిధులతో ప్రతినెల ఒకటో తారీఖున ఫెన్సన్ ఇస్తూ తమ కుటుంబానికి పెద్ద కొడుకుగా నిలుస్తూ నిరంతరం ఒక యోధుడిలా పనిచేస్తూన్న వ్యక్తి ఆదారి ఆనంద్‌కుమార్ అందులో భాగంగానే గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా అందులో భాగంగానే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన దృష్టికి వచ్చిన నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి కంకణం కట్టుకున్నారు. దేశ భవిష్యత్తు కు వెన్నెముక అయినటువంటి నిరుద్యోగాలకు ఉపాధి చూపించి వారి జీవితాలను వెలుగలు మయం చేయడానకి ఇచ్చిన మాట ప్రకారం అతి కష్టమైనప్పటీకీ మాట తప్పకుండా ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నేడు పశ్చిమ నియోజకవర్గంలో ని యువతీ యువకులుకు ఆశాకిరణంగా మారారు. ఇందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ని నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా ఆదారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌ఫేర్ కు విశేష స్పందన లభించింది వివిధ రంగాలకు చెందిన 85కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళాకు పశ్చిమ నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు ఉప్పెనలా తరలివచ్చారు జాబ్ మేళాకు హాజరవుగా సుమారు 7వేల హాజరవ్వగా 1256మందికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు దీనికి ముందుగా డిసెంబర్ 1 అండ్ 2 తేదీల్లో రెండు రోజులపాటు ఎంఏవిపి జూనియర్ కళాశాల (ఆండాలమ్మ కాలేజీ) ఆల్వార్ పాలిటెక్నిక్ జింక్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాను శుక్రవారం ఉదయం 10.30గంటలకు వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆదారి ఆనంద్‌కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో ఎంతమంది కి ఉద్యోగులు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఉన్నారో అంతమందికి ఉద్యోగాలు ఇచ్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదారి ఆనంద్‌కుమార్ ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయడం ఆనందాయకమన్నారు. ఆనంద్‌కుమార్ ఏర్పాటు చేసిన జాబ్ మేళాను అందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రా లను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ కనెక్టివ్ కారిడార్ ప్రపోజల్ తీసుకురాగా 75శాతం స్థానికులకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తామని చెబితేనే కనెక్టివ్ కారిడార్ వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. చదువుకునే సమయంలోనే పరిశ్రమలకు అవసరమైన టెక్నికల్ నైపుణ్యాన్ని కాలేజీ స్థాయిలో విద్యార్థులు నేర్చుకునే విధంగా ప్రభుత్వ చర్యలు తీసికోవడం జరుగుతుందన్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పోర్టు త్వరలో అందుబాటులోకి రావడంతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలియజేశారు. విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వ తరపున ఇలాంటి జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు జాయినింగ్ లెటర్లను ఆదారి ఆనంద్‌కుమార్ లెటర్లను ఆదారి ఆనంద్‌కుమార్ కలిసి ఆయన అందజేశారు.



ఆదారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా రావడం వలన మనకు నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా వెళ్ళే సమయంలో ఎంతోమంది నిరుద్యోగులు మేము ఉండేది ఇండస్ట్రీయల్ ఏరియా అయినప్పటికి మాకు ఉద్యోగాలు లేవని చెప్పడంతో జాబ్ మేళ పెట్టాలనే ఆలోచన కలిగిందన్నారు. ఈ ఆలోచనను మిలీనియం శ్రీధర్‌రెడ్డి కి తెలియజేయగా ఎనిమిది నెలలు శ్రమించి ఈ జాబ్ మేళాలో ఎంపిక కాకపోయినాప్పటికీ నిరాశ చెందాల్సిన అవసరం లేదని మరో నెల రోజుల్లో గోపాలపట్నం ప్రాంతంలో మరొక జాబ్ మేళా పెట్టడం జరుగుతుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొంది ఉద్యోగం సాధించవచ్చు అన్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట రావడం ఎంతో మందికి ఉపాధి అవకాశాఉ కలుగుతాయి అన్నారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు (స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో గడిచిన నాలుగున్నరేళ్లగా విశాఖ పశ్చిమ నియోజకవరగ ం పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కారానికి తండ్రిగా తగ్గ తనయుడిగా ఆదారి ఆనంద్‌కుమార్ తనవంతు కృషి చేస్తున్నారు. ఈనేపథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యవకులతో మమేకమై వారిసమస్యలను గుర్తించారు. వారి సమస్యలను గుర్తించారు దీనిలో భాగంగానే నిరుద్యోగాలన్ని ప్రారద్రోలెందుకు తక్షణమే స్పందించి అందరి సహకారంతో విశాఖ వెస్ట్ లో డిసెంబర్ 1, 2 తేదీల్లో 80 కంపెనీలు పాల్గొనే విధంగా ఉద్యోగ మేళా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆయా రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్లేస్మెంట్లు పొందని నిరుద్యోగులు ఎవరు నిరుత్సాహ పడకూడదు అటువంటి వారికి మరొక ప్రయత్నం చేసి ఆదారి ఆనంద్‌కుమార్ తన సొంత ఖర్చులతో నైపుణ్య శిక్షణ అందించి ఇదే రీతిలో మరొక జాబ్ మేళాను ఏర్పాటు కు కృషి చేస్తారని చెప్పారు. సీడాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27స్కిల్ కాలేజీల్లో 67 కోరు స్లు నిర్వహించడం జరుగుతుంది దీనిలో ఈ ఏడాది 1162 మంది శిక్షణ పొందితే 1110 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఇంకా ఈకోర్సులో 1676మంది శిక్షణ పొందుతున్నారు. అదేవిధంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన లో దేశంలో తొలి ఐదు రాష్ట్రాల్లో ఏపీ 3వస్థానంలో ఉండగా ప్లేస్మెంట్లో రెండో స్థానం సాధించడం చాలా హర్షానీయం దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ24868 మందిశిక్షణ పొందితే 90221 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. ఇక ఏపిఎస్ఎస్‌డిసి ద్వారా ఏడాది 230జాబ్ మేళాలు నిర్వహిస్తే 17,692 మంది హాజరైతే 90శాతం మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారు. 82రంగాల్లో 25950మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వీటిలో 2529మందికి శిక్షణ ఇవ్వగా 255 మంది ఆయా రంగాల్లో ఉద్యోగాలు పొందారు ముఖ్యమంత్రి కలల స్వరాజ్యమైన స్కిల్ డెవలప్మెంట్ శాఖపై ప్రత్యేక దృష్టి సాదించి రాష్ట్రంలోని 26జిల్లాల్లో ఆయా పార్లమెంట్ నియోజకవర్గం కేంద్రాలతో పాటు నియోజకవర్గాల వారీగా స్కిల్ సెంటర్ ఏర్పాటు కు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇండస్ట్రీయల్‌కి అనుకూలంగా ప్రభుత్వ పరంగ ఆకాకుండా ప్రైవేట్ రంగాల్లో స్థిరపడేందుకు అన్నీ రకాల శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వివరించారు. 50కంపెనీలతో ఈజాబ్ మేళాను నిర్వహించాలని భావించామని భావించనప్పటీకీ వివిధ పరిశ్రమలు కూడా ఈజాబ్ వేళాలో పాల్గొనేందుకు ఆసక్తి కనపరచిగా సుమారు 90కంపెనీలతో ఈజాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాకు ఆన్లైన్లో ద్వారా సుమారు 7వేల మంది రిజిస్ట్రార్ అయ్యారని ఆయన సభ వేదికగా తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ సమస్యలను ఆరికట్టడానికి ఒక సంవత్సరం కాలంలోనే 230జాబ్ మేళాలు పెట్టడం జరిగిందని అన్నారు. శనివారం సైతం కొనసాగే ఈ జాబ్ ఫేర్ కు సంబందించి మరిన్ని వివరాలకు ఈక్రింది నెంబర్లోఓ ఫోన్ నంబర్లు 9000818457, 9000938467 ను సంప్రదించాలని తెలిపారు. ముందుగా ఆదారి ఆనంద్‌కుమార్ జాబ్ మేళాలో ఏర్పాట్లు ను పరిశీలించారు. కంపెనీల ప్రతినిధులు విద్యార్థులతో మాట్లాడి అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు జాబ్ మేళాలో ఉన్న అవకా శాలను వివరి స్తూనే సౌక ర్యాలు అసౌ కర్యాలను గురించి ఆరా తీశారు. జాబ్ మేళాకు హాజరయ్యే విద్యా ర్థులు తల్లిదండ్రుల సౌకర్యార్థం భోజన సదు పాయం మంచినీటి సదు పాయం ఇతర సదుపా యాలు ఏర్పాటు చేయ డం జరిగిది కార్యక్రమంలో వైయస్సా ర్‌సీపీ జిల్లా

## అగ్నిప్రమాద బాధితురాలికి ఎంవీవీ ఆర్థిక సాయం



ఆరిలోవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజ కవర్గం స్థానిక 22వ వార్డు శివాజీ పాలెం ప్రాంతానికి చెం దిన ఓ బాలిక (5) ఇటీవల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమా దానికి లోనై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తము విశాఖ లాసన్స్‌బే కాలనీ పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ చేతుల మీదుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధితురాలి బంధువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు వైసీపీ ఇంచార్జ్ పీతల గోవింద్, బాదితురాలి బంధువులు మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం...

**-ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కె కె రాజు**



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వ ర్యంలో 25వ వార్డు సచివాలయం పరిధి మధురానగర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామే శ్వరి ఆధ్వర్యంలో 47వ వార్డు సచివాలయం పరిధి కప్పరాడలో ఏపీ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రారంభమయింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వ చేపట్టిన సంక్షేమమం అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపినింగ్ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాఉతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరిచిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటు న్నారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూట ఈమేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు ఏపిడి పద్మారెడ్డి, దుర్గాప్రసాద్ పార్టీ మండల అధ్యక్షులు జి విరమణి, డైరెక్టర్లు నూకరాజు జెసిఎస్‌సి మండల కన్వీనర్లు వసంతల అప్పా రావు, 25, 47, వార్డు నాయకులు సానబోయిన సురేష్, బోగవల్లి గోవింద్, లక్ష్మణ కుమార్, పద్మ గోవిం దమ్మ వీరమ్మ డి కోటేశ్వరరావు, అశోక్, శేఖర్, అప్పన్న , గౌరీ నాయుడు, సన్నీ, సుకుమార్ పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఏపీకు జగనే ఎందుకు కావాలి

ఆరిలోవ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన 'ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భా గంగా శుక్ర వారం స్థానిక 13వ వార్డు 11వ సచివాలయంలో ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో సంక్షేయ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిదారుల డిస్ప్లే బోర్డుని ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీ నర్లు భూమిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కాకర గోవింద్, నందిక బేబి, బాబురావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్
अनकापल्ली शाखा
అనకాపల్లి శాఖ, అనకాపల్లి జిల్లా., ఫోన్ : 08924-222584.

**సవరణ**

తేది.14.11.2023న ఈ దినపత్రిక యందు ప్రచురించబడిన ఇ-వేలం ప్రకటనలో (ఋణగ్రహీత :మెస్సర్స్ ఆదిత్యాయిని నాన్ ఓవెన్ బ్యాగ్స్) యొక్క ఆస్తి వివరములో మెషినరీతో గల భవనం యావత్తు ఆస్తి అని తప్పుగా ప్రచురించబడినది. దానిని భవనం యావత్తు ఆస్తి అని చదువుకోగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు.

సం/- అధీకృత అధికారి

यूनियन बैंक ऑफ़ इंडिया
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్**
29-2-35, అమరావతి కాంప్లెక్స్, జిల్లా కోర్టు ఎదురుగా, జగదాంబ సర్కిల్, విశాఖపట్నం-20, ఫోన్: 0891-2567558 / 2563406. ఇ-మెయిల్: ubin0901580@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). M/s. అషి హోమ్స్, ప్రొప్రయిటర్: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (2) శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 2వ చిరునామా: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, హెచ్.నెం. 305, కళ్యాణ్ పాత్ర ఎన్‌క్లేవ్, జాతర ప్రక్కన, విశాఖపట్నం-530041. (3) శ్రీమతి వేమన కృష్ణవేణి, భర్త: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 2వ చిరునామా: శ్రీమతి వేమన కృష్ణవేణి, భర్త: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, హెచ్.నెం. 305, కళ్యాణ్ పాత్ర ఎన్‌క్లేవ్, జాతర ప్రక్కన, విశాఖపట్నం-530041.
డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్ నందలి M/s. అషి హోమ్స్ (ప్రొప్రయిటర్: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్) అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది 23.10.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 02.11.2023 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 21,42,044.11 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల నలభై రెండు వేల నలభై నాలుగు రూపాయలు మరియు పదకొండు పైసలు) మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| ఓవర్ డ్రాఫ్ట్ | రూ. 21,00,000.00 | రూ. 21,42,044.11 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 21,42,044.11 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల నలభై రెండు వేల నలభై నాలుగు రూపాయలు మరియు పదకొండు పైసలు) మరియు తేది. 03.11.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తుల వివరములు**
1. ప్రైమరీ సెక్యూరిటీ: హైపోథికేషన్ ఆఫ్ స్టాక్స్ మరియు బుక్‌డెట్స్.
2. కొల్లేట్రల్ సెక్యూరిటీ: (భీమునిపట్నం ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 453/2016 ప్రకారం శ్రీమతి వేమన కృష్ణవేణి పేరున గల ఆస్తి). విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భీమునిపట్నం మండలం, దాకమర్రి రెవిన్యూ గ్రామం మరియు గ్రామపంచాయితీ, సర్వే నెం. 498/1 మరియు 498/2, ఎ.పి. విశాఖపట్నం ఉడా వారిచే ఎల్.పి. నెం. 123/2015 ద్వారా అమోదం పొందిన "ప్రైడ్" నందు మొత్తం 435.6 చ॥గ॥ లేదా 364.27 చ॥మీ॥ విస్తీర్ణం గల ప్లాట్ నెం. 25. హద్దులు: తూర్పు: 40 అ॥ లే-అవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 42, దక్షిణం: 40 అ॥ లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 26.
1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.
తేది: 10.11.2023, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ़ इंडिया
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్**
29-2-35, అమరావతి కాంప్లెక్స్, జిల్లా కోర్టు ఎదురుగా, జగదాంబ సర్కిల్, విశాఖపట్నం-20, ఫోన్: 0891-2567558 / 2563406. ఇ-మెయిల్: ubin0901580@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). M/s. అషి ఆక్వా, ప్రొప్రయిటర్: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, ఫ్లాట్ నెం. FF2, శ్రీదేవి ఎన్‌క్లేవ్, ఇ-సేవ ఎదురుగా, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (2) శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, శ్రీదేవి ఎన్‌క్లేవ్, ఇ-సేవ ఎదురుగా, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం -530017. (3) శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, హెచ్.నెం. 305, కళ్యాణ్ పాత్ర ఎన్‌క్లేవ్, జాతర ప్రక్కన, విశాఖపట్నం-530041.
డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్ నందలి M/s. అషి ఆక్వా (ప్రొప్రయిటర్: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్) అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది 25.10.2023న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 13.11.2023 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 23,14,561.69 (అక్షరాల ఇరవై మూడు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల అరవై ఒక్క రూపాయలు మరియు అరవై తొమ్మిది పైసలు) మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| ఓవర్ డ్రాఫ్ట్ | రూ. 24,90,000.00 | రూ. 23,14,561.69 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 23,14,561.69 (అక్షరాల ఇరవై మూడు లక్షల పద్నాలుగు వేల ఐదు వందల అరవై ఒక్క రూపాయలు మరియు అరవై తొమ్మిది పైసలు) మరియు తేది. 14.11.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తుల వివరములు**
1. ప్రైమరీ సెక్యూరిటీ: హైపోథికేషన్ ఆఫ్ స్టాక్స్ మరియు బుక్ డెట్స్.
2. కొల్లేట్రల్ సెక్యూరిటీ: (విశాఖపట్నం ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 3008/2017 ప్రకారం శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్ పేరునగల ఆస్తి). విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, జివిఎంసి, చినవాల్తేరు గ్రామం, లాసన్స్ బే కాలనీ, అసెస్మెంట్ నెం. 100002/40023, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 243379, డోర్ నెం.4-63-2/4, ఎస్. నెం. 16, ఫ్లాట్ నెం. 3 లోని మొత్తం 425 చ॥గ॥ లేదా 355.37 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 37.00 చ॥గ॥ లేదా 30.93 చ॥మీ॥ వాటాతో "శ్రీదేవి ఎన్‌క్లేవ్",1వ అంతస్తులోని 960 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని), గ్రౌండ్ ఫ్లోర్‌లో కారు పార్కింగ్ 100 చ॥అ॥ కలిగిన ఫ్లాట్ నెం. 02. స్థలం/అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 04, పడమర: ఫ్లాట్ నెం. 02, దక్షిణం: 40 అ॥ లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: గెడ్డ, ఫ్లాట్ నెం. 02కు హద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఫ్లాట్ నెం. 01, దక్షిణం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఉమ్మడి వరండా మరియు ఫ్లాట్ నెం. 03.
1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.
తేది: 13.11.2023, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం, 2 డిసెంబర్, 2023





మాజీమంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం తిరుపతిలో కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

# కొత్త నాటకానికి చంద్రబాబు తెర : ఎంపీ విజయసాయి



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రతిపక్ష నేత చంద్రబాబు ఒక అవినీతి కేసులో నిందితుడిగా ఉండి కూడా అయిదారు నెలల్లో జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త నాటకానికి తెరతీయబోతున్నారని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అన్నారు. ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ కేసులో తీవ్ర అభియోగాలతో రాజమండ్రి జైలుకెళ్లిన మాజీ సీఎం బాబు తన వయస్సు, అనారోగ్య అనే అంశాల ఆధారంగా న్యాయ స్థానాల్లో బెయిల్ పొందారన్నారు. అంతటితో ఆగకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన అరెస్టు, నిర్బంధం, అనారోగ్యం కారణాలుగా చూపించి సాధించిన బెయిల్ ఆధారంగా ఆంధ్రా ఓటర్ల సానుభూతి పొందాలని గట్టి పథకాలే రచిస్తున్నారని చెప్పారు. తగిన కారణంతో ఏపీ సీఐడి -మిగతా 8లో

# రూ. 50 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పూర్తి

## - సాధ్యాసాధ్యాలను డిప్యూటీ సీఎం బూడి



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

కె. కోటపాడు మండలం చౌడువాడ పంచాయితీ గవరపేట సంతోషిమాత ఆలయం నుంచి శరిరోడ్డు వెళ్లే మార్గం గతంలో ఇంతకుముందు నడక మార్గంగా ఉం డేది. ఈ మార్గం గుండా సుమారు 300 మంది రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. ఆ గ్రామంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు సాధ్యాసాధ్యాలను పరిశీలించి రైతుల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేయిం చారు. కాగా 600 మీటర్లు పొడవైన సిమెంట్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం మంత్రి చొరవతో వేగంగా పూర్తయాయి. ఈ సందర్భంగా తారువలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రైతులు రాపేటి రామానాయుడు మంత్రితో మాట్లాడుతూ ఎట్టకేలకు తమకు కావలసిన మౌళిక వసతులు సదుపాయాల కల్పనకు కృషి చేసిన మంత్రి తాము ఎంతగానో ఋణపడి ఉన్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి చేసిన పనులను కొనియాడారు. అనంతరం బూడి రైతులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీ రాజు ఎంపీటిసి అప్పాలరాజు, ఆకుల సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గిఫ్ట్ డీడ్‌పై తిరుపతి కార్పొరేషన్ మాదిరిగా వైజాగ్‌లోనూ మోక్షం కల్పించాలి

## - జివిఎంసికి నిలిచిపోయిన రూ. కోట్లాది ఆదాయం



గోపాలపట్నం, డిసెంబరు 1, ప్రభాతవార్త:

భవన నిర్మాణ అనుమతులకు గాను పాటించాల్సిన ప్రక్రియలో భాగమైన రహదారి గిఫ్ట్‌డీడ్, మార్టిగేజ్‌ల వ్యవహారాల పట్ల తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా వైజాగ్ కార్పొరేషన్‌లోను నిర్దిష్టమైన నిర్ణయం తీసుకోవాలని పలువురు భవన నిర్మాణదారులు కోరుతున్నారు. ఇటీవల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలలో నూతనంగా చేపట్టిన 2.0 విధానం వల్ల గతంలో లేని విధంగా గిఫ్ట్‌డీడ్, మార్టిగేజ్‌లకు జివిఎంసి నుంచి ప్రత్యేక ప్రతినిధి హాజరుకావాల్సిన అవసరం ఏర్పడింది. దీనిపై జివిఎంసి అధికారులకు స్పష్టమైన అవగాహన లేకపోయింది. దీంతో గిఫ్ట్‌డీడ్, మార్టిగేజ్‌ల వ్యవహారాలకు వీలులేక వందలాది మంది భవన నిర్మాణదారులు అవస్థలు పడుతున్నారు. 30 అడుగులకు తక్కువ వున్న రహదారిని ఆనుకుని వున్న స్థల యాజమానులు తప్పనిసరిగా విస్తీర్ణంకు సహా కరిస్తున్నట్టుగా పేర్కొంటూ అందుకు అవసరమైన స్థలాన్ని తమ ఖర్చులతో జివిఎంసికి రిజిస్ట్రేషన్ చేయాల్సి వుంది. స్టిల్ట్+జి+3 నిర్మాణదారులయితే అనుమతులకు అనుగుణంగా నిర్మిస్తామని పేర్కొంటూ దానికి గాను జివిఎంసికి నిర్మాణంలోని కొంత భాగాన్ని మార్టిగేజ్ చేయాల్సి వుంటుంది. ఈ నిబంధనలన్ని పాటించేందుకు నిర్మాణదారులు సిద్ధంగా వున్నప్ప టికీ అందుకు తగ్గ పరిస్థితులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జివిఎంసి ప్రతినిధి తప్పక రిజిస్ట్రార్ - మిగతా 8లో

# మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

## - ఉప్పెనలా తరలివచ్చిన యువతీ, యువకులు
## - పశ్చిమలో నిరుద్యోగులందరికీ ఉద్యోగాల కల్పనే ఆనంద్ లక్ష్యం






6లో

# తిరుపతిలో జన్మదిన వేడుకలు సంతోషకరం : గంటా



విశాఖపట్నం, ప్రభాతవార్త

కలియుగ దైవం తిరుపతి వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఉదయం స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనం పొందారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం గంటా శ్రీనివాసరావుకి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జగనన్న పాలనలో ప్రతీ ఇంటా సంక్షేమం

## - ఎంపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంపి ఎంవివి



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రతీ ఇంటా సంక్షేమ పంట పండించారని 23వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎంపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం సచివాలయం పరిధి పెద్ద నుయ్యి ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా సిఎం పాలన సాగిస్తున్నారన్నారు. సచివాలయం పరిధిలో కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా డిబిటి, నాన్ డిబిటి ద్వారా ప్రజలకు అందాయిని తెలిపారు. 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి సత్యరెడ్డి, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, సి-4జెసిఎస్ కన్వీనర్ పులగం శ్రీనివాస్‌రెడ్డి వైకాపా ముఖ్య నేతలు సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు, గృహసారధులు, వైకాపా అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రక్షణ..దిశ దివ్యాంగ్ సురక్ష

## - వినూత్న యాప్‌ను ప్రవేశపెట్టిన సిపి రవిశంకర్- ప్రశంసలు కురిపించిన సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి





8లో

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

## - పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త

రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట చేతికొచ్చి కల్లాల్లో ఉన్న వరి పనలు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని పాడేరు కలెక్టర్ సుమిత్ కుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా, తీవ్ర వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ రైతులను అప్రమత్తం చేశారు. అదే విధంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. గిరిజనులు గెడ్డలు, వాగులు దాటి ప్రయాణించవలసిన సందర్భంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికార యంత్రాంగం స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, వారి నోటీసుకు వచ్చిన సంఘటనలపై - మిగతా 8లో

# వాయుగుండంగా మారిన అల్పపీడనం



జగదాంబ,డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయు గుండంగా అల్పపీడనం మారిందని, రేపటికి తీవ్ర వాయు గుండంగా, ఎల్లుండికి తుఫానుగా మారే అవకాశం ఉందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ తెలిపారు. సోమవారం సాయంత్రానికి చెన్నై- మచిలీ పట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఆదివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉందని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎపి విపత్తుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా.బిఆర్.అంబేద్కర్ తెలిపారు.




# ఎయిడ్స్‌పై అవగాహన అవసరం : కలెక్టర్




8లో

## వైజాగ్‌లోనూ మోక్షం కల్పించాలి

7వ పేజీ తరువాయి..

కార్యాలయానికి స్వయంగా హాజరుకావాల్సివుండడం, దానిపై జివిఎంసిలో స్పష్టత లేకపోవడం ఈ పరిస్థితికి కారణమవుతుంది.

**తిరుపతిలో కేటాయింపు**

రాష్ట్రమంతా ఇదే నిబంధన వుండడం వల్ల వేలాది మంది భవన నిర్మాణదారులు రాష్ట్రవ్యాప్తంగా ఇబ్బందులు పడుతున్నారు. కాగా తిరుపతి మున్సిపల్ కమీషనరు డి.హరిత ఈ వ్యవహారంలో వున్న ఇబ్బందులను గుర్తించి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసారు. రిజిస్ట్రార్ కార్యాలయానికి హాజరయ్యేందుకు గాను ఇద్దరు ప్రత్యేక ప్రతినిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ కార్పొరేషన్ పరిదిలోని నిర్మాణదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదే తరహాలో విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనరు కూడా నిర్ణయం తీసుకుని సిబ్బందిని కేటాయించాలని పలువురు నిర్మాణదారులు కోరుతున్నారు. ఇటు జివిఎంసి ఆదాయానికి గండి పడడంతో పాటు వందలాది మంది నిర్మాణదారుల అవస్థలను కూడా పరిగణలోకి తీసుకుని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

7వ పేజీ తరువాయి..

వెంటనే స్పందించి సేవలు అందించాలని ఆదేశించారు. వాయుగుండం సోమవారం సాయంత్రానికి చెన్నై-మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## కొత్త నాటకానికి చంద్రబాబు తెర

7వ పేజీ తరువాయి..

పోలీసులు అరెస్టు చేసి నిర్బందంలోకి తీసుకోవడం వల్ల ప్రజల నుంచి చంద్రబాబుకి ఎలాంటి మద్ధతుగానీ, సానుభూతి రాలేదన్నారు.అయినా తన పార్టీకి, తనకు, తన కుటుంబానికి ఏదో అన్యాయం జరిగినట్టు చంద్రబాబు అండ్ కంపెనీ ఆడుతున్న నాటకాలను తెలుగు ప్రజలు చక్కగా అర్థం చేసుకుంటున్నారన్నారు. తానేదో సత్యహరిచంద్రుడు అయినట్టు, ఈ పురాణ పురుషుడిలా ఇతరుల కుట్రల వల్ల కష్టాల పాలైనట్టు ప్రజలను నమ్మించి వారి సానుభూతి పొందడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. విజ్ఞులైన రాష్ట్ర ఓటర్లు టీడీపీ తాజా నాటకం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో గ్రహిస్తున్నారని తెలిపారు. అందుకే, బాబు సానుభూతి డ్రామా ఇక ముందు బాగా రక్తకట్టించి ప్రజలను ఆకట్టుకోలేదని ఏ టీనేజీ కుర్రాడికి అడిగినా చెబుతారన్నారు. రెండు దశాబ్దాల కిందట 2003 సెప్టెంబర్‌లో తన అస్తవ్యస్త పాలనకు తొమ్మిదేళ్ల నిండాక నాటి ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు జనం ముందు సానుభూతి నాటకం ఆడే అవకాశం వచ్చిందన్నారు. ఈ ఏడాది అక్టోబర్ ఒకటిన తిరుపతి -అలిపిరి వద్ద టీడీపీ అధినేత కాన్వాయి పోతుండగా, అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు బృందం మందుపాతర పేల్చిందన్నారు. సీఎం స్వల్ప గాయాలతో బయటపడ్డారని గుర్తు చేశారన్నారు. టీడీపీ పాలనలో జనం పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి అప్పటికే జననేత రాజశేఖర్ రెడ్డి , 11 జిల్లాల మీదుగా సాగిన 1475 కిలోమీటర్లు పాదయాత్రను 68 రోజుల్లో పూర్తి చేశారన్నారు. చేవెళ్లలో మొదలై, ఇచ్ఛాపురంలో ముగిసిన పాదయాత్ర తెలుగు ప్రజలను చైతన్యవంతుల్ని చేసిందన్నారు. ఆయన కాబోయే సీఎం అనే జనవాక్యం ప్రచారంలోకి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తనపై నక్సలైట్లు జరిపిన దాడిని రాజకీయంగా వాడుకోవాలని చంద్రబాబు చూశారన్నారు. అలిపిరి మందుపాతర పేలుడులో తనకు చాలా స్వల్ప గాయాలే తగిలినాగానీ ఈ సంఘటనను తనపై జనం నుంచి సానుభూతి కురిపించేలా మలుపు తిప్పాలను కున్నారన్నారు. ఏపీ శాసన సభ 12 ఎన్నికల్లో టీడీపీ పాలనపై జనంలో వ్యతిరేకత తీవ్ర స్థాయిలో వ్యక్తమైందేగానీ, ఓటర్లలో సానుభూతి ఉప్పొంగిలోలేదన్నారు. ఫలితంగా తెలుగుదేశం ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిందని గుర్తుచేశారు. నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వాన బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ మంచి మెజార్టీ తో అధికారం కైవసం చేసుకుందన్నారు. టీడీపీ 1989లో పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఉండగా, మొదటిసారీ పరాజయం పాలైనప్పుడు 74 సీట్లు గెలుచుకోగా, చంద్రబాబు ఎనిమిదేళ్ల అక్రమ పాలన తర్వాత ఈ పార్టీ కేవలం 47 స్థానాలే గెల్చుకుందన్నారు. నారా వారి ఏలుబడి చివరి నాలుగేళ్లలో ఎంత అధ్వానంగా సాగిందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. 2003తర్వాత 20 సంవత్సరాలకు అంటే ఇప్పుడు మళ్లీ కొత్త నాటకానికి తెరలేపనున్నారని చెప్పారు.

## ఘనంగా జాలాది విజయ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

తెలుగు సినీ ప్రపంచంలో జాలాది జ్ఞాపకాలు నేటికి అనేక రూపాల్లో పదిలంగానే ఉన్నాయని సినీ గేయరచయితగా సమాజాభివృద్ధికి తన వంతు చేయూతనందించడంతో పాటు ఎంతో మంది ప్రజల మన్ననలను పొందిన రచయిత జాలాది ఆశాయ సాదనకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పలువురు వక్తలు కొనియాడారు. సమాజ్‌వాద్ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి విజయ జన్మదిన వేడుకలు శుక్రవారం ఇక్కడి పౌర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు.పలువురు కళాకారులు కళాల సంఘాలు నిర్వహించిన ఈకార్యక్రమానికికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గౌరవ అతిథులుగా పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు హాజరయ్యారు. వీరు మాట్లాడు తూ జాలాది జ్ఞాపకాలు అనేక రూపాల్లో పదిలంగా ఉన్నాయన్నారు. తండ్రి వారసత్వాన్ని ఆసరాగా తీసుకొని కుమార్తె జాలాది విజయ కూడా అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. పలువురు విజయకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలు సంఘాల నేతలు మేడా మస్తాన్‌రెడ్డి, ఖాన్ బయా శ్రీనివాస్ వర్రె నాంచారయ్య సన్‌మూర్తి దాతో గణేష్‌తోపాటు కళాకారులు పాల్గొన్నారు.

## ఉపేంద్ర గాడి అడ్డా సందడే సందడి



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ప్రముఖ సంఘ సేవకుడు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నిర్మాత కంచర్ల అచ్యుతరావు ఎస్ఎస్ఎల్ వి క్రియేషన్స్ పతాకంపై నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా సినిమా అభిమానులు కోలాహలం నడుమ శుక్రవారం తెలుగు రాష్ట్రల్లో విడుదలైంది నగర శరత్ థియేటర్ వద్ద అభిమానుల సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే థియేటర్ ్లో ప్రేక్షకులతో కలిసి సినిమా ను దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఇతర యూనిట్ సభ్యులు వీక్షించారు. ఈ నేపథ్యంలో ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.సినిమా ప్రదమార్థం లో అల్లరి చిల్లరిగా తిరిగే హీరో ద్వితీయార్ధంలో ఆపదలో వున్న అమ్మాయిలను రక్షిస్తాడు అన్నారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ కంటెంట్ వుంటే కొత్త హీరో అయినా తెలుగుప్రేక్షకులు ఆదరిస్తారు అని అన్నారు. హీరో కుంటుంబ సభ్యులు దర్శకుడు యాద్ కుమార్ మాట్లాడుతూ చక్కని సందేశంతో తీసిన ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది అన్నారు.

## ఉపాధి హామీ మేట్లకు శిక్షణ



రాజవొమ్మంగి, డిసెంబరు 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ మేట్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్ ఉపాధిహామీ చట్టం, మేట్లు విధులు, మస్తరు నిర్వహణ, ఎన్ఎన్ఎమ్ఎయస్ యాప్‌లో నమోదు, జన్‌మన్ నరేగా యాప్, కొలతలుపై వివరించారు. జన్‌మన్ నరేగా యాప్ ద్వారా ఎన్నిరోజులుకు ఎంతపొమ్ము వస్తుందనే విషయాన్ని తెలుసుకోవచ్చునని అన్నారు. చాయాచిత్రాలు ద్వారా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ ఎన్.వి.వి.ఎస్.శ్రీనివాస్, టిఏలు శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, లోవకుమారి, దుర్గాశ్రీను, 75 మంది మేట్లు పాల్గొన్నారు.

## సేవారధి స్వచ్ఛంధ సేవకులచే బూట్లు , గ్లౌజులు పంపిణీ



రాజవొమ్మంగి, డిసెంబరు 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామంలో గల విఘ్నేశ్వర బిల్డింగు కనస్ట్రక్షన్ యూనియన్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికులకు సేవారధి స్వచ్ఛంద సేవకులుచోడి బాబు సుధాకర్ చేతులు మీదుగా బూట్లు, గ్లౌజ్‌లను పంపిణీ చేయడం శుక్రవారం జరిగింది. భవన నిర్మాణ కార్మికులు పనులు చేస్తున్న సమయంలో ప్రమాదాలకు గురికాకుండా ఈబూట్లు, గ్లౌజ్‌లు ఉపయోగపడతాయని బాబు సుధాకర్ అన్నారు. భవన నిర్మాణ కార్మికులు షాక్‌కు గురై ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని సుధాకర్ అన్నారు. చోడి బాబుసుధాకర్, బి.వి.ఎస్.ఎన్.గుప్త, గాది వీరబాబు, యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పట్ల అవగాహన, అప్రమత్తత ఉండాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన శెట్టి

అనకాపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతిఒక్కరు అవగాహన అప్రమత్తత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని ఆయన ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ తగ్గు ముఖం పడుతూ చాలా తక్కువ స్థాయిలో ఉందన్నారు. అయినప్పటికీ ప్రమాదకరమైన ఈ వ్యాధి వ్యాపించకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎయిడ్స్ పోగొట్టేందుకు చికిత్స లేదనీ మందులతో నియంత్రణ, వ్యాధి పురోగతిని ఆప వచ్చని చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బందితోపాటు సచివాలయ సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యాధి వ్యాప్తికి వివిధ కారణాలు ఉన్నప్పటికీ విచ్చల విడి ప్రవర్తనల ద్వారా మాత్రమే 90% వ్యాధి సోకుతున్నట్లు పరిశోధనలో తెలిసిందన్నారు. 22-23 సంవత్సరంలో 0.06% ఉండగా ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 0.03% మాత్రమే ఉన్నట్లు పరీక్షల ద్వారా తెలిసిందన్నారు. హెచ్ఐవి హ్యూమన్ ఇమ్యునో వైరస్ మీద ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది డిసెంబర్ 1న ఎయిడ్స్ దేన జరుపుకుంటున్నట్లు చెప్పారు. రక్త మార్పిడి, అరక్షిత శృంగారం, వాడిన సిరంజీలు, సూదులు తిరిగి వాడడం మొదలైన వాటి వలన హెచ్ఐవి వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. అంతకుముందు అందరి చేత ఎయిడ్స్‌పై పోరాటానికి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ కళాశాల విద్యార్థులు స్వచ్ఛంద సేవా సంస్థలు వైద్య సిబ్బంది పాల్గొన్న ర్యాలీ నెహ్రూ చౌక్ వరకు వెళ్లి తిరిగి వచ్చారు. డి.ఎస్.పి సుబ్బరాజు, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జ్యోతి డాక్టర్ సి. కిషోర్ కుమార్ డిఎల్ఓ వీకే బాలాజీ ఏటీఆర్ ఎంఓ డాక్టర్ ప్రియదర్శిని ఆర్ ఎం ఓ లక్ష్మీ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థలు ఎస్ వి డి ఎస్ సమిధ సాథీ ఏఎంసీకే కేర్ వై ఆర్ సి కేర్ సిఎస్సి సంస్థలు లింక్ వర్కర్లు పాల్గొన్నారు.

## యువత ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



గాజువాక, డిసెంబర్ 1,ప్రభాతవార్త

సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్లే 92% హెచ్ఐవి, ఎయిడ్స్ సంక్రమిస్తోందని, దీనిని నివారించడానికి యువత అప్రమత్తంగా ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ- సురక్షితమైన లైంగిక సంబంధాల కోసం వివాహానికి ముందు లైంగిక సంబంధాలు ఉండకూడదని, వివాహానంతరం భార్యాభర్తలు ఒకరికొకరు కట్టుబడి, విశ్వాసంగా, నమ్మకంగా ఉండాలని, అలాగే మత్తు పదార్థాలకు ,మాదకద్రవ్యాలకు, విచ్చలవిడి స్నేహాలకు యువత దూరంగా ఉండాలని ఆమె అన్నారు. ఎయిడ్స్ నివారణపై జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి ఎన్.నదియా, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను ఆదరించవలసిన తీరుతెన్నులపై సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి ప్రసంగించారు. అనంతరం ఎయిడ్స్ పై క్విజ్ పోటీని నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అంతా ఎయిడ్స్ ను నివారిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎయిడ్స్‌కు చైతన్యమే చికిత్స



గాజువాక, డిసెంబర్ 1,ప్రభాతవార్త

ఎయిడ్స్‌కు సంబంధించినంత వరకు మాటే మందు చైతన్యమే చికిత్స అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. సబ్బవరంలోని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని భాగ్యలక్ష్మి ప్రారంభిస్తూ- ప్రతీ ఒక్కరూ బ్లడ్ బ్యాంకు నుంచి మాత్రమే రక్తాన్ని స్వీకరించాలని, డిస్పోజబుల్ సిరంజిలు, సూదులు వాడాలని,ప్రతి ప్రసవం ఆసుపత్రిలోనే జరిగేలా చూడాలని, సురక్షిత లైంగిక సంబంధాల కోసం వివాహానికి ముందు లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని అన్నారు. ర్యాలీ రాయపుర అగ్రహారం మీదుగా ఆరిపాక చేరుకుంది. ర్యాలీ అనంతరం విద్యార్థులంతా మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్‌ను నివారిస్తామని ప్రతిజ్ఞ చేశారు. యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 75వ వార్డ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక, డిసెంబర్1,ప్రభాతవార్త

75వ వార్డు పెదగంట్యాడలో రూ.80 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వార్డులో 17 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంజరిగిందని అన్నారు. సుమారు 80 లక్షల రూపాయలతో పెదగంట్యాడ జంక్షన్ కల్వర్ట్, చిన్న కోరడ ఎస్సీ కాలనీలో కాలువలు, మొల్లివాని పాలెం సిసి రోడ్లు, సీతానగరం యాదవ్స్ కాలనీలో ప్రహరి నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయటం జరిగిందని అన్నారు. పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పులి రమణారెడ్డి, వైకాపా నాయకులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి, మారేడుపూడి పరదేశి, గొందేశి రమణారెడ్డి, గంట్యాడ గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## దుకాణ ఆక్రమణ దారునిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైవి సుబ్బారెడ్డికి వినతి



గాజువాక, డిసెంబర్ 1,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 66వ వార్డు పరిధిలో గల కనితి రోడ్డు కాయగూరల వాణిజ్య సముదాయంలో తన దుకాణం అక్రమంగా ఆక్రమించుకొని ఓ వ్యక్తి తనపై జులుము ప్రదర్శిస్తున్నాడని నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు వైకాపా ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆనంద్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం 59 వ వార్డు పరిధిలో ఆండాలమ్మ కాలేజీ సముదాయంలో జరిగిన జాబ్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైవి సుబ్బారెడ్డికి ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పత్నిరావు మాట్లాడుతూ గతంలో గాజువాక కనితి రోడ్డు వాణిజ్య సముదాయంలో డబ్బాల మామ్మ (సరగడం పైడితల్లి) అనే పేరుగా పిలవబడే తన నాయనమ్మ దుకాణం నడిపేదని ఆమె మరణానంతరం, తన తండ్రిగారైనటువంటి సరగడం అప్పారావు ఈ దుకాణంలో వ్యాపారం సాగించేవారిని తెలిపారు. కొంతకాలం ఇలా నడిచిన తర్వాత తన దుకాణం ఎదురుగా ఉన్న పల్లా సోంబాబు అనే మాంసయ విక్రయ చేస్తున్నవ్యక్తి దుకాణం రోడ్ల విస్తరణలో పోవడంతో మేము నడుపుచున్న దుకాణాన్ని అక్రమంగా ఆక్రమించుకున్నాడని తెలిపారు. దీనిని అడిగితే తమపై గొడవలు చేస్తూ తన నాన్న పై కత్తులతో బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేసేవాడని వాపోయారు. దీనిపై పోలీస్ స్టేషన్ తో పాటు గాజువాక జోనల్ కమిషనర్ కూడా ఫిర్యాదులు చేసి ఉన్న ఎటువంటి న్యాయము జరగలేదని తెలిపారు. ఈ మధ్య కాలంలోనే మరలా గాజువాక జోన్ డిసిపి కి, ఏసిపికి, సిఐకి, ఈ విషయమై ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో న్యాయం కోసం వైవి సుబ్బారెడ్డి దృష్టి కి సమస్యను తీసుకెళ్లానని, న్యాయం కోరుతూ వైవి సుబ్బారెడ్డికి వినతిపత్రాన్ని అందజేసినట్లు పత్నిరావు తెలిపారు.

## గాజువాక 75వ వార్డులో డ్రై డే ఫ్రైడే



గాజువాక, డిసెంబర్ 1,ప్రభాతవార్త

గాజువాక 75వ వార్డులో డ్రై డే ఫ్రైడేని నీలాపు వీధిలో శుక్రవారం జోన్-6 మలేరియా విభాగం ఆధ్వర్యంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ పొందూరు సింహాచలం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, తదితర వ్యాధులపై ప్రజలంతా అవగాహన పొందాలని సూచించారు. ఇంట్లో గల నీటి పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో మెగా కంటి శిబిరం



గాజువాక, డిసెంబర్ 1,ప్రభాతవార్త

అదానీ గంగవరం పోర్ట్, అదానీ ఫౌండేషన్‌తో కలిసి గంగవరం, దల్లివానిపాలెం, నెల్లిముక్కు గ్రామాలలో మెగా కంటి శిబిరాన్ని నిర్వహించింది. శుక్రవారం నిర్వ హించిన కంటి శిబిరంలో పాల్గొన్నవారికి క్రమపద్ధతిలో పరీక్షలు చేశారు. శిబిరంలో పురుషులు, మహిళలు పిల్లలకు ప్రాథమిక రోగ నిర్ధారణ సంప్రదింపులు వైద్యులచే నిర్వహించబడ్డాయి. మందులు నివేదికలు ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి. పోర్ట్, ఫౌండేషన్ నిర్వహించిన శిబిరాల నుంచి ప్రజలకు 294 జతల కళ్లద్దాల పంపిణీని చేశారు. మార్చి 2024 నాటికి మొత్తం 1200 మందిని చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ మా సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ మెగా కంటి శిబిరాన్ని మా పొరుగున ఉన్న కమ్యూనిటీలకు చెందిన నిరుపేద ప్రజల శ్రేయస్సు కోసం నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యా కార్యక్రమం కింద, అదానీ గంగవరం పోర్ట్ గత సంవత్సరంలో స్థానిక పాఠ శాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో పెట్టుబడి పెట్టింది అని అన్నారు. విద్య, నైపుణ్యాలతో యువ తరానికి సాధికారత కల్పించాలనే సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తూ గంగవరంలోని జెడ్‌పిహెచ్ఎస్‌లో కం ప్యూటర్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజంలో జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసే దీర్ఘకాలిక ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుని మొత్తం వృద్ధికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలని అదానీ గ్రూప్ విశ్వసిస్తోందని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరానికి అదానీ గంగవరం పోర్టు సీనియర్ మేనేజ్‌మెంట్‌తో పాటు వైజాగ్‌కు చెందిన ప్రముఖ వైద్యులు హాజరయ్యారు.

## ఆపదలో ఉన్న దివ్యాంగులకు రక్షణ దిశ దివ్యాంగ్ సురక్ష

### వినూతనమైన యాప్‌ను ప్రవేశపెట్టిన విశాఖ పోలీస్ కమిషనర్ రవిశంకర్

### -ప్రశంసలు కురిపించిన ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆపదలో ఉన్న దివ్యాంగులకు రక్షణ దిశ దివ్యాంగ్ సురక్ష నిలుస్తుందని ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఆంధ్ర యూనివర్సిటీ ఎంవీఎస్ ఆడిటోరియంలో దిశ దివ్యాంగ్ సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల రక్షణ కోసం ప్రవేశ పెట్టిన దిశ యాప్ మాదిరిగానే ఆపదలో ఉన్న దివ్యాంగుల రక్షణ కోసం పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ దివ్యాంగ సురక్ష హెల్ప్‌లైన్ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. దివ్యాంగులు ఎదుర్కొన్న సంఘటనలకు చలించి మానవతా దృక్పథంతో వినూతనమైన యాప్‌కు రూపకల్పన చేయించి అందుబాటులోకి తీసుకురావడం ప్రశంసనీయమన్నారు. దిశ దివ్యాంగ్ సురక్ష యాప్ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా అమలుకై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. దేశంలోనే మొదటి సారి దివ్యాంగుల కోసం ఈ విధంగా ఒక మంచి ఆలోచనతో వారికి కావాల్సిన సహాయం అందించడానికి సిద్దమయిన విశాఖ నగర పోలీసు కమిషనర్‌ని, పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు.

### లోపం అనేది శాపం కాకూడదు.. అందుకే దిశ దివ్యాంగ్ సురక్ష: మంత్రి అమర్నాథ్

పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడి అండ్ వాణిజ్యం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ దిశా దివ్యాంగ్ సురక్ష పేరిట డఫ్ అండ్ డమ్ వారికీ పోలీసు వారిని మరింత దగ్గర చేసి వాళ్ళని ఆపదలో ఆదుకునేలా దేశంలోనే మొట్టమొదటి సారిగా విశాఖ నగరంలో నిర్వహిస్తున్నటువంటి గొప్ప కార్యక్రమన్నారు. గతంలో తెలంగాణాలో విషాద ఘటన జరిగినప్పుడు ఈ దిశా చట్టాన్ని, యాప్‌ను 2021వ సంవత్సరంలో తీసుకురావటం జరిగిందన్నారు. కోటి ఇరవై ఏడు లక్షల మంది ప్రజలు దిశా యాప్ డౌన్లోడ్ చేసుకోవటంతో పోలీసు శాఖ మీద ప్రజలు ఎంత నమ్మకం పెట్టుకున్నారు అనేది తెలుస్తుంది. డఫ్ అండ్ డమ్ వారికీ ఉన్న ఇబ్బంది, లోపం అనేది శాపం కాకూడదు దీన్ని అధికమించే అవసరం ఎవరికి ఉందంటే వ్యవస్థల మీద ప్రభుత్వం మీద మీకు ఏ రకమైన సౌకర్యాలు కల్పిస్తే సమాజంలో అందరితో సమానంగా ఉంటారో అవి కల్పిస్తామన్నారు. అభివృద్ధి పరంగా చూస్తే దేశంలోనే విశాఖ నగరం మూడవ స్థానంలో ఉందని, అదేవిధంగా గతంలో ఎప్పుడు నిర్వహించని వరల్డ్ డే ఆఫ్ రిమాంబరెన్స్ కార్యక్రమం, దిశా దివ్యాంగ్ సురక్ష కార్యక్రమం పోలీసు కమిషనర్ విశాఖ నగరంలో నిర్వహించారన్నారు.

### దిశ దివ్యాంగ్ సురక్ష యాప్ వినూత్నమైనది : మేయర్ హరివెంకట కుమార్

విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి మాట్లాడుతూ ఎంతోమంది దివ్యాంగులైన అంధులు, మూగ చెవిటితో పాటు ఇతర దివాంగులు కొరకు పోలీస్ కమిషనర్ ఆలోచన మేరకు మన విశాఖ నగరంలో రాష్ట్రంలోనే మొదటిసారిగా దిశ దివ్యాంగ్ సురక్ష అనే వినూతనమైన యాప్ ను ప్రవేశపెట్టి నగరంలోని ఎంతోమందిని రక్షించేందుకు పూనుకున్నారని కొనియాడారు. నగర పరిధిలో ఆపదలో ఉన్నట్లయితే దిగువ ఫోన్ నెంబర్‌కు 7337324466 ఫోన్ చేసినట్లయితే క్షణాలలో పోలీసులు వారిని రక్షించేందుకు చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల కొరకు దిశా యాప్‌ను ప్రవేశపెట్టి ఎంతో మందిని ప్రాణమానలను రక్షించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం సురక్ష ప్రోగ్రామ్, సిడిని నగర మేయర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

### దివ్యాంగుల కోసం పోలీసు శాఖ తరపున దిశ దివ్యాంగ్ సురక్ష : పోలీస్ కమిషనర్ రవిశంకర్

విశాఖ పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ మాట్లాడుతూ తాను పోలీసు ఉద్యోగంలోకి రాక ముందు ఒక హాస్పిటల్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్న రోజుల్లో ఒక మహిళ కేసు షీట్ తీసుకువచ్చిందన్నారు. తాను ఆమె సమస్య ఏమిటో చెప్పమని అడుగగా ఆమె ఎటువంటి సమాధానం చెప్పకపోవడంతో తాను కోప్పడటంతో ఆమె బయటకు వెళ్లిపోగా నర్స్ వెంటనే వచ్చి ఆమెకు చెవుడు ఉంది అందుకే మీకు ఎటువంటి సమాధానం చెప్పలేదు అని అనడంతో తాను చాలా బాధపడ్డానాని పేర్కొన్నారు. అప్పుడే వారికోసం నేను ఏదో ఒకటి చేయాలి అని, అది ఈ రోజుకు సాధ్యం అయినందుకు తాను చాలా గర్వపడుతున్నానన్నారు. అందుకోసమే డిసెంబర్ 3న జరిగే ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలో ఉండే దివ్యాంగుల కోసం పోలీసు శాఖ తరపున వారికి ఏమైనా చేయాలని అని అనుకున్నప్పుడు వచ్చిన ఆలోచనే ఈ దిశ -దివ్యాంగ్ సురక్ష అన్నారు. అదేవిధంగా అందరి కోసం ప్రత్యేకంగా ఒక హెల్ప్ లైన్ నంబర్ ఎలా ఉందో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఒక హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని అందుల కోసం 7337324466, చెవిటి, మూగ వారి కోసం 7337434422 హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ నంబర్లకు ఫోన్ చేసి వారి సమస్యను వారి సైన్ లాంగ్వేజ్ తో తెలియజేస్తే, కంట్రోల్ రూమ్ నందు వారి భాషను అర్థం చేసుకునే ముగ్గురు నిపుణులను ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. వారు పోలీసులకు ఆ సమాచారాన్ని ఇచ్చిన వెంటనే ఫోన్ చేసిన వారి లొకేషన్‌కు దగ్గరలో ఉండే పోలీసులు వెళ్లి సహాయం అందించడం జరుగుతుందన్నారు. అదేవిదంగా గతంలో జరిగిన నేరాలు వివరాలు పరిశీలించినప్పుడు ఈ దివ్యంగుల పైన కూడా చాలా నేరాలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అందులో ముఖ్యంగా అనుమానాస్పదంగా మరణించడం, చిన్న పిల్లలపై అత్యాచారం జరిగిన ఘటనలు, కొందరు రోడ్డు ప్రమాదాల బారిన పడినట్లుగా తెలిసిందన్నారు. వచ్చే ఏడాది ఇదే రోజున దివ్యంగులకు సేవలందించిన పోలీసులు అవార్డులను అందజేస్తామని చెప్పారు.

### దివ్యాంగులు దిశ దివ్యాంగ్ సురక్ష యాప్‌ను ఉపయోగించుకోవాలి : పలువురు వక్తలు

అంధుల గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ నగర సీపీ దివ్యాంగుల పరిస్థితులు అర్థం చేసుకొని ప్రత్యేక శ్రద్ద కనబరచి ప్రత్యేకముగా దివ్యంగుల బాధితుల కోసం యాప్‌ను అందుబాటులో ఉంచడం వికలాంగులు అందరూ హర్షించదగ్గ విషయం అని తెలిపారు. పి.లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ మనందరంపై నెంబరును మన సమస్యలకు ఉపయోగించుకోవాలని, అదేవిధముగా సమాజంలో ఎక్కడైనా ఏ ప్రమాదం జరిగినా, ఏ ఇతర ఎమర్జెన్సీ సమయంలోనైన పై వెసులుబాటు వినియోగించాలని తెలిపారు, సమగ్ర శిక్షా అభియాన్, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో మానసికముగా, శారీరకముగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొనే దివ్యాంగుల పట్ల ఏంతో ఆలోచన చేసి ఈ హెల్ప్ లైన్ నంబర్లను అందించి, వారికి అన్ని విధాలా భద్రత కల్పిస్తున్న సీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డీ.సీ.పీ-1. శ్రీనివాసరావు ముగింపు వ్యాఖ్యలు మాట్లాడుతూ కార్యక్రమం నందు పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-2 కె.ఆనంద రెడ్డి, డిసిపి జి.నాగన్న, ఎన్‌జీఓలు, డీఈఓ చంద్రకళ పలు దివ్యాంగుల పాఠశాలల విద్యార్థులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా వైఎస్ జగన్ అన్న ప్రభుత్వం.. ముస్లింలకు అండగా ఉంటాం : ఎంపీ సత్యవతి



నక్కపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

దేశంలోనే అభివృద్ధి చేసే విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఒక చిరునామాని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి అన్నారు. ముస్లింల అభివృద్ధి కోసం మండలంలోని పెద్దదొడ్డిగళ్ళులో గ్రామం నుంచి 24 లక్షలతో తన నిధులతో ఏర్పాటుచేసిన కబరస్థాన్ వరకు సిసి రోడ్డును పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎంపీ సత్యవతి విష్ణు మూర్తి, ఎమ్మెల్యే గొల్ల బాబురావులకు మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో సర్పంచ్ గొర్ల విజయలక్ష్మి, నాగప్పలరాజు, ఎంపీటీసీ గొర్ల దుర్గ, మైనార్టీ నాయకులు సుభానిల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేసింది అనేది ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకొనే విధంగా ఆ గ్రామంలో వారు కలదుటే వివరాలు తెలియజేస్తూ భవిష్యత్తు తరానికి జగన్మోహన్ రెడ్డి ఎందుకు ఈ రాష్ట్రానికి కావాలి అనేది తెలియజేస్తూ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేటట్లు కార్యక్రమాన్ని రూపొందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు మాత గురునాథరావు, జడ్పిటిసి గోసల కాసులమ్మ, పెద్ద బోదిగల్లం సర్పంచ్ మున్నిషా బేగం, వైకాపా నాయకులు గొర్ల గోవిందు గొర్ల బాబురావు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, మైనారిటీ నాయకులు జిల్లా పార్టీ కార్యదర్శి లోడగల చందర్రావు, అల్లు రమణతోపాటు నాయకులు, అధికారులు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, వర్క్ ఇన్స్‌పెక్టర్ నాగేంద్ర ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ సీఎంగా జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం



విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ సీఎంగా జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో జీవీఎంసీ భీమిలి జోన్ మూడో వార్డు క్రిష్ణ కాలనీ సచివాలయ పరిధి గొల్లలపాలెంలో నిర్వహించారు. కార్యక్రమానికి భీమిలి శాసనసభ్యులు మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ హాజరు అయ్యారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కార్యక్రమంలో పాల్గొని స్వయంగా లబ్ధిదారుల నుంచి గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి ఎలాంటి తేడా ఉంది అని పరిశీలన చేయాలని నెరవేర్చారని మరల జగనే సీఎం అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేదరికం తగ్గుతుందని భవిష్యత్తులో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వంలో పాలనలో ప్రతి ఇంట్లో లబ్ధి పొందారని ప్రతి వాలంటరీ ద్వారా ఆ యాభై కుటుంబాలకి కనీసం మొత్తంగా లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని వివరించారు. సచివాలయం కన్వీనర్స్ కొంద్రు రామసూరప్పుడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, అనపర్తి సూర్య ప్రకాష్ 3వ వార్డ్ అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, వార్డ్ నాయకులు కదిరి ఎల్లజి, వాసుపిల్లి కొండబాబు, మైలపిల్లి లక్ష్మణరావు, వాసుపిల్లి ఎల్లజి రావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, ఎర్నింటి. అచ్చిబాబు, యేచర్ల హరి, కోంకి వెంకటేష్, ప్రగడ చంటి, వాలంటీర్లు పాల్గొన్నారు.



మండలంలోని చిన్న దొడ్డిగల్లు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఎగురవేసి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఎగురువేసి అభివృద్ధి కార్యక్రమాలు బోర్డును ఆవిష్కరించిన దృశ్యం... జడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ జి.చంద్రరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు తోట సత్తిబాబు, బచ్చల రాజు, పార్టీ నాయకులు సురకాసులు గోవిందు, గొర్ల బాబురావుతో పాటు పలువురు ఉన్నారు. -నక్కపల్లి, ప్రభాతవార్త

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ



అరకులోయ, డిసెంబర్ 1, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశా లలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్ డా.కే.భరత్ కుమార్ నాయక్, డా.సిహెచ్. రామకృష్ణలు మాట్లాడుతూ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి పర్యవేక్షణలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగిస్తూ ర్యాలీని నడిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డా.కే.పుష్ప రాజు, పట్టాసి చలపతి ఐక్యుఏసి కోఆర్డినేటర్ డా.పి.కొండ బాబు అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి.సుందరిరాణి, ఎస్.రాజు, బి.లచ్చన్న, ఎస్.అప్పారావు, వి.కామేశ్వరరావు, ఎస్ అన్నపూర్ణ, జి సంధ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 16న హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం

మునగపాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ప్రతీ గ్రామంలో హిందూధర్మంలోని కళలను ప్రదర్శించే వారిని అందరినీ మండల కేంద్రంలోని ఒక చోటి చేర్చి వారి వారి కళలను ప్రదర్శించటం, ఆ కళాకారులను సత్కరించుకోవటం జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చేలా చూడాలని సమరసతా సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బి.వి.రమణ అన్నారు. మండల కేంద్రమైన మునగపాక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ధనుర్మాస మేలుకొపులు ప్రతీ సంవత్సరం జరిగే గ్రామాలే కాకుండా జరగని గ్రామాల్లో కూడా ప్రారంభించే విదంగా ప్రయత్నం చేసి ప్రతీ గ్రామంలో జరిగేలా చూడాలన్నారు. ప్రతీ గ్రామంలో మన ధర్మానికి దూరమైన వారిని గుర్తించాలని, వారిని మన ధర్మానికి దగ్గర చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి అప్పారావు, మండల కన్వీనర్ ఆడారి లక్ష్మణరావు, కో-కన్వీనర్ కొణతాల వెంకటరావు, మొల్లేటి సత్యన్నారాయణ, పెంటకోట శ్రీరామమూర్తి, తేలు నూకరాజు, శివ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలి



మునగపాక, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్య నారాయణ అన్నారు. మండల కేంద్రమైన మునగపాకలో స్థానిక ఎస్సీ కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారని, నిరుద్యోగులకు నెలకు నిరుద్యోగ భృతి కింద రూ.3వేల ఆర్థిక సాయం అందిస్తారని అన్నారు.బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లా పరిధిలో కల్పిస్తారని అన్నారు.దీపం పథకం కింద ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మినీ మహానాడులో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అమలు కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరారు. గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, టిడిపి సీనియర్ నాయకులు డొక్కా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావుకు పార్థివదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి బాలరాజు

నర్సీపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన వీరమాచినేని శ్రీనివాస రావు పార్థవదేహాన్ని మాజీ మంత్రి పసుపులేటి బాల రాజు సందర్శించారు. ఆయన పార్థవదేహానికి నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలరాజు శ్రీనివాసరావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం వైసిపికి తీరని లోటన్నారు.



## సీఎం జగన్ ను కలిసిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జగన్‌ను కలిసి నియోజకవర్గంలోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు.

## పోస్టల్ ద్వారా... ప్రమాద బీమా చెక్కు పంపిణీ

గొలుగొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన చింతల గోవింద్ కుటుంబానికి పోస్టల్ ఇన్సూరెన్స్ ద్వారా 10 లక్షల బీమా చెక్కును జడ్పీటీసీ సుర్ల వెంకటగిరి బాబు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. జీడిమల్లో పోస్టల్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ చెక్కును గోవింద్ భార్య పిల్లలకు అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు. కొన్ని నెలల క్రితం గేదెలు కాస్తు ఉండగా ప్రమాదవశాస్తు కాలువలో పడి గోవింద్ మృతిచెందారు. అయితే గోవింద్ పోస్టల్ బీమా తీసుకోవడంతో కుటుంబానికి పది లక్షల రూపాయలు వచ్చాయని అన్నారు. పోస్టల్ ద్వారా ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తుందని ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ కోరారు. అనంతరం పోస్టల్ అధికారులు ఏడి విశాఖపట్నం రాజేష్ లీగల్ మేనేజర్ గంగాధర్, మేనేజర్ శ్రీదేవి మాట్లాడుతూ పోస్టల్ ద్వారా అనేక రకాలైన బీమా సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. 399 రూపాయలతో 10 లక్షల ప్రమాద బీమా కుటుంబానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నర్సీపట్నం ఏరియా మేనేజర్ రవికుమార్, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 16న హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం

మునగపాక, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ప్రతీ గ్రామంలో హిందూధర్మంలోని కళలను ప్రదర్శించే వారిని అందరిని మండల కేంద్రంలోని ఒక చోటి చేర్చి వారి వారి కళలను ప్రదర్శించటం, ఆ కళాకారులను సత్కరించుకోవటం జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చేలా చూడాలని సమరసతా సేవా ఫౌండేషన్ సబ్ డివిజన్ కన్వీనర్ బి.వి రమణ అన్నారు. మండల కేంద్రమైన మునగపాక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ధనుర్మాస మేలుకొపులు ప్రతీ సంవత్సరం జరిగే గ్రామాలే కాకుండా జరగని గ్రామాల్లో కూడా ప్రారంభించే విదంగా ప్రయత్నం చేసి ప్రతీ గ్రామంలో జరిగేలా చూడాలన్నారు. ప్రతీ గ్రామంలో మన ధర్మానికి దూరమైన వారిని గుర్తించాలని, వారిని మన ధర్మానికి దగ్గర చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి అప్పారావు, మండల కన్వీనర్ ఆడారి లక్ష్మణరావు, కో కన్వీనర్ కొణతాల వెంకటరావు, మొల్లేటి సత్యన్నారాయణ, పెంటకోట శ్రీరామమూర్తి, తేలు నూకరాజు, శివ, శేషు తదితరులు పాల్గొన్నారు.




## రోగులకు పాలు రొట్టెలు పంపిణీ..

నక్కపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా మండలంలోని గుడిచర్ల పిహెచ్‌సి వద్ద శుక్రవారం రోగులకు పాలు రొట్టెలు నల్లల దొరబాబు నాయకత్వంలో పంపిణీ చేశారు.



ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన 51వ వార్డు టీడీపీ సీనియర్ లీడర్ సనపల కీర్తి, మహిళా నాయకురాలు బి. లలిత తదితరులు తెలిపారు. (మాధవధార, ప్రభాతవార్త)

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : నర్సీపట్నం ఎంపిడిఒ జయమాధవి



నర్సీపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎంపిడిఒ జయమాధవి కోరారు. శుక్రవారం నర్సీపట్నం మండలం ఓ.ఎల్. పురం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అన్ని పార్టీల వారికి సంక్షేమ కార్యక్రమాలు : కొంగసింగిలో మళ్లీ జగనన్న కావాలి

గొలుగొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త



అన్ని పార్టీల వారికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మండల పార్టీ ఎంపీపీ గజ్జల మణికుమారి అన్నారు. కొంగసింగి లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ పాల్గొని జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ఇంటింటా వివరించారు. పంచాయతీలో గడిచిన నాలుగు నెలలు జరిగిన అభివృద్ధి ప్రజా సంక్షేమంపై ప్రతి ఇంటికి గ్రామ వాలంటీర్లు గృహసారథులు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటివరకు పంచాయతీలో సంక్షేమ పథకాలు ద్వారా అర్హులకు లబ్ధి చేకూరిందని అన్నారు. అలాగే అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హత ఒకటే కోలమానంగా పథకాలను నేరుగా లబ్ధిదారులకే చేరేలా కార్యక్రమాల రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, పత్తి రమణ, శివరాజు సత్యనారాయణ, కార్యదర్శి కుమార్‌తో పాటు ముఖ్య నాయకులు, గ్రామ వాలంటీర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా ప్రతిభ వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా :

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు,డిసెంబర్1,ప్రభాతవార్త

యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్న లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించడంలో భాగంగా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలను ఇతర రాజకీయ ప్రజాప్రతినిధులతో ఆడి శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన మరో అద్భుత కార్యక్రమం ఆడదాం ఆంధ్రా అని అన్నారు. డిసెంబర్ 15 తేదీ నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు దాదాపు 50 రోజులపాటు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు జరగబోతున్నాయని చెప్పారు. ఆడుదాం ఆంధ్రా లో భాగంగా ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఈ ఐదు రకాల క్రీడలను ఇందులో ఆడుతున్నట్లు తెలిపారు. ప్రతి సచివాలయం వారిగా ఆడదాం ఆంధ్రా కు రిజిస్ట్రేషన్లు జరిగాయని ఈనెల 15 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఇప్పటి వరకు పాడేరులో 508 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆమె వెల్లడించారు. 15 సం.లు దాటిన ప్రతి ఒక్కరూ ఆడుదాం ఆంధ్రా కు అర్హులేనని పేర్కొన్నారు. ఏ ముఖ్యమంత్రి భారతదేశంలో క్రీడలను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమం రూపొందించాలనే ఆలోచన కూడా ఎవరూ చేయలేకపోయారన్నారు. గిరిజన ప్రాంత యువత ఎక్కువగా వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడలు ఆడుతూ ఉండడం చూస్తున్నామని వీరికి ఆడుదాం ఆంధ్రా ఓ సదా అవకాశమని చెప్పారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సంతోషాన్నిస్తాయని తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కు సంబంధించిన క్రీడా కిట్లు చాలా నాణ్యతతో కూడుకొని ఉన్నాయని ఇవి ప్రతి సచివాలయం వారిగా అందజేయబోతున్నట్లుగా ఆమె తెలిపారు. హుకుంపేటకు చెందిన రవళి అందథుల క్రికెట్ విభాగంలో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విషయాన్ని గుర్తు చేస్తూ అటువంటి ప్రతిభావంతులు అనేకమంది ఉన్నారని వారందరినీ వెలికి తీసేందుకు ఆడదాం ఆంధ్రా ఒక వేదిక అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వాహిచాలని స్పోర్ట్స్ అథారిటీ వాటికి ఆమె ఆదేశించారు. పాడేరు ఎంపీడీఓ సాయి నవీన్, ఎంపీపీ సొన్నారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, పార్టీ మండల ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, జిల్లా పంచాయతీరాజ్ కమిటీ అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, జెసిఎస్ మండల కన్వీనర్ పలాసి కోటిబాబు సర్పంచ్‌లు వంతల రాంబాబు, సన్నిబాబు, వంతల బొంజి బాబు, పాంగి రాంబాబు, సోమెలి లక్ష్మణరావు, గిన్నెలు అప్పలకొండ బాబు, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు, కె నరసింహమూర్తి, దూసరి సన్యాసిరావు, మీనకుమారి, చిట్టెమ్మ, పలాసి రాజేశ్వరరావు, మందిరి సుబ్బమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు ఈశ్వరరావు, పలాసి రామారావు, లక్ష్మీ కొండమ్మ, ఊర్వశి రాణి, నాగేంద్ర, రమణ పాల్గొన్నారు.

## కోట్లగరువులో ఆంధ్రప్రదేశ్‌కి మరల జగనే ఎందుకు కావాలనే

పాడేరు,నవంబర్1,ప్రభాతవార్త



పాడేరు మండలం వంతాడపల్లి సచివాయం పరిధి లో కోట్లగరువు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి మరల జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు ప్రదర్శన బోర్డు ఆవిష్కరణ చేసారు. పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, స్థానిక సర్పంచ్ మాదెల రమణమ్మ, ఎఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, పంచాయితీ రాజ్ విభాగ అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు, మాజీ ఎంపిపి సోనారి రమణమూర్తి, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వనుగు బసవన్నదొర, జిల్లా కార్య వర్గ సభ్యులు సిరగం దశమూర్తి, సర్పంచులు వంతాల రాంబాబు, కుర్రబోయిన సన్నిబాబు, గొల్లోరి నీలకంఠం, మండల ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, కన్వీనర్ మాదెల ప్రసాద్, సీనియర్ నాయకులు దూసురు గంగరాజు, తూపురు గంగరాజు, మాదెల కొండబాబు, రాజేష్, కామేశ్వరరావు, ఈశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాడేరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

పాడేరు,డిసెంబర్1,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్, జువాలజీ విభాగం వారు ఎయిడ్స్‌పై అవగాహన సదస్సును, అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. కళాశాల నుండి కొత్త కాంప్లెక్స్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించి సర్కిల్ చుట్టూ మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ విభాగం అధిపతి, ఎన్ఎస్ఎస్ పిఓ డా.వి రమేష్ బాబు, జువాలజీ విభాగం అధిపతి మరియు ఎన్ఎస్ పిఓ పి రమేష్ కుమార్ ఎన్ఎస్ పిఓ జి గౌరీ శంకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ గురించి దత్తత గ్రామాల్లో విద్యార్థులు అవగాహన కలిగించాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల తహశీల్దార్ వి త్రినాథ్ నాయుడు, రెవెన్యూ సిబ్బంది కళాశాల ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు, కెమిస్ట్రీ విభాగం అధిపతి ఎన్ఎస్ పిఓ సి అనిత శంకర్రావు కొట్టం నాయుడు పిడి ప్రసాద్ నాయుడు అచ్యుత రావు ధర్మారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వయం శుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు మన దరికి చేరవు

### ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

పీఎం పాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త



5వ వార్డ్ పరిధి శివశక్తి నగర్ కాలనీలో జివిఎంసి మలేరియా డిపార్ట్మెంట్ ఇన్‌స్పెక్టర్ మంగ రాజు ఆధ్వర్యంలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న 5వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ ప్రజలందరూ స్వయం శుభ్రత పాటించాలని, అలా పాటించడం వలన ఎలాంటి అంటువ్యాధులు మన దరికి చేరవని తెలియజేశారు. ముఖ్యంగా మన ఇంట్లో నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పూల కుండీల్లో, ఫ్రిడ్జ్ వెనకవైపు మరియు మనం నిత్యం వాడే పాత్రల్లో, నీటి డ్రమ్ముల్లోనూ, వాహనాల టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని,డెంగ్యూ, మలేరియా వ్యాధులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కార్పొరేటర్ వార్డులో పర్యటించి పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే సంబంధిత అధికారుల ద్వారా ఆ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, కాలనీ పెద్దలు సరస్వతి, నారాయణరావు, అన్నేపు రమణమూర్తి, జీవీఎంసీ మలేరియా డిపార్ట్మెంట్ మేరీ మనీ, నాయుడు, రాధిక, వాసు శానటరీ ఇన్‌స్పెక్టర్ సంతోష్, సచివాలయ సిబ్బంది లోకేష్, హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు,జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి ఎంపికయిన చిన్నారులను అభినందించిన డి.ఈ.వో



నక్కపల్లి, డిసెంబరు 1, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరిగిన సైన్స్ కాంగ్రెస్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికయి తమ సత్తా చాటిన స్థానిక హైస్కూల్ విద్యార్థులను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటలక్ష్మమ్మ తన కార్యాలయంలో అభినందించారు. అనకాపల్లి జిల్లాను జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయి మంచి పేరు తీసుకుని రావడం ఒక శుభ పరిణామంగా ఆమె ప్రశంసించారు. జాతీయ స్థాయిలో కూడా తన సత్తా చూపాలని ఆకాంక్ష ను ఆమె వ్యక్తం చేశారు. సైన్స్ ప్రాజెక్టుల రూపకల్పనలు,సరికొత్త ఆవిష్కరణల ఆలోచనలను చిన్నారులలో తీసుకువచ్చి. కార్యరూపం దాల్చేలా నిరంతరం ప్రోత్సహిస్తున్న సైన్స్ ఉపాధ్యాయురాలు జి.సుమబిందును డి.ఈ.వో వెంకటలక్ష్మమ్మ ప్రత్యేకంగా అభినందించారు.

## పెద్ద తీనార్లలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

నక్కపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్ర మంపై పెద్దఎత్తున శుక్రవారం ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు నాయకత్వంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఇంటికి వెళ్లి మీ భవిష్యత్తుకి మేము గ్యారెంటీ అంటూ చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ 2024లో ముఖ్యమంత్రిగా చూసేటట్టు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆ ఏరియా బాధ్యులు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ముందుగా బూత్ ఇంచార్జ్‌లతో సమావేశం ఏర్పాటు ఏర్పాటుచేసి ప్రతి బూత్ ఇన్చార్జిలు 40 కుటుంబలకు ఆన్లైన్ సర్వే చేసి బాబు స్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం ప్రజల్లో తీసుకెళ్లమని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ, దొరబాబు ,మడత రాంబాబు, సత్యం పాల్గొన్నారు.

## నక్కపల్లిలో గణేష్‌కు స్వాగతం..



నక్కపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రానికి 2024లో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ రావికమతం మండలం జెడ్ కొత్తపట్నం గ్రామానికి చెందిన గాలి గణేష్ చేపట్టిన పాదయాత్ర నక్కపల్లికి చేరుకోవడంతో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో శుక్రవారం ఉదయం నక్కపల్లికి చేరడంతో స్వాగతం పలికి అభినందించారు. వైఎస్ కుటుంబ వీరాభిమాని 2024లో జగన్ మళ్ళీ సిఎం కావాలంటూ అనకాపల్లి నుంచి తిరుమల పాదయాత్ర చేస్తున్నాడు సుమారు 800 కిలో మీటర్లు పాదయాత్ర చేసి డిసెంబర్ 21 నాటికీ తిరుమల చేరు కుంటానని గణేష్ తెలిపారు. గతం లో గణేష్ 5 పర్యాయములుగా వైఎస్ కోసం ఆయన చేసిన సేవలకి గుర్తుగా విశాఖ నుంచి ఇడుపుల పాయ పాదయాత్ర చేశాడు. గణేష్ పాదయాత్ర ఎంత సాహసం తో కూడుకున్నదని వీసం అన్నారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు మధు వర్మ సాగి నారాయణ మూర్తి రాజు, ఎల్లేటి సత్యనారాయణ, అల్లాడ కొండబాబు తదితరులు ఉన్నారు.



## సజ్జలను కలిసిన వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని శుక్రవారం ఉదయం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంలో పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టి తీసుకెళ్లారు. అనంతరం రోడ్డు భవనాల శాఖ మాత్యులు దాడిశెట్టి రాజా, సంక్షేమ శాఖ మాత్యులు మెరుగు నాగార్జునలను ఈ సందర్భంగా కలిశారు పలు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు.

## ఘనంగా గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు పేదలకు దుప్పట్లు పంపిణీ

నక్కపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు గుంటా శ్రీనివాసరావు జన్మదినోత్సవ సందర్భంగా మండలం లోని అభిమానులు పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ యువ నాయకుడు మీగడ సత్యనారాయణమూర్తి నాయకత్వంలో ముందుగా ఆలయం లో ప్రత్యేక పూజలు గోత్రనామాలతో నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా సత్తిబాబు ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో 150 మంది పేదలకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, మాజీ ఉప్మాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, బాబ్జి రాజు, మెరుగు నాగేష్, మాజీ అధికారి ప్రతినిధి కర్రి వెంకట సత్యనారాయణ లు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రాజకీయాల్లోని చరిత్ర కలిగిన నాయకుడు గంటా శ్రీనివాసరావు అని ఉమ్మడి జిల్లాలో ఎంపీగా ఎమ్మెల్యేగా గెలుపుల తప్ప ఓటమి ఎరుగని నాయకుడని మంత్రిగా జిల్లాకు సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లల దొరబాబు, మడత రాంబాబు, తోలేటి శ్రీను, ఓసుపల్లి సత్యం, కోసూరి శ్రీను( సెల్ )తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

పీఎం పాలెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంనందు జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డా.ఎ. మల్లికార్జున, ఐఎఎస్ వారి అధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం కలెక్టర్ వారి కార్యాలయం నుండి డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ నందు డా.అశోక్, సూపరింటెండెంట్, వారు, డా.పూర్ణేంద్ర బాబు, బి.నాగేశ్వర రావు, డెమో వారు, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఏపిఎస్ఎసిఎస్ అనుబంధంగా పని చేస్తున్న నెజిఓస్ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కూడలిలో మానవహారంగా ఏర్పడి హెచ్‌వి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డా.ఎ.మల్లికార్జున, ఐఎఎస్ వారు ఎయిడ్స్ సోకిన పిల్లలతో అల్పహా రం చేస్తూ, ప్రతీ పిల్లలను ఆత్మీయంగా పలకరించారు. జిల్లా అధికారులు కూడా ఈ అల్పాహారంలో పాల్గొన్నారు. తదుపరి జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు జరిగే సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ డా.ఎ.మల్లికార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, సీనియర్ సివిల్ జడ్జ్ శేషమ్మ, ఇతర జిల్లా ముఖ్య అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారు మాట్లాడుతూ హెచ్‌ఐవి సోకిన పిల్లలకు వివక్షతతో చూడవద్దని కోరారు. వారి ఆరోగ్యం కోసం మంచి అదనపు పౌష్టికాహారం అందచేయాలని ఉద్దేశ్యంతో 116 మంది హెచ్‌ఐవి సోకిన పిల్లలకు ప్రతీ నెలా ఒక్కొక్కరికి రూ.700లు విలువ గల పౌష్టికాహారం ఒక సంవత్సరం పాటు ప్రతీ నెలా ఇవ్వటానికి నిర్ణయించారు. ఈరోజు 50 మంది పిల్లలకు తన చేతుల మీద పౌష్టికాహారం అందచేశారు. ఇందుకు గాను సంజీవని నిధి అనే నిధి ఏర్పాటు చేసినట్లు తనను ఎవరైనా కలవటానికి వచ్చినట్లు ఐతే పుష్ప గుచ్చాలు మిఠాయిలు బదులుగా నిధికి ధనరూపంలో ఆర్థిక రూపంలో ధన సహాయం చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ సకాలంలో మందులు వాడి అత్మస్థైర్యంతో ఉండాలని కోరారు. డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు మాట్లాడుతూ వివిధ ఎన్‌జివోలు, ఆర్ట్ సిబ్బంది హెచ్‌ఐవి ఎయిడ్స్ బాధితులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందచేయాలని కోరారు. గర్భిణులు అనుమానం ఉన్నవారు హెచ్‌ఐవి, ఎయిడ్స్ టెస్ట్ తప్పనిసరిగా చేయించుకోవాలని,ఈ టెస్ట్ అన్ని ఆరోగ్య కేంద్రాలలోను ఉచితం గానే చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం అధికారి డా.పూర్ణేంద్రబాబు వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్, కేసులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తక్కువగా ఉన్నాయని, దీనికి కారణం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, డిఏపిసియు సిబ్బంది, ఎన్‌జివోలు, ఇతర శాఖల వారి సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహించటం వలన తగ్గాయని తెలియచేశారు. ఈ సమావేశంలో బి.నాగేశ్వర రావు, డెమో, శైలజ బద్రి, శ్రశి భూషణ్, శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ మేనేజర్, వైద్యులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, నాగభూషణం, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది, లెప్రసీ సిబ్బంది పాల్గొన్నారు.

## దారకొండలో ప్రపంచ ఎయిడ్స్ డే ర్యాలీ

### ఎయిడ్స్‌పై మరింత అవగాహన అవసరం : వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎయిడ్స్ నియంత్రణపై ప్రజల్లో మరింత అవగాహన కలిగి ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా దారకొండ గ్రామపంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్వచ్ఛంద సంస్థలతో పాటు మీడియా కూడా హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలని కోరారు. హెచ్‌ఐవీ బాధితులకు ప్రభుత్వపరంగా వైద్యసేవలు, ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఎయిడ్స్ కి నియంత్రణ ఒకటే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ పోతురాజు, పీహెచ్ ఎన్ రాణి, ఎం ఎల్ హెచ్ పి లోవ కుమారి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# పురందేశ్వరి అవగాహన పెంచుకోవాలి : విజయనగరం జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, డిసెంబరు 1 (ప్రభాతవార్త ప్రతినిధి)



రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అవగాహన పెంచుకుని మాట్లాడాలని విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) హితవు పలికారు. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన పురందేశ్వరి వైసీపీపై, జగన్ పాలనపై చేసిన విమర్శలకు సంబంధించిన అడిగిన ప్రశ్నకు చిన్న శ్రీను స్పందిస్తూ వైసీపీ నిర్వహిస్తున్న సామాజిక, సాధికార బస్సు యాత్ర గురించి కామెంట్ చేసే ముందు పురందేశ్వరి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అంశాలపై అవగాహన పెంచుకుని మాట్లాడాలని హితవు పలికారు. గత తెలుగుదేశం ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. జిల్లాకు చెందిన కిమిడి మృణాళినిని మంత్రి పదవి నుంచి తొలగించి ఆ పదవిని ఐదు వందల ఓట్లు కూడా లేని క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన బొబ్బిలి సుజయ్ కృష్ణ రంగారావుకు కట్టబెట్టిందని ఆక్షేపించారు. కానీ సామాజికతకు, సాధికారతకు సరైన నిర్వచనం చెప్పింది వైసీపీయేనని స్పష్టం చేశారు. ఇందుకు సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఉప ముఖ్యమంత్రులుగా చేయడమేనని ఈ సందర్భంగా చిన్న శ్రీను ఉదహరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుం దని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు విధులు, నిధులు కేటాయించడం అనేది కేంద్ర ప్రభుత్వం బాధ్యతన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా చేయాల్సింది చేస్తుందని, ఈ మాత్రం దానికి వైసీపీ ప్రభుత్వాన్ని స్టిక్కర్ల ప్రభుత్వంగా అభివర్ణించడం సమంజసం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విధంగా బీజేపీ పాలిత రాష్ట్రాలను కూడా పురందేశ్వరితో పాటు బీజేపీ నాయకులు ప్రశ్నించగలరా అని చిన్న శ్రీను ఈ సందర్భంగా సవాల్ చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 99 శాతం మేరకు అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఆ యా జిల్లాల్లో వైద్య కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, గిరిజన విశ్వ విద్యాలయాల ఏర్పాటు లాంటి అంశాలను చిన్న శ్రీను ఈ సందర్భంగా ఉదహరించారు. ఎవరెన్ని మాట్లాడినా, చెప్పినా 2019 ఎన్నికల ఫలితాలే 2024 ఎన్నికల్లో కూడా పునరావృతమవుతాయన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు.

# డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్రా : జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం,డిసెంబర్ 1 (ప్రభాతవార్త ప్రతినిధి)

"ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమాన్ని సీఎం జగన్ ఈనెల 15వ తేదీన లాంఛనంగా ప్రారంభించనున్నారని విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చెప్పారు. శుక్రవారం జిల్లా పరిషత సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్షేత్ర స్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో సీఎం జగన్ ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. డిసెంబరు 15వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి రెండవ తేదీ వరకూ ప్రభుత్వం రాష్ట్రంలోని పదిహేను వేల సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. పన్నెండు కోట్ల రూపాయల ప్రైజ్ మనీతో ఐదు విభాగాల్లో ( క్రికెట్, ఫుట్ బాల్, ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ ) క్రీడా పోటీలు నిర్వహిస్తామని, ఈమేరకు ఇప్పటికే రిజిస్ట్రేషన్లు కూడా ప్రారంభమయ్యాయని చిన్న శ్రీను వివరించారు. క్రీడాకారులంతా తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని కోరుతూ ఈ దిశగా కృషి చెయ్యాలని ఆయన ఈ సందర్భంగా పార్టీ వర్గాలకు, వలంటీర్లకు విజ్ఞప్తి చేశారు.

### త్వరలో విశాఖకు జగన్

సీఎం జగన్ త్వరలోనే విశాఖకు మకాం మార్చనున్నారని చిన్న శ్రీను పేర్కొన్నారు. ఈ దిశగా ఇప్పటికే విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయం తదితరాలు సిద్ధమయ్యాయన్నారు. ఉత్తరాంధ్రాను అభివృద్ధి చెయ్యాలనే సంకల్పంతో విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించిన సీఎం జగన్ ఇదే క్రమంలో తన నివాసాన్ని కూడా విశాఖకు మారుస్తున్నారని చెప్పారు. భోగాపురం విమానాశ్రయ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్న చిన్న శ్రీను త్వరలో ఇదే విషయాన్ని ప్రజలకు కూలంకషంగా తెలియచేస్తామని చెప్పారు.

### బస్సు యాత్రకు అనూహ్య స్పందన

పార్టీ చేపట్టిన సామాజిక, సాధికార బస్సు యాత్రకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించిందని, తాము ఊహించిన దాని కంటే ఎక్కువగా ప్రజలు ఆదరించారని చిన్న శ్రీను పేర్కొన్నారు. సీఎం జగన్ ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా, అంబేద్కర్, ఫూలే, అల్లూరి తదితర మహనీయుల రాజ్యాంగ స్ఫూర్తితో చేపట్టిన బస్సు యాత్ర ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలోని ఎనిమిది నియోజకవర్గాల్లో సక్సెస్‌ఫుల్‌గా సాగిందని, మిగిలిన చీపురుపల్లి, విజయనగరం నియోజకవర్గాల్లో కూడా త్వరలోనే బస్సు యాత్ర నిర్వహిస్తామని తెలిపారు.

## ఎయిడ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి : జె.సి అశోక్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీ మయూర్ జంక్షన్, ఆర్.అండ్.బి జంక్షన్ మీదుగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ముందుగా వ్యాధిని గుర్తించి వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడితే ఎయిడ్స్ ప్రాణంతకం కాదని తెలిపారు. జిల్లాలో 17 చోట్ల హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎయిడ్స్ ఫలితాల్లో రహస్యంగా ఉంచడం జరుగుతుందని అందువల్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో ఎస్‌కోట,రాజాం, బొబ్బిలిలో ఎక్కువగా ఎయిడ్స్ గ్రస్తులు ఉన్నారన్నారు. ఇతర జిల్లాతో పోలిస్తే మన జిల్లాలో తక్కువగానే వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్.బాస్కరరావు, ఎయిడ్స్ కంట్రోల్ అధికారిణి కె.రాణి, ఇతర అధికారులు, సిబ్బంది, ఎ.ఎన్.ఎంలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో పోస్టులు భర్తీ కోసం ఆన్‌లైన్‌లో తాత్కాలిక మెరిట్‌లిస్టు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్యకళాశాలలో ఐదు విభాగాల్లో పలు పోస్టుల్లో నియామకాలకు సంబంధించిన మెరిట్ జాబితాను ఆన్‌లైన్‌లో విజయనగరం జిల్లా వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు విజయనగరం ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ కె.పద్మలీల వెల్లడించారు. వైద్యశాఖడైరెక్టర్, జిల్లా సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు 20 విభాగాల్లో 63 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. దీనిలో భాగంగా సైక్రియారిటీ సోషల్‌వర్కర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నాషియన్, కార్డియాలజిటెక్నిషియన్, క్లినికల్ సైకాలజిస్టు, చైల్డ్ సైకాలజిస్టు తదితర ఐదు విభాగాలకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను హెచ్‌టిటి//విజయనగరం డాట్ ఏపి డాట్ జిఓవి డాట్ ఇన్, హెచ్‌టిటిపి// విజయనగరం ఎన్ఐసి డాట్ ఇన్ తదితర వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చనన్నారు. ఈ జాబితాలపై అభ్యంతరం ఉన్నట్లయితే ప్రిన్సిపాల్, ప్రభుత్వవైద్యకళాశాల విజయనగరం వారికి డిసెంబర్ 4వ తేదీలోగా కళాశాల పనిదినాల్లో తెలియజేయవచ్చనన్నారు.


## హెచ్ఐవి బాధితులు, ట్రాన్స్‌జెండర్స్‌తో సహపంక్తి భోజనం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

హెచ్ఐవి బాధితులను ట్రాన్స్‌జెండర్ల పట్ల ఆత్మ విశ్వాసం కల్పించేందుకు వైద్యఆరోగ్యశాఖ వినూత్న ప్రయత్నం చేసింది. సమాజంలో వివక్ష పోగోట్టి వారు కూడా సమాజంలో ఇతరులతో కలిసి జీవించేందుకు అనువైన పరిస్థితులు ఏర్పరిచే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఒక ప్రయత్నం చేపట్టింది. ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని లెట్ కమ్యూనిటస్‌లీడ్ అనే నినాదంతో ఏడాది నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లాలోని హెచ్ఐవి బాధితులు, ట్రాన్స్‌జెండర్లతో శుక్రవారం జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.బాస్కరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను, ట్రాన్స్‌జెండర్స్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సమాజంలో వారు కూడా ఒక భాగమేనని వారికి సమాజం తోడ్పటుతుందని తెలియజెప్పేందుకు ఈ ప్రయత్నమన్నారు. వారిలో ఆత్మవిశ్వాసం కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండహెచ్ఓ డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఆర్.అచ్యుతకుమారి, పాజిటివ్ సంస్థ ప్రతినిధి పద్మ, ట్రాన్స్‌జెండర్ల సంఘం అద్యక్షురాలు దవడ మీన, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు




విజయనగరం అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త

విజయనగరం నుంచి అయ్యప్పస్వామి సన్నిధి శబరిమలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు విజయనగరం ఆర్టీసీ ప్రజా రవాణాధికారి సి.హెచ్.అప్పలనారాయణ ఒక ప్రకటన విడుదల చేశారు. అయ్యప్పభక్తులకు శబరిమల యాత్రకు వారు కోరిన విధంగా బస్సులు నడపడతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పంచరామాలుగా పేరొందిన అమరావతిలో అమరేశ్వరుడు, పాలకొల్లులో క్షీర రామలింగేశ్వరుడు, బీమవరంలో సోమేశ్వరుడు, ద్రాక్షరామంలో బీమేశ్వరుడు, సామర్లకోటలో కోమరలింగేశ్వరుడు పుణ్యక్షేత్రాలు సందర్శించే విధంగా డిసెంబర్ 3,10వ తేదీలో సాయంత్రం విజయనగరం డిపో నుంచి బయలుదేరి మంగళవారం వేకువజామున తిరిగి విజయనగరం చేరుకుంటారన్నారు. పూర్తిగా బస్సును బుక్ చేసుకుని బృందాలుగా వెళ్ళే భక్తులు సౌకర్యార్థం వారి ఎక్కే ప్రదేశానికి బస్సును పంపుతామన్నారు. టిక్కెట్లు కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట ఎపిఎస్ ఆర్టీసీ ఆన్‌లైన్ డాట్ ఇన్ లాగిన్ చేసుకోవాలన్నారు. అలాగే దగ్గరలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అధికారులను కలవచ్చనన్నారు. మరిన్ని వివరాలకు 9959225620, 9494331213 ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు.

## ఓటర్ల వెరిఫికేషన్ పారదర్శకంగా చేపట్టాలి

విజయనగరం అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త



విజయనగరం నియోజకవర్గంలో ఓటర్ల వెరిఫికేషన్ పారదర్శకంగా చేపట్టాలని తెలుగుదేశంపార్టీ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు విజయనగరం ఆర్డీఓ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గ పరిధిలో మరణించిన వారి ఓట్లను తొలగించడంతో పాటు డబుల్ ఎంట్రీలు, వలస వెళ్ళిన వారి ఓట్లను కూడా పూర్తిగా తొలగించాలని కోరారు. టీడీపీ నగర, మండల అధ్యక్షులు ప్రసాదుల ప్రసాద్, బొద్దుల నర్సింగరావు పాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

గుమ్మలక్ష్మీపురం గ్రామదేవత అయిన శ్రీ వేపారమ్మ తల్లి విగ్రహాప్రతిష్ట వేడుకలు భక్తులు కోలాహలం మధ్య శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయం ముఖ ద్వారం నుంచి పెద్దఎత్తున మహిళలు పాల్గొని కళశాలతో డప్పువాయిద్యాలు నడుమ గ్రామంలోని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహం ప్రతిష్టించి పండ్లు, పూలు, పసుపు, కుంకుమ, గాజులు నూతన వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్దలతో గ్రామ ప్రజలు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహం ప్రతిష్టించి పండ్లు, పూలు, పసుపు, కుంకుమ, గాజులు నూతన వస్త్రాలు సమర్పించి భక్తి శ్రద్దలతో గ్రామ ప్రజలు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి చల్లదనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ వేడుకలను విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం గ్రామ సర్పంచ్ బి.గౌరీశంకరరావు, మండల ఉపాధ్యక్షుడు నిమ్మక శేఖర్ దన్యవాదాలు తెలిపారు.

## అభివృద్ధి సంక్షేమం సీఎం జగన్ లక్ష్యం: ఎమ్మెల్యే



శృంగవరపుకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజల సంక్షేమం సీఎం జగన్ లక్ష్యమని ఆ దిశగా పరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకటరమణపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 20 లక్షలతో రిటర్నింగ్‌వాల్, కల్వర్ట్ నిర్మాణాలకు సంబంధించి ఎమ్మెల్యే కడుబండి శంకుస్థాపన చేశారు. అనంతరం ముషిడిపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుతం వైసిపి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే తప్పా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. అదే వైసిపి ప్రభుత్వంలో రాష్టాభివృద్ధితో పాటు ఈఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల వైసిపి అధ్యక్షుడు మోపాడ కుమార్, సర్పంచ్ రామకోటి, ఎంపిటిసి రామచంద్రరావు, పిఎసిఎస్ ఛైర్మన్ సాధుబాబు, వైసిపి నాయకులు ఆవాల కృష్ణ, టి.సాంబరాజు, రాము, గణేష్, గంగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ నమోదు ప్రక్రియ పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త



ఎస్.కోట పట్టణంలో పలు ప్రాంతాల్లో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో బూత్‌లలో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్‌కు గ్యారంటీ నమోదు ప్రక్రియను నియోజకవర్గ టీటీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. నమోదు చేసుకున్న వారికి బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ నమోదు ప్రక్రియలో ఎస్.కోట నియోజకవర్గం రా ష్ట్రంలో 63స్థానంలోనూ, విశాఖ టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో మొదటి స్థానంలో ఉందని ఆమె తెలిపారు. ఈ విధంగా నిరంతరం కృషి చేస్తున్న క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జి అందరికీ పేరు పేరున అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే వాటిని మళ్ళీ చేర్పించాలని సూచించారు. ఈ నెల డిసెంబర్ 9వ తేదీన ఓటరులిస్టు ఫ్రీజ్ చేస్తారని అందువల్ల డ్రాఫ్ట్ నందు కొత్తగా వచ్చిన ఓటర్లు, తీసేసిన ఓటర్లు త్వరగా పూర్తి చేసి, కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కాపుగంటి శ్రీనివాసు, బూత్ కన్వీనర్లు మూలగపాక అప్పారావు, రొంగలి రమణ, బోనంగి జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైపిపి ఓటమే లక్ష్యంగా పని చేయాలి



శృంగవరపుకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త

ఎస్.కోట జనసేన ఇన్‌చార్జి వబ్బిన ఎస్.కోట–మంగళగిరిలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జనసేనపార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వబ్బిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వైసిపి పార్టీ ఓటమే లక్ష్యంగా పని చేయాలని పార్టీలో ఎటువంటి వర్గ బేదాలు లేకుండా జనసైనికులందరూ సమిష్టిగా పోరాడాలని అలాగే జనసేన టీడీపీ పార్టీల పొత్తులో భాగంగా ఇరువురు కలిసికట్టుగా కార్యక్రమాలు చేపట్టాలని పవన్ కల్యాణ్ సూచించారని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమని అందువల్ల ఇప్పటి నుంచే ప్రజల్లో బాగస్వాములు కావాలని పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారని వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నేతలు కొణిదల నాగబాబు, నాదెండ్ల మనోహర్, జనసేన జిల్లా పార్టీ ఇన్‌చార్జిలు, నియోజవకవర్గాల ఇన్‌చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి ఏడు లక్షలతో పాటు ఒకరికి ఉపాధి

కొత్తవలస, డిసెంబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని కంటకాపల్లి వద్ద ఉన్న శారద కర్మాగారంలో పని చేస్తున్న కార్మికుడు (29) ఆకస్మాత్తుగా ప్రాణాలు విడిచాడు. దీంతో స్థానిక గ్రామస్తులు, మృతుడు బంధువులు కంపెనీ ఎదురు పెద్ద ఎత్తున దర్నా నిర్వహించి శవాన్ని కదలకుండా అక్కడే ఉంచారు. దీంతో యాజమాన్యం, నాయకులు మధ్య చర్చలు జరిగాయి. ఈ చర్చలు సాయంత్రం వరకు జరిగిన తరువాత మృతుని కుటుంబానికి ఏడు లక్షలు రూపాయలు, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పిస్తున్నట్లు యాజమాన్య ప్రతినిధి శంకర్ తెలిపారు. ఈ చర్చల్లో యాజమాన్యం, ఎస్.కోట, కొత్తవలస సిఐలు, పోలీసులు నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న అంగన్వాడీల సమ్మెకు పిలుపు



రామభద్రపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఆరికతోట ప్రజలను మద్దతు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు బలస శ్రీనివాసరావు కోరారు. అంగన్వాడీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా పిల్లల అభివృద్ధి పథకానికి (ఐసిడిఎస్) తగిన నిధులు కేటాయించనందున ఇంకా పోషకాహారం లోపం కొనసాగుతుందన్నారు. గర్బిణీలు, బాలింతల ముఖాలను ఫోన్లో గుర్తించిన తరువాత పోషకాహారం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం షరతు విధించిందన్నారు. ఈ కారణంగా మహిళలు అంగన్వాడీ ఉద్యోగులు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీలు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుంచి జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని ఆరికతోట లబ్దిదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మెలకు పూర్తి మద్దతు ఇస్తామని బి.హేమ, ఎం.శ్రావణి, ఎం. చిన్నమ్మ, కె.గౌరీ, కె.రాధిక, తదితరులు మద్దతు తెలిపారు.

## రామతీర్ధంలో ఘనంగా సుందరకాండ పారాయణ

### సింహాచలం భగవద్రామానుజ బృందం నిర్వహణ -అలరించిన నృత్య ప్రదర్శన

నెల్లిమర్ల,డిసెంబరు 1 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో శ్రీరాముడి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం సింహాచలానికి చెందిన భగవద్రామానుజ దాస బృందం ప్రతినిధి కందాళ రాజగోపాలాచార్యులు (రాజా)ఆధ్వర్యంలో సుందర కాండ పారాయణ కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత దేవస్థానం అర్చకులు యధావిధిగా ఆలయంలో ప్రాత:కాలార్చన, బాలభోగం నిర్వహించారు. అలాగే సుందర కాండ హోమం, సుందర కాండ హవనం, అష్టకం హవనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్థాన మండపానికి సీతారాముల ఉత్సవ విగ్రహాలను వేంచేపు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు.ఈ సందర్భంగా భగవద్రామానుజ దాస బృందం ప్రతినిధి రాజగోపాలాచార్యులు, బృందం సభ్యులు సుందరకాండ పారాయణ ఘనంగా నిర్వహించారు. అలాగే అర్చకులతో కలిసి శ్రీరామ పట్టాభిషేకాన్ని నిర్వహించారు.పంచామృతాలతో అభిషేకాన్ని నిర్వహించారు. ఆనాడు పురాణాల ప్రకారం దేవతలు నాట్యం, నృత్యం చేయడంతో ఈ రోజు అదే విధంగా ఆ ఘట్టం సమయంలో నృత్య కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. నెల్లిమర్లకు చెందిన ప్రముఖ నృత్య కారిణి శిష్యురాళ్లు ధన్య, తనూష చేసిన నృత్యం అందర్ని ఆకట్టుకుంది. అలాగే విజయనగరం మెహెర్ బృందం గానాలాపన చేశారు. సుమారు ఆరు గంటల పాటు నిర్వహించిన ఈ పారాయణ, పట్టాభిషేక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమాలను దేవస్థానం ఇఓ బిహెచ్‌విఎస్ఎన్ కిషోర్‌కుమార్ పర్యవేక్షించగా ఆలయ అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణకుమార్, సుదర్శనం పవన్‌కుమార్, దాస బృందం ప్రతినిధి రాజగోపాలాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

## అవగాహనతో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ


పార్వతీపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త



అవగాహనతో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సాధ్యం అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.జగన్నాథరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్జీవో హోంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం జరుగుతోందని ఆయన చెప్పారు. సమాజమే నడిపించాలి శీర్షికన 2023 ప్రపంచ ఎయిడ్స్ రోజున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఎ.ఆర్.టి కేంద్రంలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున 391 మందికి పింఛను అందుతుందన్నారు. విద్యాశాఖ ద్వారా ఎన్.ఎస్.ఎస్ సహకారంతో కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమును ఏర్పాటు చేస్తూ యువతీ యువకులకు హెచ్ఐవి ఎయిడ్స్‌పై సంపూర్ణ అవగాహన పెంచడంతో పాటు స్వచ్ఛంద రక్తదానానికి ప్రోత్సహించడం జరుగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి.వాగ్దేవి, ఆర్.బి.ఎస్ ప్రాజెక్టు అధికారి డాక్టర్ దవళ బాస్కరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.వినోద్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి టి.జగన్మోహనరావు, ఐఎంఎ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యాళ్ళ వివేక్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ జిల్లా పర్యవేక్షకులు ఎస్.సాక్షి గోపాలరావు, నాన్ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు జి.వి.ఆర్.ఎస్.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై హింసను అరికట్టాలి : ఐద్వా

మక్కువ, డిసెంబర్ 1 ప్రభాతవార్త



మహిళలపై జరుగుతున్నటు వంటి హింస దాడులు అరికట్టాలని మహిళా హక్కుల మానవ హక్కులుగా పరిగణించాలని రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా మక్కువ మండలంలో రాజా జూనియర్ కళాశాలలో శుక్రవారం సదస్సు జరిగింది. సదస్సుకు ప్రిన్సిపాల్ మంగ అధ్యక్షత వహిస్తూ సదస్సులో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని ప్రతి విషయాన్ని చాలెంజ్‌గా తీసుకుని తనను తనను తాను నిపించుకోవాలని అన్నారు. శ్రామిక మహిళా సంఘ సిఐటియు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు సదస్సులో ఇందిరా మాట్లాడుతూ సమాజంలో మహిళాభివృద్ధికి, మహిళా విద్యా అవశ్యకతకు బాటలు వేసిన వ్యక్తి గురజాడ అప్పారావు అని అన్నారు. ఆ కాలంలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలైన వేదింపుల మీద చూసి చలించిపోయి తన కవిత రూపంలో కన్యాశుల్కం లాంటి కావ్యాన్ని రచించాడని అన్నారు. మహిళల అభివృద్ధి కేవలం విదయతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా సమాజం మార్పు అవసరమని ఆనాడే సూచించిన వ్యక్తి అని అన్నారు. సమాజం మార్పుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత కాలంలో మహిళల మీద అఘాయిత్యాలు విఫలమయ్యాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరచి మహిళల అభివృద్ధి కోసం కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చిన్నతనం నుంచి అభ్యుదయ భావాలతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ ఎం గంగులు, హెడ్ కానిస్టేబుల్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు.

## మహిళా సంఘాలు బలోపేతమే ధ్యేయంగా పని చేయాలి

గరివిడి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

మహిళా సంఘాలు బలోపేతానికి వైకిపి ఏపిఎం, సీసీలు అంకితభావంతో పని చేయాలని డిఆర్‌డిఎ, వైకెపి ప్రాజెక్టు డైరెక్టర కల్యాణ్ చక్రవర్తి స్పష్టం చేశారు. మెరకముడిదాం, గరివిడి, చీపురుపల్లి మండలాలపై వైఎస్సార్ క్రాంతి పదం ఏపీఎం, సిసివిఓఎలతో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు మహిళలు జీవన ప్రమాణాలు పెరిగేందుకు నిబద్ధతతో పని చేయాలని ఆయన సూచించారు. పిఎం ఈజిపి, పిఎంఎఫ్‌ఎంఈ ద్వారా యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. శ్రీనిది, పొదుపు అంతర్గత అప్ప ఇతర మార్గాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఆర్డీఎ ఎపిడికె సావిత్రి, ప్రాంతీయ సమన్వయకర్త బి.బంగారమ్మ, శ్రీనిధి ఏజీఎం, డిపిఎం ఫైనాన్స్ డిపిఎం చేయూత, డిపిఎం లైవ్ స్టాక్ డిపిఎం ఎల్.హెచ్, స్థానిక ఏపీఎం లోపింటి పద్మ, మూడు మండలాల ఎపిఎంలు సిసిలు పాల్గొన్నారు.



# ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు

**కొత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద 11వ వారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జరిపినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారం అమ్మకాల్లో భాగంగా అరటికాయలు 20 డజన్లు, అరటిపళ్లు 5 డజన్లు, టమోటా 30 కేజీలు, జునుముగు 10కేజీలు, కొర్రలు 2 కేజీలు, సామలు 2 కేజీలు, రాగులు 4 కేజీలు, బ్లాక్ రైస్ 2 కేజీలు, బ్లార్ రైస్ అటుకులు 1 కేజీ, బాస్మతి రైస్ 2 కేజీలు, రాగి బిస్కెట్లు 2 డబ్బాలు, చిరుధాన్యాల బిస్కెట్లు 2 డబ్బాలు, రైడ్ రైస్ 1 కేజీ అమ్మకాలు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్‌లు చిన్నమ్మి, రవి, పెంటయ్య, ఐసిఆర్‌పిలు రమణమ్మ, భూదేవి, శ్రీలత, ముఖలింగంలతో పాటు రైతు శాస్త్రవేత్త సుభాషిణి తదితరులు హాజరయ్యారు.

# మత్స్యకారులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

## సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు

**ఆమదాలవలస, నవంబర్ 1 ప్రభాతవార్త**



మత్స్యకారులను ఆదుకోవడమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని కట్టాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా గ్రామంలో ఉన్న చెరువులో చేప పిల్లలను సర్పంచ్ విడిచిపెట్టారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మత్స్యకారులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మత్స్యకారులకు ఫిష్ ఆంధ్ర, ఫిట్ ఆంధ్రా పేరుతో చేపల పెంపకాన్ని ప్రోత్సహకాలు అందజేసిందన్నారు. కూలీలను ఇతర రాష్ట్రాలకు వలసల పోకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

**వీరఘట్టం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన పనులను సద్వినియోగం చేసుకుని తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. శుక్రవారం మండలంలోని వండువ గ్రామంలో ఎపిఓ జి.సత్యంనాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పనులు లేక ఖాళీగా ఉండకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఉపాధి హామీ పథకంతో ప్రజలకు పనులు దొరకడమే కాకుండా గ్రామాలు కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ఆమె గుర్తుచేశారు. ఏపిఓ జి.సత్యంనాయుడు మాట్లాడుతూ వండువ గ్రామంలో 2024-25 సంవత్సరానికి గాను 48 పనులను గుర్తించడం జరిగిందని ఇందుకోసం కోటి 28 లక్షల రూపాయలు వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈపనుల్లో వేతనదారులు పాల్గొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిడతాన కళ్యాణి గోవిందరావు, ఇసి, టి.ఎ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఆదివాసీ కుటుంబాలకు రాయితీ ధరకే టార్పాలిన్లు అందజేయాలి

**కొత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



జిల్లాలో ఉన్న ఆదివాసీ కుటుంబాలందరికీ రాయితీ ధరకే టార్పాలిన్లు అందజేయాలని జిల్లా గిరిజన సంఘం డిమాండ్ చేసింది. జిల్లాలోని మందస, మెళియాపుట్టి, కంచిలి, సోంపేట, పాతపట్నం, కొత్తూరు, హిరమండలం, టెక్కలి వంటి గిరిజన మండలాల్లో ఈ ఏడాది వరి, ఇతర వ్యవసాయ పనులు కోసం ఇంజన్లు, మోటార్లు ద్వారా పండించుకున్న పరిస్థితి గిరిజన ప్రాంతాల్లో కనిపించిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు ఆశాజనకంగా లేకపోవడం వలన గిరిజనులు కరువు పరిస్థితులను తీవ్రంగా ఎదుర్కోవల్సి వచ్చిందన్నారు. కాస్తా వర్షాలు పడి పండిన ఆ పంటను కూడా కాపాడుకోవడానికి, తుపాన్లు, సుడిగుండాలు వంటి అకాల వర్షాలు కారణంగా పంటలను రక్షించుకోవడానికి రైతులు నరకయాతన పడవల్సి రావడంతో గిరిజన సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. కావున తక్షణమే పంటలు పండని గిరిజన ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి ఎకరానికి నష్టపరిహారం 25 వేలు చొప్పున చెల్లించాలని, కాస్తా కూస్తో పంటలు పండిన ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ గిరిజన రైతులకు రాయితీతో కూడిన టార్పాలిన్లు పంపిణీ చేయాలని జిల్లా గిరిజన సంఘం కోరింది. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు సంఘం నేతలతో పాటు మరికొన్ని గిరిజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**వీరఘట్టం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా రాష్ట్ర వ్యాప్త క్రీడా కార్యక్రమం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులకు సంబంధించిన పోస్టర్లను పాలకొండ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి శుక్రవారం మండలంలోని వండువ గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ క్రీడా కార్యక్రమంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ వంటి క్రీడలను నిర్వహించనున్నారన్నారు. అలాగే ఈ క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను కనుగొని వారిని పెద్ద వేదికకు పరిచయం చేయడం, క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఈ నెల 15 నుంచి ప్రారంభించి ఫిబ్రవరి 3వ తేదీతో ముగిస్తారన్నారు. ఈ ఆటలకు 15 సంవత్సరాలు పైబడిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్త్రీ మరియు పురుషులు సమీపంలో ఉన్న గ్రామ సచివాలయంలో లేదా 1902కు కాల్ చేసి నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాగవంశపు స్టేట్ కార్పోరేషన్ డైరెక్టర్ నల్లి శివప్రసాద్, పాలకొండ నగర పంచాయతీ కౌన్సిలర్ పల్లా భాను, పార్వతీపురం మన్యం జిల్లా డిఎస్‌డిఓ వెంకటేశ్వరరావు, స్కూల్స్ గేమ్స్ సెక్రటరీ డిటి గాంధీ, నియోజకవర్గ క్రీడా ఇన్‌చార్జ్ పుష్పనాధం, మండల క్రీడా ఇన్‌చార్జ్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మందరాడ పాఠశాలలో ఎయిడ్స్‌డే కార్యక్రమం

**సంతకవిటి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



మండలంలో మందరాడ ఎంపీపీ పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల చేత వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. రాంబాబు, ఎఎన్ఎం, ఆశవర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులందరికీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. ఎయిడ్స్ ఉన్న వారి పట్ల అభ్యంతరంగా ప్రవర్తించకూడదని తెలిపారు. మనం వారితో తిరిగినా, కలిసి ఉన్నా హెచ్ఐవి రాదని చెప్పడం జరిగింది. అలాగే సంతకవిటి, మామిడిపల్లి, కొండుగూడెం తదితర పాఠశాలలో ఎయిడ్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# ఏపీని నాలెడ్జ్, స్కిల్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

**అరసవిల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, స్కిల్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని రూపొందించిదని పేర్కొన్నారు. ఇరవై మిలియన్ల మంది నైపుణ్యం కలిగిన కార్మికులను తయారు చేయనున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్ (ఏపీఎస్ఎస్‌డిసి)తో అంతర్నిర్మిత భాగస్వామ్యంతో స్కిల్స్ క్యాస్కేడ్ ఎకోసిస్టమ్, రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన ఇన్‌స్టిట్యూట్‌లను పునరుద్దరించడం, పునరుజ్జీవింపజేయడంపై దృష్టి పెట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నంలో పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారని తెలిపారు. వాటిలో ఏపీ స్కిల్స్ యూనివర్స్ అప్లికేషన్స్ ఒకటన్నారు. స్కిల్స్ క్యాస్కేడ్ ఎకోసిస్టమ్ విద్యార్థులకు ఉపాధిని అందించే లక్ష్యంతో మార్కెట్ సంబంధిత పాఠ్యాంశాలను సెట్ చేయడం ద్వారా పారిశ్రామిక డిమాండ్‌కు సాంకేతిక, వృత్తి విద్యా పర్యావరణ వ్యవస్థను సమలేఖనం చేస్తుందని తెలిపారు.

# ఎపిఎస్ఎస్‌టిఎఫ్ నూతన కార్యవర్గాలు ఎన్నిక

**సంతబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ పాఠశాల సముదాయ స్థాయి సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల నూతన కార్యవర్గాలను సంతబొమ్మాళిలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కె.రాజేశ్వరరావు తెలిపారు. పాఠశాల సముదాయ స్థాయి అధ్యక్షులుగా కోట లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శిగా టి.చందనరావు, సంతబొమ్మాళి మండల అధ్యక్షులుగా కె.తవిటిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రొక్కం మురళీధర్ ఎన్నికయ్యారని అన్నారు.

# నివగాం జెడ్పీహెచ్‌లో ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు

**కొత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



మండలంలోని వంశధార నదీతీర గ్రామం నివగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎస్.నిర్మల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం, సిబ్బంది సంయుక్తంగా విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. విద్యార్థి దశలోనే ఎయిడ్స్‌పై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో ఎయిడ్స్‌పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు ఆమె ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్ హెచ్ఎం ఎస్.నిర్మల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్యాలు అధిగమించాలి : ఎంపీడీఓ

**వీరఘట్టం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



గృహనిర్మాణంలో లక్ష్యాలు అధిగమించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ వై.వెంకటరమణ ఇంజనీరింగ్ సహాయకులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ సహాకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలో 217 గృహాలు జనవరి 24వ తేదీ నాటికి మెగా కంప్లేషన్ కార్యక్రమంలో భాగంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆశయానికి ప్రతి ఒక్కరూ లబ్ధిదారులతో మాట్లాడి గృహనిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యం చూపినా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వావిలపల్లి వినోద్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉమా, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# డిజిపురంలో ఎయిడ్స్‌పై అవగాహన

**సంతబొమ్మాళి, నవంబర్ 1 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జెడ్పీ హైస్కూల్‌లో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర వ్రహించారు. హెచ్ఎం కోత చైతన్య మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన లేకపోవడం వల్లే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటున్నారని అన్నారు ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి, ఎయిడ్స్‌కి మందులేదు నివారణ కొక్కటే మార్గం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థులు రెడ్ రిబ్బన్ ఆకృతిలో కూర్చుని అందరికీ అవగాహన కల్పించారు.

# ఎయిడ్స్ భూతాన్ని తరిమికొట్టాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ఎయిడ్స్ భూతాన్ని తరిమికొట్టాలని డాక్టర్ దేవేంద్రరెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎయిడ్స్ రిబ్బన్ ఆకృతిలో కూర్చుని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఉప్పాడ పాపారావు, శ్రీనివాస్, జ్యోతి, చంద్రవదన, రేణుక, పద్మావతి, అమిత, స్వప్న, కేశవ, వాణి, దేవకి, వర్ష, తదితరులు పాల్గొన్నారు. ఈదుపురం జిల్లా పరిషత్ కంద్రవార్డు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎయిడ్స్ రిబ్బన్ ఆకృతిలో కూర్చుని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామారావు, సురేష్‌పాడి, భాస్కర్‌పాడి తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎంల పట్ల అపోహలు వద్దు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఈవిఎంల పట్ల ఎటువంటి అపోహలు ఉండకూడదని ఎలక్షన్ డిటి బలివాడ శ్రీహరి పట్నాయక్ అన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించేందుకు 3వ వార్డు ఎఎస్‌పేటలో ఓటు వేయడం ఎలా అనే కార్యక్రమంలో భాగంగా ఈవిఎం వివిప్యాట్ ద్వారా డెమో కార్యక్రమం నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాలకు గాను 189 పోలింగ్ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# నూతన సాఫ్ట్‌వేర్‌కు అనుగుణంగా ఉపాధి చేపట్టాలి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఉపాధిహామీ పథకంలో భాగంగా కొత్తగా అమలవుతున్న నూతన సాఫ్ట్‌వేర్‌కు అనుగుణంగా ఉపాధి పనులు చేపట్టాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టిరాజు అన్నారు. తులసిగాం, ధర్మపురంలలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, జెడ్పీటీసీ ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి తదితరులతో చర్చించారు. టెక్నికల్ అసిస్టెంట్ పితాంబర్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



కర్ణాటక, బెంగుళూరులో జరగనున్న జాతీయస్థాయి ఖోఖో పోటీలకు మున్సిపల్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో సాడి తేజశ్రీ, గొర్రెల భవానీ, రెయ్యి సరస్వతిలు ఎంపికయ్యారు. వీరికి ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఊర్వశి బొటిక్ నిర్వాహకులు రంగాల ఖుష్బురెడ్డి ఆర్థిక వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కాశీమహంతి గగనకుమారి, తిప్పన జనార్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి రూ.10వేలు జరిమానా

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

మందుబాబులకు గట్టి షాక్ తగిలింది. ఇకపై డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులో పట్టుబడిన వారికి పెద్దమొత్తంలో జరిమానా విధిస్తున్నారు. స్థానిక ఉప్పలవీధికి చెందిన సీరపు దానేషు, భిర్లంగికి చెందిన బాసుదేవ్ మహర్ణలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచారు. ఒక్కొక్కరికి 10వేల రూపాయలు చొప్పున జరిమానా చెల్లించాలని జూనియర్ సివిల్ జడ్జి ఫరీష్‌కుమార్ తీర్పు నిచ్చినట్లు టౌన్ ఎస్సై కె.గోవిందరావు చెప్పారు.

# 80శాతం పదవులు ఇచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

**కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీల నుంచి రాష్ట్ర కేబినేట్ వరకు బీసీలకు 80 శాతం వరకు పదవులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ ఛైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్‌లోని ఎంపీపీ చాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. గతంలో మంత్రిగా పని చేసిన అచ్చెన్నాయుడు బిసిలకు ఏమీ చేశారో చెప్పాలన్నారు. వాస్తవాలు పక్కన పెట్టి టీడీపీలో మనుగడ కోసం చంద్రబాబు మెప్పు కోసం వైసీపీ ప్రభుత్వం బీసీలకు దోహదం చేసిందని ఆయన అనడం హాస్యాస్పదమన్నారు. టీడీపీలో బీసీలకు ఓటరుగానే చూశారు తప్పా అభివృద్ధి లేదన్నారు. బిసిల్లోని 139 కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఆయా సామాజికవర్గాల అభివృద్ధికి పాటుపడింది వైసీపీ ప్రభుత్వమన్నారు. 25 మంది మంత్రుల్లో 18 మంది బిసి, ఎస్సీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారన్నారు. చంద్రబాబునాయుడు మైనార్టీలకు గాని, బిసి, ఎస్సీలకు గాని ఒక్క పదవి కూడా ఇవ్వలేదన్నారు. కేవలం కార్పోరేట్ వాళ్లకు మాత్రమే ప్రోత్సహించారన్నారు. నాలుగున్నర సంవత్సరాల్లో ఏ ఒక్క గ్రామంలోనైనా పర్యటించావా అచ్చెన్నాయుడు అని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్నం పాలన రాజధానిగా ప్రకటిస్తే నువ్వు ఎందుకు వ్యతిరేకిస్తున్నావని ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలిపోతావని ఆయన అన్నారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తున్నారని ఇక్కడి మేనిఫెస్టోను పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. టెక్కలి నియోజకవర్గంలో రెండు వేల కోట్లతో సంక్షేమ పథకాలు సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు, వంద కోట్లతో సచివాలయ వ్యవస్థ తీసుకు వచ్చారన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు, హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, నేతింటి సింహాచలం,మెండ తాత, ఎస్.వినోద్, తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఈ నెల 9న స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించు జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని న్యాయమూర్తి, ఇన్‌చార్జ్ అధ్యక్షులు మండల న్యాయసేవా సంఘం కోటబొమ్మాళి సి.హరిప్రియ కోరారు. శుక్రవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆదేశాలపై జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ అదాలత్‌లో అన్ని సివిల్ కేసులు, మనోవర్తి కేసులు, భార్యభర్తల కేసులను చర్చలు జరిపి రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తామన్నారు. ముందస్తు వ్యాజ్యాలను, ప్రిలిటిగేషన్ కేసులు కూడా పరిష్కరిస్తామన్నారు. న్యాయవాదులు సహకరించి రాజీ పడదగ్గ కేసులను గుర్తించి ఎక్కువ కేసులు రాజీ చేయాలని ఆమె కోరారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపడ పోలీస్ అధికారులు ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు రాజీ చేయాలని ఆదేశించారు. ముందుగా ప్రీలోక్ అదాలత్‌ను కూడా నిర్వహిస్తామని కనుక రాజీ పడదగ్గ కేసులను గుర్తిస్తే ముందుగా నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు, ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం ఏకగ్రీవంగా జరిగింది. శుక్రవారం కంచిలి సిఐటియు భవనంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కంచిలి మండల శాఖ ఎన్నిక కార్యక్రమం జిల్లా సహ అధ్యక్షుడు ఎల్.బాబూరావు, జిల్లా కార్యదర్శి మురళీప్రకాష్ ఎన్నికల అధికారులుగా సీనియర్ యుటిఎఫ్ సభ్యులు ఎస్.వెంకటరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ నూతన కమిటీ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా నల్లాన రవి, అధ్యక్షులుగా మురళీనాయకో, సహ అధ్యక్షులు కె.అనూరాద, కోశాధికారి త్రినాధ్, ఆడిట్ కమిటీ కన్వీనర్ అమిత్ గౌడోలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జిల్లా కౌన్సిలర్లు బి.క్రాంతికుమార్, అప్పారావు, రవి సారధి, షన్ముఖరావు, పి.కుమారస్వామి, నిరంజన్ ప్రధాన్, హేమసుందర్,నాగేశ్వరరావు, మండల కార్యదర్శులుగా దివాకర్ గౌడో, త్రిలోచన్ ప్రధాన్, ప్రసన్న ప్రధాన్, బి.చంద్రమౌళి, జి,వి.రమణ, బి.దుర్గాప్రసాద్, దండాసి సాహు, రాజేష్‌గౌడోలను ఎన్నుకున్నారు. వీరికి జిల్లా దళితవర్గం సభ్యులతో పాటు మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**కంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



కంచిలి మండలం నువాగడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్‌పాడి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా కంచిలి మండల యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో దుర్గాప్రసాద్ పాడిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంచిలి యుటిఎఫ్ నూతన కమిటీ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ జిల్లా సహ అధ్యక్షులు ఎన్.బాబూరావు, జిల్లా కార్యదర్శి మురళీ ప్రకాష్, సీనియర్ యుటిఎఫ్ సభ్యులు ఎస్.వెంకటరావు, బి.క్రాంతికుమార్, మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, అధ్యక్షులు మురళీనాయకో, త్రినాధ్‌సాహు, టి.త్రినాధ్ పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పరిశీలన

**కంచిలి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



కంచిలి మండలం పెద్దకొజ్జిరియాలో జరుగుతున్న ఉపాధి పనులను డ్వామా పీడీ జి.వి.చిట్టిబాబు పరిశీలించారు. శుక్రవారం ఆయన పెద్దకొజ్జిరియా పంచాయతీలోని శమల్ల చెరువు, కంచిలిలోని ఊరచెరువులో జరుగుతున్న పనులను పరిశీలించి పని విధానం, కొలతలు తదితర అంశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఆర్‌బికె అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఎస్‌టిఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవం

**కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం కోటబొమ్మాళి మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు, రాష్ట్ర కౌన్సిలర్ కె.రాజేశ్వరరావులు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా కె.వేణుగోపాలరావు, అధ్యక్షులుగా సామ సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రమణ, సహ అధ్యక్షులుగా ఎం.లోకేశ్వరరావు, మహిళ అధ్యక్షురాలుగా అరుణకుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా తిరుమలరావు, గౌరవ సలహాదారుగా వేణుగోపాల్ ఎన్నుకోబడ్డారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సాంఘికశాస్త్రంలో సిలబస్ భారాన్ని తగ్గించాలని ప్రతి పాఠశాలకు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులుగా ఇద్దరిని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కొత్తమ్మతల్లి ఆదాయం రూ.4,85,278 లు

**కోటబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి ఆదాయం 41 రోజులకు గాను 4లక్షల 85వేల 278 రూపాయలు ఆలయంలోని ధర్మ హుండీల ద్వారా సమకూరినట్లు ఈఓ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి జీవిబిఎస్ రాజ్‌కుమార్ పర్యవేక్షణలో జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు ఈ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గృహ, మరుగుదొడ్లు నిర్మాణాలపై సమీక్ష

**సోంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సోంపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ ఆధ్వర్యంలో గృహనిర్మాణాలు మరియు మరుగుదొడ్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయడం కోసం పంచాయతీ కార్యదర్శిలు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.వెంకటరమణతో ఎఓ జి.భాస్కరరావు, ఇఓపిఆర్‌డి వి.వెంకటేశ్వర్లు, ఏపీ మైన్స్ రాయల్ ఇన్‌స్పెక్టర్ గణేష్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే సిఎం కావాలి

**సంతబొమ్మాళి, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనే మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు సిఎంగా కావాలని టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని మర్రిపాడు పంచాయతీలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ అట్టాడ కల్పనా రాంప్రసాద్ ఆధ్వర్యంలో వైసీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును దువ్వాడ వాణి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ప్రతి కుటంబం అభివృద్ధి చెందిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్న ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, పొందల రామకృష్ణ, పార్టీ అధ్యక్షులు జీరు బాబురావు, సచివాలయం కన్వీనర్ మోడీ భాస్కర్‌రెడ్డి, బుద్ధా మోహన్‌రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522, RNI 64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.